VASAVI GROUP
You dream. We deliver.

TELANGANA KESARI TELUGU DAILY RNI No.APTEL/2009/29307

# తెలంగాణ కేసరి

తెలుగు దిన పత్రిక

manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
GOLD | DIAMOND | PLATINUM | SILVER
General Bazar 9912010888 | Panjagutta 7893900555 | Kukatpally 9154900642
Dilsukhnagar 9121022262 | Chanda Nagar 8712690020 | Suchitra Circle 8712690630
www.manepally.com • online@manepally.com

ఆదివారం 02 - 02 - 2025 హైదరాబాద్ | సంపుటి: 17 సంచిక: 345 | పేజీలు : 12 | వెల : 4/-





# దేశమంటే మట్టి కాదోయ్..
# మనుషులోయ్..

2

## పథకాలకు భారీ కేటాయింపులు..

2

## చౌక ధరకే లభించే ఎలక్ట్రానిక్ వస్తువులు

2

## రైల్వే బడ్జెట్ 2.65 లక్షల కోట్లు..

2



## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకు దక్కాయని చెప్పారు. కేంద్ర జీడీపీలో రాష్ట్రం వాటా 5 శాతంగా ఉన్నా ఆ మేరకు నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి పన్నులు రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయని గుర్తుచేశారు. గతంలో కంటే 12 శాతం పెరిగినా రాష్ట్రంపై చిన్నచూపు చూడటానికి రాజకీయ కారణాలే కారణమని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.తెలంగాణ నుంచి బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చినా కూడా రాష్ట్ర ప్రజలకు 2లో

## ప్రపంచ పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్..



2

## రాచకొండలో 11 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీలు

తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

రాచకొండ కమిషనరేట్‌లో 11మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ కమిషనర్ సుధీర్‌బాబు శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. బదిలీ అయిన 2లో

## రైతులారా..

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి



తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్ర వార్షిక బడ్జెట్‌పై 2లో



## మంత్రిగారి హెచ్చరిక..
## లైసెన్స్ లేకుండా చేస్తాం..

తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగిస్తూ నెల రోజులపాటు రవాణా, పోలీసు శాఖ నిర్వహిస్తున్న రోడ్డు భద్రత 2లో



## దేశ అభివృద్ధి జర్నీలో మైలురాయి..

న్యూఢిల్లీ - తెలంగాణ కేసరి ప్రతినిధి

ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ (-2025)పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి అని, 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు 2లో

## దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా రా.. అంటూ సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

తమ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌ను తెలంగాణ సీఎం రేవంత్ ఏం పీకలేరని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్.. ఒక్కటి గుర్తు పెట్టుకో... కేసీఆర్ పేరును నువ్వు కాదు కదా కాంగ్రెస్ తాత జేజెమ్మలు దిగివచ్చినా మరిపించలేరన్నారు. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ పేరు చిరస్థాయిగా ఉంటుందని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ.. రాసి పెట్టుకోండి రేవంత్‌ను ఓడ గొట్టేది పట్నం నరేందర్ రెడ్డి మాత్రమేనని ఆయన జోస్యం చెప్పారు. అంబేద్కర్ నేర్పించిన బోధించు.. సమీకరించు.. పోరాడు అనే గొప్ప సూత్రాన్ని కేసీఆర్ ఒంట పట్టించుకున్నారని గుర్తు చేశారు. అలా ప్రజలను సమీకరించి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించి... అహింసా విధానంలో బీఆర్ అంబేద్కర్ రాసిన ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని వివరించారు. అయితే మన దేశంలో అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు పరిమిత చేసే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఆయన దార్శనికతను హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్ తదితర విశ్వవిద్యాలయాలు గుర్తించాయని చెప్పారు.తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల పాటు కేసీఆర్ చంటిపిల్లలా సాదుకున్నారని తెలిపారు. అలాగే పరిపాలన వికేంద్రీకరణ ఫలాలు.. ప్రజలకు అందించాలని ఆయన పరితపించారన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల మాదిరిగా కేసీఆర్ నడిపించారని చెప్పారు. ఇక దేశ చరిత్రలో రైతు బంధు లాంటి పథకం ఇప్పటి వరకు రాలేదన్నారు.రైతు బంధు పథకం రూపంలో రైతులకు రూ. 73 వేల కోట్లు కేసీఆర్ వేశారని గుర్తు చేశారు. అయితే జనవరి 26వ తేదీ అనంతరం రైతు భరోసా టకీ టకీ మని వస్తుందని సీఎం చెప్పినా.. రాష్ట్రంలో ఎవరికీ ఇంత వరకు పడలేదన్నారు. టకీ టకీమని బంగారం పడటం లేదు.. కానీ సీఎం రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే మాత్రం తిట్ల పురాణమే వస్తుందంటూ వ్యంగ్యంగా అన్నారు.

## రైతులారా.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

మొదటిపేజి తరువాయి

కేంద్రమంత్రి మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ అని చెప్పారు. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరమన్నారు. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకమన్నారు. దీనితో తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా అవనుందని తెలిపారు. గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేని విధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది అని వెల్లడించారు.ప్రధాని, ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు... 2027 నాటికి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్‌ను రూపకల్పన చేశారన్నారు. పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్ అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది అని అన్నారు. ఇది సంక్షేమ బడ్జెట్- ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ అని కొనియాడారు. ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బడ్జెట్‌పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలని హితవుపలికారు. కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణాకు తీరని అన్యాయం

మొదటిపేజి తరువాయి

మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని విమర్శించారు. బీహార్, ఢిల్లీ, ఏపీ, గుజరాత్‌లకు మాత్రమే ప్రాధాన్యతనివ్వడం కక్ష సాధింపు కాదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కలు పలుమార్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సహా కేంద్ర మంత్రులను కలిసి రూ.1.63 వేల కోట్ల సహాయం కోసం అడిగారని తెలిపారు. మెట్రో-2 ప్రాజెక్టు 76.4 కిలోమీటర్ల విస్తరణకు కేంద్రం వాటాగా రూ.17.212 కోట్లు కేటాయించాలని కోరగా రూపాయి కూడా ఇవ్వలేదని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు. ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలకు %జూవీూ% కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా అన్యాయం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ నది హైదరాబాద్‌లో 55 కి. మీ ప్రవహిస్తోందని చెప్పారు. మురుగు కూపంగా మారిన ఈ నది పునరుజ్జీవం కోసం రూ.4 వేల కోట్లు అడిగితే కేంద్రం నిరాశ పరిచిందని మండిపడ్డారు. బీజేపీ దృష్టిలో మాత్రం దేశమంటే ఎన్నికలు జరుగబోయే రాష్ట్రాలు మాత్రమే అని చెప్పారు. సమాఖ్య స్ఫూర్తిని విస్మరిస్తూ.. ప్రతి బడ్జెట్‌లోనూ ఇదే ధోరణిని అవలంభిస్తున్నారని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. ఈసారి బీహార్‌పై వరాల జల్లు కురిపించారన్నారు. పెద్దన్నలా అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాల్సిన నైతిక బాధ్యతను విస్మరించి.. కొన్ని రాష్ట్రాలపైనే ప్రేమను చూపిస్తురని విమర్శించారు. తలసరి ఆదాయం, వృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణకు మొండిచేయి చూపారని మండిపడ్డారు. రాష్ట్రానికి ఐఐటీ, ఐఐఎం, ఐఐఐటీ, నవోదయ, సైనిక్ స్కూల్స్‌ను కేటాయించాలని కోరినా పట్టించుకోలేదని చెప్పారు. కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కోరినా రూపాయి ఇవ్వలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని కోరినా విస్మరించారని చెప్పారు. పునర్విభజన చట్టంలో హామీ ఇచ్చిన ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఊసే లేదని అన్నారు. తెలంగాణలో రైల్వే కనెక్టివిటీని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరినా పట్టించుదని చెప్పారు. గిరిజన యూనివర్సిటీకి మద్దతు ఇవ్వలేదని మండిపడ్డారు. గోదావరి-మూసీ అనుసంధానం ప్రస్తావనే లేదన్నారు. %వీ+చీ=జు+ూ% పథకం అమల్లో వెసులు ఇవ్వాలని కోరినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రైల్వే బడ్జెట్ రూ. 2.65 లక్షల కోట్లు.. సామాన్య ప్రయాణీకుల కోసం కీలక ప్రకటన

న్యూఢిల్లీ - తెలంగాణ కేసరి ప్రతినిధి

ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు గరిష్ఠ స్థాయిలో వరుసగా 8వ సారి కేంద్ర వార్షిక బడ్జెట్‌ను లోక్‌సభలో శనివారంనాడు ప్రవేశపెట్టారు. అయితే రైల్వే శాఖకు సంబంధించి ఎలాంటి కీలక ప్రకటనలు చేయలేదు. వార్షిక బడ్జెట్ 2025లో వరుసగా రెండో ఏడాది రైల్వే శాఖకు రూ.2,65,200 కోట్లు కేటాయించారు. రైల్వే కేటాయింపుల్లో భద్రత, ఎలక్ట్రిఫికేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. రైల్వే బడ్జెట్‌లో 66 వేల కోట్ల రూపాయలను పెన్షన్ ఫండ్‌కు కేటాయించగా.. కొత్త లైన్లు వేయడానికి రూ.32,235 కోట్లు వెచ్చించనున్నారు. లైన్ల డబ్లింగ్ కోసం రూ.32,000 కోట్లు, గేజ్ లైన్లుగా మార్చేందుకు రూ.4,550 కోట్లుగా బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. విద్యుత్ లైన్లకు రూ.6,150 కోట్లు, సిబ్బంది సంక్షేమానికి రూ.833 కోట్లు కేటాయించారు. రైల్వే సిబ్బంది శిక్షణ నిమిత్తం రూ.301 కోట్లు వెచ్చించనున్నారు. అదే సమయంలో రైల్వే సేఫ్టీ ఫండ్‌కు రూ.45 వేల కోట్లు కేటాయించనున్నారు. సామాన్య రైల్వే ప్రయాణీకులకు మేలు కలిగే కీలక అంశాలు బడ్జెట్‌లో ఉన్నాయి. 17,500 నాన్ ఏసీ, స్లీపర్ కోచ్‌లను తయారు చేయనున్నట్లు బడ్జెట్‌లో తెలిపారు.

## దేశమంటే మట్టి కాదోయ్.. మనుషులోయ్ 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి నిర్మల

న్యూఢిల్లీ - తెలంగాణ కేసరి ప్రతినిధి

కేంద్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వలసలు అరికట్టడంపై ప్రధాన దృష్టి సారించినట్లు తెలిపారు. మూడు రకాల పప్పు ధాన్యాల్లో స్వయం సంవృద్ధి సాధించామన్నారు. బిహార్‌లో మఖానా రైతుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కేంద్ర 2025-26 వార్షిక బడ్జెట్‌ను ( 2025) కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ఉదయం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. 8వ సారి బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు ఆర్థికమంత్రి నిర్మల. దేశమంటే మట్టి కాదోయ్.. మనుషులోయ్ అంటూ గురజాడ పద్యాన్ని ప్రస్తావిస్తూ కేంద్ర మంత్రి బడ్జెట్ ప్రసంగాన్ని మొదలు పెట్టారు. అధిక వృద్ధి సాధిస్తున్న దేశాల్లో భారత్ ఉందని.. ఆరు రంగాల్లో సమూల మార్పులు వచ్చాయన్నారు. రైతులు, మహిళలు, పేదవర్గాల అభివృద్ధే తమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. పేదరికం నిర్మూలనే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సమ్మిళిత అభివృద్ధి, పెట్టుబడుల సాధనే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు. గత పదేళ్లలో సాధించిన అభివృద్ధే తమకు స్ఫూర్తి అని చెప్పుకొచ్చారు.పప్పు ధాన్యాల కోసం ఆరేళ్ల పాటు ప్రణాళిక రూపొందించామని.. ప్రయోగాత్మకంగా పీఎం ధన్‌ధాన్య కృషి యోజన తీసుకొచ్చామన్నారు. 17 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధాన దృష్టి సారించినట్లు తెలిపారు. మూడు రకాల పప్పు ధాన్యాల్లో స్వయం సంవృద్ధి సాధించామన్నారు. బిహార్‌లో మఖానా రైతుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అధిక దిగుబడి విత్తనాల కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపుతో 7.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఉంటుందన్నారు. పండ్లు, కూరగాయల ఉత్పత్తికి నూతన పథకం తీసుకువచ్చినట్లు కేంద్రమంత్రి తెలిపారు.

## ప్రపంచ పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్..

తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

ప్రపంచం పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్‌ను నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వృద్ధి చెందుతున్నదని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్(నారెడ్కో)ఆధ్వర్యంలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ సమ్మిట్- 2025 హైటెక్ సిటీలో గురువారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతోందని, ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయలు, అభివృద్ధి ప్రాజెక్టులతో నగరం పెట్టుబడులను ఆకర్షిస్తోందన్నారు. హైదరాబాద్‌కు 50 కిలోమీటర్ల వరకు శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నగరంలో మెట్రో రైలు విస్తరణ, ఫ్యూచర్ సిటీ, ప్రపంచ స్థాయి స్కిల్, స్పోర్ట్స్ వర్సిటీలు వంటి ప్రాజెక్టులతో హైదరాబాద్ ప్రపంచ పెట్టుబడి కేంద్రంగా మారుతుందని, దావోస్‌లో రూ.1.78లక్షల కోట్ల పెట్టుబడులు సేకరించడం వ్యాపార కార్యకలాపాలను సులభతరం చేయడానికి, రియల్ ఎస్టేట్ వృద్ధిని ప్రోత్సహించడానికి దోహదపడుతుందన్నారు.
రియల్ ఎస్టేట్ రంగం, నిర్మాణ రంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిట్టల్ మాట్లాడుతూ.. భూ భారతితో రెవెన్యూ సమస్యలు తీరతాయన్నారు. రియల్టర్లు ఎదుర్కొంటున్న సందేహాలను నివృత్తి చేశారు. సీఎం ఓఎస్డీ వి.శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఫ్రీలాంచ్ ఆఫర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. నారెడ్కో తెలంగాణ అధ్యక్షుడు విజయసాయి మేక, ప్రధాన కార్యదర్శి కె.శ్రీధర్‌రెడ్డి, ప్రముఖ నటుడు మురళీమోహన్, డెవలపర్లు పాల్గొన్నారు.

## మంత్రిగారి హెచ్చరిక.. .

మొదటిపేజి తరువాయి

మాసోత్సవాలు శుక్రవారం ముగిశాయి. ముగింపు రోజున రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాకథాన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటన ప్రకారం రాష్ట్రంలో తొలిసారి రోడ్డు భద్రత మాసాన్ని నిర్వహించామన్నారు. యువత, విద్యార్థులు, వాహనదారులు, ప్రయాణికులను భాగస్వాములను చేసి పెద్దఎత్తున ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించామని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై విద్యార్థులకు పాఠ్యాంశాలు ఉండేలా ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. చట్టాలను ఉల్లంఘిస్తే లైసెన్స్ లేకుండా చేస్తామని మంత్రి హెచ్చరించారు. రవాణా లేకుంటే జీవితాలు లేవని, రాబోయే రోజుల్లో ట్రాఫిక్, రవాణా నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు తప్పవన్నారు.
నెలరోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన అధికారులు, సిబ్బందిని మంత్రి పొన్నం అభినందించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, జేటీసీలు, డిప్యూటీ మేయర్ శ్రీలత, కార్పొరేటర్ విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి జర్నీలో మైలురాయి..

మొదటిపేజి తరువాయి

కల్పిస్తుమని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు.ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు బడ్జెట్‌లో నిర్మలా సీతారామన్ పెంచడంపై మాట్లాడుతూ, ఈ బడ్జెట్ ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటి జనతా జనార్థన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. సహజంగా బడ్జెట్ అన్నప్పుడు ఖజానా నింపేందుకు దృష్టి సారిస్తారని, ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్, జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు. సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఈ బడ్జెట్‌లో తీసుకున్నామని అన్నారు. న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు బడ్జెట్ ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. షిప్ బిల్డింగ్‌కు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్భర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ట ఉపాధి లభిస్తుందని చెప్పారు. పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని, 50 టూరిస్టు స్టేషన్లలో హోటళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో హోటళ్లను తీసుకురావడం వల్ల టూరిజం సెక్టార్‌కు మంచి ఊపందుకుంటుదని చెప్పారు. ఉపాధికి కూడా గణనీయంగా అవకాశాలుంటాయని తెలిపారు.

## చౌక ధరకే లభించే ఎలక్ట్రానిక్ వస్తువులు ఇవే..

న్యూఢిల్లీ - తెలంగాణ కేసరి ప్రతినిధి

ప్రస్తుతం దేశమంతటా స్మార్ట్ హవా నడుస్తోంది. సామాన్యుల్లో స్మార్ట్ గ్యాడ్జెట్ల వాడకాన్ని మరింత పెంచేందుకుగానూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరసగా 8వసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దేశ ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పారు. టెక్నాలజీ రంగం గురించి బడ్జెట్ సమావేశంలో ప్రసంగిస్తూ ఈ ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు భారీగా తగ్గనున్నట్లు ప్రకటించారు. దేశంలో ఇప్పటివరకూ భారీగా ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలను అతి చౌకగా అందించబోతున్నట్లు ఆమె వెల్లడించారు. ధరలు తగ్గనున్న వస్తువులు ఇవే..భారీగా ధరలు తగ్గిన ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్..2025వ సంవత్సరానికి గాను ఈ రోజు ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో సాధారణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. ఇందులో భాగంగా సాంకేతిక రంగం గురించి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఉపకరణాలను భారీగా తగ్గించనున్నట్లు ప్రకటించారు. ఇక నుంచి స్మార్ట్ ఫోన్లు, ఎల్ఈడీ, ఎల్‌సీడీ టీవీలు సరసమైన ధరలకే ప్రజలకు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. వీటితో పాటు మొబైల్ ఫోన్లలో ఉపయోగించే లిథియం బ్యాటరీలు కూడా చౌక ధరకే లభించబోతున్నాయి. "మేక్ ఇన్ ఇండియా" లో భాగంగా, స్థానిక తయారీని ప్రోత్సహిస్తూ దేశ ప్రజల్లో స్మార్ట్ ఉత్పత్తుల వినియోగాన్నిపెంచడమే లక్ష్యంగా కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెలువరించారు. ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు సంబంధించిన మరిన్ని తయారీ యూనిట్లను దేశంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. స్మార్ట్‌ఫోన్‌లు, స్మార్ట్ ఎల్ఈడీ టీవీలలో ఉపయోగించే కీలక భాగాలపై దిగుమతి సుంకాలను తగ్గించినట్లు వెల్లడించారు. ఈ వార్త సామాన్య ప్రజలకు ఊరట కలిగించనుంది. ఈ నిర్ణయం దేశీయ ఉత్పత్తిని పెంచి, గ్లోబల్ ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా భారతదేశం స్థానాన్ని బలోపేతం చేయగలదని అంతా భావిస్తున్నారు. డిజిటల్ ఇండియా, మేకిన్ ఇండియాలను ప్రమోట్ చేసేందుకు ప్రాధాన్యమిస్తున్న కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. స్థానిక తయారీని మెరుగుపరచడం, సాంకేతిక రంగ ఖర్చులను తగ్గించడం, దేశీయంగా స్మార్ట్ ఉత్పత్తుల వినియోగాన్ని పెంచడమే లక్ష్యంగా ఈసారి బడ్జెట్‌లో ఎల్ఈడీ, ఎల్‌సీడీ టీవీలలో ఉపయోగించే ఓపెన్ సెల్‌లు, ఇతర భాగాలపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ (%దీజణ%)ని 5% తగ్గించారు. దీంతో ఇక నుంచి స్మార్ట్ ఫోన్లు, ఎల్ఈడీ, ఎల్‌సీడీ టీవీలు ధరలు కింది దిగిరానున్నాయి. వీటితో పాటు ఎలక్ట్రిక్ వెహికల్ (%జుఎ%), మొబైల్ ఫోన్ రంగాలకు ప్రయోజనం చేకూర్చేలా బడ్జెట్‌లో కొన్ని మార్పులను ప్రవేశపెట్టింది. వీటి తయరీలో కీలకమైన లిథియం-అయాన్ బ్యాటరీల చౌక ధరకే అందించేలా నిర్ణయం తీసుకుంది. అయితే, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ డిస్‌ప్లేలపై %దీజణ%ని 10% నుంచి 20%కి పెంచారు. ఇప్పటికే భారత్ 500 బిలియన్ డాలర్ల ఎలక్ట్రానిక్స్ తయారీ లక్ష్యానికి చేరువలో ఉంది. టెక్, గ్రీన్, ఎనర్జీ రంగాలలో ఇండియా ముందుండేలా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

## కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కరీంనగర్ కు నిరాశ మిగిల్చింది...

### - గుంజపడుగు హరిప్రసాద్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు

తెలంగాణ కేసరి ప్రతినిధి కరీంనగర్ జిల్లా.



కేంద్ర బడ్జెట్ లో కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ కు మొండి చెయ్యి ఇచ్చారు.ఎంపి ప్రతిపాదించిన కరీంనగర్-హసన్ పర్తి రైల్వే లైన్ ప్రస్తావనే లేదని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఇక్కడి నుండి కాకినాడ పోర్టు అక్కడి నుండి చైనాకు గ్రానైట్ రవాణా ద్వారా ఆదాయం వచ్చే కరీంనగర్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ కూడ గాలికి వదిలేశారు.
అదే విధంగా తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి విద్యా వైద్య ఇన్‌స్టిట్యూట్స్ కానీ సైనిక్ స్కూల్స్ గురించి కానీ ఎక్కడ ఈ బడ్జెట్ లో చెప్పలేదు. పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నవోదయ విద్యాలయాలు కేటాయింపు జరుగలేదు.ఈరాష్ట్రం నుండి బిజెపి ఎనిమిది మంది రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కు ఎనిమిది మంది ఎంపీ లు ఉండి కేంద్రంలో రెండు మంత్రి పదవులు ముఖ్యంగా మన కరీంనగర్ నుండి గెలిచిన ఎంపి గెలిచి మంత్రిగా ఉన్న బండి సంజయ్ కూడ మన కరీంనగర్ కు నిధులు తీసుకు రావడంలో విఫలం చెందాడు.
అదే ఈరోజు బిఆర్ఎస్ పార్టీ ఎంపిలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం ఉంటే మాత్రం కచ్చితంగా ఈ పరిస్థితి వచ్చేది కాదు. బిఆర్ఎస్ పార్టీ ఎంపి లు ఉన్నప్పుడు తెలంగాణ రావలసిన నిధుల కోసం పోరాటం చేసిన చరిత్ర తెలంగాణ ప్రజలకు తెలుసు.
కేంద్ర ప్రభుత్వాన్ని బెదిరించే రాష్ట్రాలకు మాత్రమే అధిక నిధులు ఇస్తున్నారు కానీ మన ముఖ్యమంత్రి బడే బాయ్ అని కలివిడిగా ఉన్న కూడ మన తెలంగాణ రాష్ట్రాన్ని పట్టించుకోవడం లేదని గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో కూడ విఫలం చెందిందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## పథకాలకు భారీ కేటాయింపులు..

న్యూఢిల్లీ - తెలంగాణ కేసరి ప్రతినిధి

2025 - 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సాధారణ బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం అంటే ఫిబ్రవరి 1వ తేదీన పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న దాదాపు 150 పథకాలకు బడ్జెట్‌లో కీలక కేటాయింపులు చేసింది. ఆ కేటాయింపులు ఈ విధంగా ఉన్నాయి.

గ్రామీణ ఉపాధి హామీకి రూ. 86 వేల కోట్లు.
ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజనకు రూ.19 వేల కోట్లు.
జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్‌కు రూ.19 వేల కోట్లు
వాటర్ షెడ్ అభివృద్ధికి రూ. 2,505 కోట్లు
కృషి వికాస యోజనకు రూ. 8,500 కోట్లు
ఆయుష్ మిషన్‌కు రూ.1,275 కోట్లు
సమగ్ర శిక్షా యోజనకు రూ. 41,250 కోట్లు
పోషణ్ శక్తికి రూ.12,500 కోట్లు
ప్రధాన మంత్రి స్కూల్ రైజింగ్‌కి రూ. 7,500 కోట్లు
ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ.30 వేల కోట్లు
ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయలకు రూ. 7 వేల కోట్లు
ఆయుష్మాన్ భారత్‌కి రూ.9,600 కోట్లు
పోలీసు ఆధునీకరణకు రూ.4,069 కోట్లు
ప్రధాని ఆవాస యోజన (అర్బన్) రూ.19,794 కోట్లు
ప్రధాని ఆవాస యోజన (గ్రామీణ) రూ.54,832 కోట్లు
అమృత్‌కి రూ.10 వేల కోట్లు
స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) రూ. 5 వేల కోట్లు
స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) రూ.7,192 కోట్లు
అర్బన్ ఛాలంజ్ ఫండ్ రూ.10 వేల కోట్లు
పీఎం కృషీ సించాయి యోజన రూ. 8,260 కోట్లు
నదుల అనుసంధానానికి రూ. 2,400 కోట్లు
పోలవరం ప్రాజక్టుకు రూ. 5,936 కోట్లు
జలజీవన్ మిషన్ (గ్రామీణ తాగునీటి) రూ. 67 వేల కోట్లు
పన్ను మినహాయింపుల కోసం రూ. 22,600 కోట్లు
అంగన్‌వాడీ రూ. 21,960
పంటల భీమా రూ.12,242 కోట్లు
పీఎం ఆశా రూ. 6,941 కోట్లు
పీఎం కిసాన్ రూ. 63,500 కోట్లు
పత్తి టెక్నాలజీ మిషన్ రూ.500 కోట్లు
ఏపీ జీవనాడికి ఊపిరి పోసిన నిర్మలమ్మ
పప్పు ధాన్యాల మిషన్ రూ. వెయ్యి కోట్లు
పండ్లు, కూరగాయల మిషన్ రూ. 500 కోట్లు
హైబ్రిడ్ విత్తనాల మిషన్ రూ. 100 కోట్లు
మఖనా బోర్డుకు రూ.100 కోట్లు
యూరియా సబ్సిడీ రూ.1,18,900 కోట్లు
పోషకాహార సబ్సిడీ రూ. 49 వేల కోట్లు
కొత్త పారిశ్రామిక పార్క్‌లకు రూ. 2,500 కోట్లు
టెలికం మౌలిక సదుపాయలకు రూ. 28,400 కోట్లు
గరీబ్ కళ్యాణ్ యోజన రూ. 2 లక్షల 3 వేల కోట్లు
రక్షణ పరిశోధనలకు రూ.14,924 కోట్లు
విమానాలు, ఏరో ఇంజన్లకు రూ. 48,614 కోట్లు
రక్షణ నిర్మాణాలకు రూ. 11,452 కోట్లు
నావెల్ ఫ్లీట్ రూ. 24,391
సెమీ కండక్టర్స్ వ్యవస్థ ఏర్పాటు రూ. 7 వేల కోట్లు
ఇండియా ఎఐ మిషన్ రూ. 2 వేల కోట్లు
మెట్రో ప్రాజక్టులు రూ.31,239 కోట్లు
పోలీసు మౌలిక వసతులకు రూ. 4,379
కొత్త ఉద్యోగాల సృష్టికి రూ. 20 వేల కోట్లు
కుసుం రూ. 2,600 కోట్లు
సూర్య ఘర్ రూ. 20 వేల కోట్లు
పేదలకు ఎల్‌పిజి కనెక్షన్లకు రూ. 9,100 కోట్లు
కొత్త రైల్వే లైన్లకు రూ. 32,235 కోట్లు
డబ్లింగ్‌కి రూ. 32 వేల కోట్లు
రోలింగ్ స్టాక్ రూ. 45,530 కోట్లు
జాతీయ రహదారులకు రూ. 1, 70, 266 కోట్లు
మంత్రిత్వ శాఖ ద్వారా రహదారులకు రూ.1,16,292 కోట్లు
సైన్స్ అండ్ టెక్నాలజీలో పరిశోధనలకు రూ.20 వేల కోట్లు
ఏకలవ్య మోడల్ స్కూల్స్ రూ. 7,089
ఖేలో ఇండియా రూ. 1000 కోట్లు

## రాచకొండలో 11 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీలు

మొదటిపేజి తరువాయి

అధికారులు వెంటనే విధుల్లో చేరాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.
ఇన్‌స్పెక్టర్ పేరు... ప్రస్తుత స్థానం... బదిలీ అయిన స్థానం
జగదీష్ ఎస్‌హెచ్‌వో మాడ్గుల ఎస్‌హెచ్‌వో ఇబ్రహీంపట్నం
వేణుగోపాల్‌రావు స్పెషల్ బ్రాంచి ఎస్‌హెచ్‌వో మాడ్గుల
ఎల్. భాస్కర్‌రెడ్డి ఎస్‌వోటీ ఎల్‌బీనగర్ ఎస్‌హెచ్‌వో కుషాయిగూడ
జి అంజయ్య ఎస్‌హెచ్‌వో కుషాయిగూడ షీటీమ్స్

# అక్కడ రాళ్ల వర్షం మొదలైంది

.. పోలీసులు లాఠీఛార్జ్ మొదలుపెట్టారు. తుపాకులతో, గుర్రాలతో ప్రజల మీదకు దూసుకుపోతున్నారు. ప్రజల హాహాకారాలతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. 'ఎక్కడ ప్రమాదమో అక్కడ ప్రకాశం' అన్నట్లుగా ప్రకాశం పంతులు ఎంతమంది వారించినా నడుం బిగించి అక్కడికి పరుగులు తీశారు. "తెల్లవాడి గుండుకు తెలుగువాడి గుండె ఎదురొడ్డిన ఘడియ" అది.

'కరుణశ్రీ' జంధ్యాల పాపయ్యశాస్త్రి స్మృతి అక్షర సత్యం. ఫిబ్రవరి 3, 1928న బ్రహ్మాండమైన హర్తాళ్ ఒకటి యావత్ భారతదేశంలో సంచలనాన్ని సృష్టించింది. చరిత్రను రచించింది. భారత స్వాతంత్ర్య సమరంలో తెల్లదొరల తుపాకులకు ఎదురు నిలిచి పోరాడే గుండె ధైర్యాన్ని ప్రదర్శించిన సాహసి, ధీరుడి గురించి పలికిన స్మృతి ఇది. 'సైమన్ తిరిగి పో' హర్తాళ్ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కుదిపివేసింది. స్వరాజ్యానికి పునాదులు వేసింది. మద్రాస్‌లో సర్వమూ తానై హర్తాళ్‌కు పిలుపునిచ్చి, జరిపించింది ఒక తెలుగుతేజం... ఆయనే 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు. అర్ధ శతాబ్దం పాటు దక్షిణ భారతంలో ప్రజలతో మమేకమై 'నేనే ప్రజ, ప్రజ అంటే నేనే' అని నినదించి, అంతగా ప్రభావితం చేసిన ప్రజల మనిషి ప్రకాశం.

స్వాతంత్ర్య సమరం ముమ్మరంగా జరుగుతున్న రోజులవి. 1927%-%28 సంవత్సరంలో బ్రిటిష్‌వారు మన దేశానికి ఒక కీడు తలపెట్టారు. అదే 'సైమన్ కమిషన్'. భారతదేశానికి అవసరమైన చట్ట సవరణలను, సంస్కరణలను సూచించడానికి ఒక బృందాన్ని నియమించి, మన దేశంలో పర్యటించడానికి పంపింది. ఈ విషయం భారత ప్రజానీకాన్ని కలవరపరచింది. అన్ని రాజకీయ పార్టీలు, అందరు నాయకులు ముక్తకంఠంతో సైమన్ కమిషన్‌ను నిషేధించారు. అసలు ఈ కమిషన్ ఎవరు కోరారు? మన దేశ రాజ్యాంగ సవరణలను సూచించడానికి వారెవరు. అందులో ఒక్కరు కూడా భారతీయులు లేరు. మన ప్రమేయం లేకుండా, మన వారిని సంప్రదించకుండా ఈ కమిషన్ ఎందుకు వచ్చింది? దీనిని తరిమికొట్టండి అన్నారు.

'సైమన్ గో బ్యాక్' నినాదం దేశం నలుమూలలా మార్మోగింది. లాహోరు, లక్నో, కలకత్తా, గుంటూరు, బాపట్ల, బెజవాడ, హైదరాబాద్ నిజాం కాలేజీలో పెద్దయెత్తున హర్తాళ్‌లు జరిగాయి. ఫిబ్రవరి 2న మద్రాస్‌లోని తిలక్ ఘాట్‌లో 10 వేల మందిని ప్రకాశం ఇలా ఉత్తేజపరిచారు. "సైమన్ కమిషన్‌ను బ్రిటిష్ దేశంలో అన్ని పార్టీలవారు ఆమోదించారు. మన దేశంలో అన్ని పార్టీలు ఏకమై బహిష్కరించిన ఉత్తరక్షణంలో మనకు స్వరాజ్యం వచ్చినట్లే" అని ప్రసంగించారు. మొదట దక్షిణాన ఈ ఉద్యమ బాధ్యతను ప్రకాశం పంతులుకు అప్పజెప్పింది కాంగ్రెస్ అధిష్ఠానం. బ్రిటిష్‌వారు ప్రజలను భయభ్రాంతులను చేయడానికి 144 సెక్షన్ విధించి, 'షూట్ ఎట్ సైట్' ఆర్డర్లను జారీ చేసి, మిలిటరీని కూడా మొహరించింది. దీనికి అధిష్ఠానం జంకి ప్రకాశంని సంప్రదించకుండా హర్తాళ్‌ను రద్దు చేసింది. అగ్రనాయకులంతా జరగబోయే బీభత్సాన్ని ఊహించుకుని తప్పుకున్నారు. ప్రకాశం ఈ రెండవ తీర్మానానికి ఎదురొడ్డి తానే స్వయంగా మద్రాస్‌లో ముందు నిలబడి హర్తాళ్ జరుపుతానని నిర్ణయించారు. తన స్వీయచరిత్ర 'నా జీవితయాత్ర'లో ప్రకాశం ఇలా రాసుకున్నారు. "నిజానికి ఎటువంటి ఉద్రిక్త పరిస్థితులలోనూ, వెనుకంజ వేయడమనేది నా జన్మలో లేదు మనకి."గోఖలే హాల్‌లో ప్రకాశం స్త్రీలనుద్దేశించి ఉత్తేజభరితంగా ప్రసంగించారు. "ప్రపంచంలో స్త్రీలు చేయలేని పనులేవి? ఏవీ లేవు. ఇతర దేశాల్లో బహిష్కారోద్యమాలు జరిగేటప్పుడు స్త్రీలు, విద్యార్థులు అధికంగా పాల్గొన్నారు. మన దేశంలో కూడా 1920%-%21లో సహాయ నిరాకరణోద్యమంలో అనేక మంది స్త్రీలు పాల్గొన్నారు. అందువల్ల ఎవరూ బెదరనక్కర లేదు. స్త్రీలు తప్పక అసంఖ్యాకులుగా వచ్చి హర్తాళ్‌ను జయప్రదంగా నెరవేర్చాలి."1928, ఫిబ్రవరి 3 ఉదయాన 'సైమన్ కమిషన్' రానే వచ్చింది. ప్రకాశం ఆదేశానుసారం మద్రాస్ వీధులన్నీ జనసంద్రంగా మారాయి. పెద్దలు, పిల్లలు, స్త్రీలు, విద్యార్థులు, కార్మికులు, వర్తకులు, లాయర్లు, డాక్టర్లు... ఒకరేమిటి అన్ని ప్రాంతాలవారు, కులాలవారు, మతాలవారు ఉదయం 11 గంటలకల్లా సముద్ర కెరటాలలా పొంగి వచ్చారు. అటు పోలీసులు గుర్రపు దళాలు, తుపాకులతో మొహరించి ఉన్నారు. జనాలలో ఉత్సాహం, ఉద్రేకం నిమిష నిమిషానికీ పెరుగుతున్నాయి. 'సైమన్ గో బ్యాక్' నినాదాలు మారుమోగుతున్నాయి. అలజళ్లు చెలరేగాయి. హైకోర్టు, లా కాలేజీ ప్రాంతాలు ఉద్రిక్తపూరితమై వర్ణనాతీతంగా మారాయి. ప్రకాశం రంగప్రవేశం వేళ రానున్నది. అక్కడ రాళ్ల వర్షం మొదలైంది. పోలీసులు లాఠీఛార్జ్ మొదలుపెట్టారు. తుపాకులతో, గుర్రాలతో ప్రజల మీదకు దూసుకుపోతున్నారు. ప్రజల హాహాకారాలతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. "ఎక్కడ ప్రమాదమో అక్కడ ప్రకాశం" అన్నట్లుగా ప్రకాశం పంతులు ఎంతమంది వారించినా నడుం బిగించి అక్కడికి పరుగులు తీశారు. అల్లర్లలో ఒక యువకుడిని పోలీసులు కాల్చారు. అతడి మృతదేహం నడిరోడ్డున, రక్తంలో దిక్కూమొక్కూ లేకుండా పడి ఉంది. ప్రకాశం దూసుకొస్తున్నారు. ఆయనను చూడగానే ప్రజలలో ఉత్సాహం, ఉద్రేకం కట్టలు తెంచుకుని నినాదాలు నింగిని అంటాయి.

"తెల్లవాడి గుండుకు తెలుగువాడి గుండె ఎదురొడ్డిన ఘడియ" అది. ఇరువైపులా పోలీసులు, మిలటరీ. దూసుకొస్తున్న సింహానికి ఎదురొచ్చి ఒక పోలీసు 'ఆగు' అన్నాడు. "ఆ దేశభక్తుడిని చూడాలి" అన్నారు ప్రకాశం. వీల్లేదు, అడుగు ముందుకేశావో, కాలుస్తా" అని నేరుగా ప్రకాశం గుండెకు గురిపెట్టాడు. సింహానికా బెదిరింపు! నీకు దమ్ముంటే కాల్చుకో అని గుండె చూపించాడు. అంతా నిశ్శబ్దం. పోలీసుకు ముచ్చెమటలు పడుతున్నాయి. ఇంతలో పక్కనున్న విప్లవకారుడు "ఆయన ఎవరో తెలియదల్లే ఉందే నీకు, కాల్చుకోండి మేము సిద్ధంగా ఉన్నా"మని అరిచాడు. అంతే పోలీసు చేతులు వణికాయి, తుపాకీ నేలకొరిగింది. "ఆంధ్ర కేసరి జిందాబాద్... సైమన్ గో బ్యాక్" నినాదాలు అంబరాన్ని తాకాయి. సిపాయి చేతులు జోడిస్తూ, దారి విడిచి ప్రజలను శాంతపరచమని వేడుకున్నాడు. ఆంధ్రకేసరి' అన్న బిరుదు అప్పటికే ప్రచారంలో ఉన్న ఈ అపూర్వ సంఘటనతో ప్రపంచం దశదిశలా వ్యాపించింది. ప్రకాశం ఆ యువకుడి మృతదేహాన్ని ఒళ్లోకి తీసుకుని విచారించారు. అతను పార్థసారథి అనే నవయువకుడు అని తెలుసుకుని చాలా బాధపడ్డారు. ఆ రోజంతా మద్రాస్ నలుమూలలు తిరిగి ప్రజలను శాంతిమార్గంలో నడిపిస్తూ హర్తాళ్‌ను దిగ్విజయం చేశారు. ప్రకాశం నాయకత్వంలో జరిగిన ఈ హర్తాళ్ దేశానికే తలమానికంగా నిలిచింది. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని పెకలించింది. స్వరాజ్యానికి పునాదులు వేసింది. పేదరికంలో పుట్టి, అకుంఠిత దీక్ష, కఠరో పరిశ్రమతో లాయరుగా ఎదిగి అపరిమిత సంపదను గడించారు ప్రకాశం. గాంధీ పిలుపుతో రాజకీయాలలో ప్రవేశించి, చెన్న రాష్ట్రానికి రెవెన్యూ మంత్రిగా, మద్రాస్ ప్రీమియర్ (ప్రధానిగా), ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా దేశానికి ఎనలేని సేవలందించారు. తన సర్వస్వాన్ని స్వరాజ్యానికి, సుపరిపాలనకు, గ్రామ స్వరాజ్యానికి ధారపోశారు. భారత చరిత్రలో 'ఆంధ్రకేసరి' గా ధైర్యశాలిగా, త్యాగమూర్తిగా, కపటమెరుగని కర్మయోగిగా సాగిన ఆయన జీవితయాత్ర నిజానికి సాహసయాత్ర. అటువంటి ప్రాతఃస్మరణీయునికి 'భారతరత్న' బిరుదు ఎంతో సముచితం.

-ఎడిటర్

### భీమవరంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్

## మల్‌రెడ్డి రాంరెడ్డి పాల్గొన్న వైభవమైన వివాహ మహోత్సవం

**తెలంగాణ కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1**

భీమవరం: భీమవరంలో జరిగిన ఓ ఘనమైన వివాహ వేడుకకు జనవరి 31 శుక్రవారం రోజు రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. తన చిరకాల స్నేహితుడు ప్రసాద్ రాజు కుమారుడి వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ, సామాజిక ప్రముఖులు పాల్గొని వధూవరులను అభినందించారు. మాజీ మంత్రి కనుమూరి బాపు రాజు, అనంతుల వినయ్ రెడ్డి, అప్పారావు, శ్రీ సుధీర్, తదితర ప్రముఖ అతిథులు ఈ వేడుకకు హాజరయ్యారు. వేడుకను మరింత వైభవంగా మార్చిన ఆతిథ్య సత్కారాలు, సాంప్రదాయ రీతిలో నిర్వహించిన వివాహ సంబరాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ, "ప్రసాద్ రాజుతో నాకు సుదీర్ఘ అనుబంధం ఉంది. ఆయన కుటుంబ వేడుకలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. నూతన వధూవరులకు శుభాశీస్సులు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సంతోషంగా సాగాలని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు. వధూవరులను అభినందించేందుకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. వేడుక అత్యంత వైభవంగా, సాంప్రదాయ పరంగా నిర్వహించబడింది.



## బండారు లక్ష్మారెడ్డి లాంటి ఎమ్మెల్యే దొరకడం ఉప్పల్ ప్రజల అదృష్టం

### -మేయర్ గద్వాల విజయలక్ష్మి

### -కలర్స్ థీమ్ పార్క్ ప్రారంభించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి



**ఉప్పల్ ఫిబ్రవరి 1 తెలంగాణ కేసరి**

మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ సమీపాన రూ. 3 కోట్లతో ఏర్పాటు చేసినటువంటి కలర్స్ థీమ్ పార్క్ ను జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... కలర్స్ థీమ్ పార్క్ ఆహ్లాదకరంగా బాగుందని అన్నారు. చిన్నారులు పెద్దలు కలిసి ఉదయం సాయంత్రం వేళలో పార్కులో సేద తీర్చని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో కూడా అవసరమైన చోట పార్కులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బండారు లక్ష్మారెడ్డి లాంటి ఎమ్మెల్యే మీకు దొరకడం ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అదృష్టమని అన్నారు. ముందుండి పనులను ఎమ్మెల్యే చేపిస్తారని ఆమె ఎమ్మెల్యేని అభినందించారు .అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలు పార్కులను వినియోగించుకోవాలని సూచించారు. ఇంకా నియోజకవర్గ పరిధిలోని అవసరమైన చోట పార్కులను రోడ్లను మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం కార్పొరేటర్ థీమ్ పార్క్ లో ఓపెన్ జిమ్, లైటింగ్ షో, వంటివి ఏర్పాటు చేయాలని మేయర్ ని పన్నాల దేవేందర్ రెడ్డి కోరారు. దీనికి మేయర్ స్పందిస్తూ అధికారులను ఆ పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రస్తుతం ఉన్న పార్కులో రెండు నియోజకవర్గాలకు సంబంధించిన చెత్తను డంపింగ్ చేస్తూ ఉండేది. సూర్య నగర్ ఎస్సీ బస్తి, సుభాష్ నగర్,ఎన్ఎఫ్సీ నగర్ ఇతర కాలనీ వాసులతో పెద్దలతో కలిసి పోరాట అనంతరం ఇక్కడ పార్కును ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. థీమ్ పార్క్ నిర్వహణ కోసం కమిటీని వేసుకొని నడిపిస్తే బాగుంటుందన్నారు. మేయర్ ,డిప్యూటీ మేయర్ ఎమ్మెల్యే పార్కును ప్రారంభించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డీసీ జగన్, ఇంజనీరింగ్ అధికారులు మల్లాపూర్ డివిజన్ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్‌లో యువకుని అదృశ్యం


**తెలంగాణ కేసరి, ఆర్మూర్, ఫిబ్రవరి 1:**



ఆర్మూర్ పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో నివసిస్తున్న నాగిపోగు సునీల్ (28) అనే యువకుడు అదృష్టమైనట్లు బాధితుడు నాగిపోగు ఆనంద్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంకటేశ్వర కాలనీలో నివసించే సునీల్ గత నెల 30వ తేదీన మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఆసుపత్రిలోని మెడికల్ రిపోర్టులు తీసుకొస్తానని ఇంటి నుంచి టీఎస్ 16 ఈడబ్ల్యూ 0325 మోటార్ సైకిల్ పై వెళ్ళాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో తండ్రి ఆనంద్ స్నేహితులు, బంధువులకు విచారించిన ఆచూకీ తెలియలేదు. చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లి వెతికిన కనబడకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. సునీల్ 5.8 ఎత్తు కలిగి చమనచాయ రంగులో ఉంటాడన్నారు. ఆనంద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సునీల్ అదృష్టమైనట్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చే స్వామి వారి సన్నిధిలో భక్తులకు తీర్థ గోష్టి నూతన శిఖర ప్రతిష్ట

### - పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



**ఉప్పల్, ఫిబ్రవరి 1 తెలంగాణ కేసరి**

మీర్పేట్ హెచ్.బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారిచే స్వామి వారి సన్నిధిలో భక్తులకు తీర్థ గోష్టి నూతన శిఖర ప్రతిష్ట (సుదర్శన చక్రం) కుంభాభిషేకం పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ప్రతిష్ట, పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవీందర్ రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం సీఐగా బాధ్యతలు స్వీకరించిన జగదీశ్

**తెలంగాణ కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1**



ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా జగదీశ్ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు మాడ్గుల సీఐగా సేవలు అందించిన జగదీశ్, తన కృషి, సమర్థత, ప్రజా సేవాప్రవణతతో విశేష గుర్తింపు పొందారు. ప్రజలకు చేరువగా ఉంటూ, నేర నియంత్రణలో కీలక పాత్ర పోషించిన ఆయన ఇప్పుడు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు నేతృత్వం వహించనున్నారు. ఈ సందర్భంగా జగదీశ్ మాట్లాడుతూ, "ప్రజల రక్షణ మా ప్రధాన బాధ్యత. శాంతి భద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందుంటాం. ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు నా శక్తిమేరకు కృషి చేస్తాను" అని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది, ప్రజలు జగదీశ్‌కు అభినందనలు తెలిపారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి, భద్రతలు కాపాడేందుకు, నేర నియంత్రణలో కఠిన చర్యలు తీసుకోవడానికి ఆయన సిద్ధంగా ఉన్నారు. జగదీశ్ నేతృత్వంలో పోలీస్ విభాగం మరింత అభివృద్ధి చెందుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ కార్పొరేటర్ నెమలి సురేష్ 6వ వర్ధంతి వేడుకలు

### - వివిధ కాలనీ సంఘాల నాయకులు, పార్టీల నాయకులు పాల్గొని ఘనంగా నెమలి సురేష్ కు నివాళులర్పించారు

### ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం



**ఉప్పల్ ఫిబ్రవరి 1 తెలంగాణ కేసరి**

మాజీ కార్పొరేటర్ నెమలి సురేష్ 6వ వర్ధంతి కార్యక్రమం శనివారం మల్లాపూర్ డివిజన్ లోని ఎస్. వి .నగర్ కాలనీ నెమలి సురేష్ విగ్రహం దగ్గర సూర్య చంద్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, వర్ధంతి కార్యక్రమానికి వివిధ సంఘాల నాయకులు , కాలనీ సంక్షేమ నాయకులు , వివిధ పార్టీ నాయకులు , నెమలి సురేష్ గారి అభిమానులు , మల్లాపూర్ ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి ప్రియతమ నాయకునికి వర్ధంతి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ కార్పొరేటర్ నెమలి సురేష్ చేసిన సేవలు ప్రజలు ఎప్పుడు మర్చిపోరు అని పేర్కొన్నారు. నాచారం డివిజన్ కార్పొరేటర్ గా కొనసాగినన్నాళ్లు అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్నారని నాచారం మల్లాపూర్ ప్రజల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ఆయన మరణించి ఆరు సంవత్సరాలైనా ఆయన చేసిన సేవలు ఇప్పటికి గుర్తు పెట్టకపోవడం అభినందనీయమన్నారు.

## తహసిల్దార్ సత్యనారాయణకు సన్మానం



**తెలంగాణ కేసరి, ఆర్మూర్, ఫిబ్రవరి 1:**

ఆర్మూర్ తహసిల్దారుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణకు మీసేవ యూనియన్ అధ్యక్షుడు మీర శ్రావణ్ ఆధ్వర్యంలో శనివారం పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మీ సేవలో పూర్తి పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా మీసేవ నిర్వాహకులు చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మీసేవ యూనియన్ జిల్లా కన్వీనర్ మహమ్మద్ షాహిద్, పట్టణ కార్యదర్శి సురేష్, కోశాధికారి నవీన్, ఉపాధ్యక్షులు బలిక్, ప్రధాన కార్యదర్శి విజయ్, సలహాదారులు శ్రావణ్, రాజు, దశరథ్, మహేందర్, ఖలిద్ పాల్గొన్నారు.

## పెర్కిట్ లో ఘనంగా మార్కండేయ జయంతి

**తెలంగాణ కేసరి, ఆర్మూర్, ఫిబ్రవరి 1:**



ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ లో పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు మానేటి లింబాద్రి ఆధ్వర్యంలో శనివారం మార్కండేయ జయంతిని నిర్వహించారు. మార్కండేయుని చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు జరిపారు. మార్కండేయుని విశేషాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పడాల శంకర్, పడాల దినేష్, సదమస్తుల జనార్దన్, చిలుక నిత్యానంద్ పాల్గొన్నారు.

తెలంగాణ కేసరి
తెలుగు దిన పత్రిక
ఆదివారం 02 ఫిబ్రవరి 2025

## భద్రాచలం ఐటిసి ఎన్నికల్లో
# టిఎన్టియుసి విజయకేతనం

### -స్వీట్లు తినుకుంటూ సంబరాలు చేసుకుంటున్న నాయకులు



తెలంగాణ కేసరి, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 01:
సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ తరపున భద్రాచలం పేపర్ మిల్లు లో తిరిగి విజయం సాధించిన టి ఎన్ టి యు సి మిత్రపక్షల కార్యకర్తలకు నాయకులకు, ఐటిసి కార్మికులకు టి ఎన్ టి యు సి, మిత్రపక్షాల విజయంలో కారాకులైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసుకుంటూ కీప్ ఇట్ ఆఫ్ కార్మికుల యొక్క అవసరాలను గుర్తించి అవసరాలకు అనుగుణంగా మేనేజ్మెంట్తో రాజీలేని పోరాటాలు చేసి కార్మికుల హక్కులను కాపాడడంలో ముందుండాలని ఇంకా బాగా పనిచేయాలని టి ఎన్ టి యు సి ని వెలిపించిన ఐటిసి కార్మికులకి అలాగే మనతో పోటీపడి చివరి వరకు అలుపెరగకుండా పోరాడి గెలుపు అంచుల దాకా వచ్చి ఓటమి చవిచూసిన ఐటిసి మిగిలిన ట్రేడ్ యూనియన్ కార్యకర్తలకు నాయకులకు సానుభూతి తెలియజేస్తూ అలాగే బూర్గంపాడు మండల వారపాక కోసం ఐటిసి కర్మాగారంలో శుక్రవారం నిర్వహించిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో టి ఎన్ టి యు సి విజయకేతనం ఎగురవేసింది. 60 ఓట్ల ఆదిక్యంతో టిఎన్టియుసి విజయకేతనం ఎగురవేసింది. మొత్తం 1250 ఓట్లు పోలయ్యాయి టిఎన్టియుసికి 480 ఐఎన్టీయూసీకి 420 ఓటు బి ఆర్ టి యు కి 321 ఓటు బి ఎం ఎస్ కి 21 ఓట్లు పోలైనట్లు మేనేజ్మెంట్ వెల్లడించింది ఐ టి సి టిఎన్టియుసి అధ్యక్షుడు కనుక మేడల హరిప్రసాద్ నేతృత్వంలో వరసగా మూడవసారి విజయం సాధించడంతో ఆ సంఘం నాయకుల్లో జోష్ ఏర్పడింది ఐ టి సి కర్మాగారం నుంచి పారపాక వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు అని సింగరేణి కాలరీస్ లేవరు యూనియన్ ప్రధాన కార్యదర్శి టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్సీ ఎల్ యు వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపాధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తెలంగాణ రాష్ట్రంలో అన్ని పరిశ్రమల్లో సింగరేణిలో అన్ని ఏరియాల్లో ఉన్న సంఘటిత అసంఘటిత నాయకులు కార్మికులు టిఎన్టియుని బలోపేతం చేసి గెలిపించుకోవాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు టిఎన్టిసి నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీ మణి రామ్ సింగ్, జి నారాయణ, బుల్లు మల్లయ్య, ఓ జీవరత్నం, బి చంద్రమౌళి, డి వంశీ, ఏ సుధాకర్, ఎండి హసన్, గైని తిరుపతి, మాస్వాడి గోపాల్, బి సత్యనారాయణ ,పుల్లూరి పోశం, ఓదేలు, ఎం కొమురయ్య, ఎస్ ఎస్ పాండే, సిహెచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ సమస్యలు పరిష్కరించాలని జలమండలి ఎండికి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్



ఉప్పల్, ఫిబ్రవరి 1 తెలంగాణ కేసరి
హబ్సిగూడ డివిజన్ లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ శనివారం జలమండలి ఎండి అశోక్ రెడ్డి ని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రామ్ రెడ్డి నగర్, సాయి చిత్ర నగర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పనులు పూర్తి త్వరగా చేయాలని డివిజన్లో మంచినీటిలో మురుగునీటి కలుషిత జలాల కలవకుండా తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఎండి అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ సమస్యల్ని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే డివిజన్లో పర్యటించి సమస్యలను స్వయంగా పరిశీలించి త్వరితగతిన సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారని కార్పొరేటర్ కు తెలిపారు.

## ద్విశత పేరిణి నృత్య మహోత్సవన్ని విజయవంతం చేయాలి



తెలంగాణ కేసరి మెట్ పల్లి ఫిబ్రవరి 01:
భరత ముని జయంతి సందర్భంగా మెట్టుపల్లి మినీ స్టేడియంలో ఆదివారము ఫిబ్రవరి 2 వ తేదీన సాయంకాలము నిర్వహించే ద్విశత పేరిణి నృత్యోత్సవం మహా బృంద నాట్యం 200 మంది విద్యార్థులతో చేయబోయే మహా బృందనాట్యం కార్యక్రమం మీనాక్షి నృత్య కళా నిలయం వారి ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం జరుగు కార్యక్రమాన్ని స్థల పరిశీలన చేశారు. నిర్వాహకులు శ్రీవాణి మాట్లాడుతూ మెట్ పల్లి లోని స్టేడియంలో ఫిబ్రవరి రెండో తేదీన నిర్వహిస్తున్నట్లు పట్టణ గ్రామీణ ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీనాక్షి నృత్య కళా నిలయం సంస్థ నిర్వాహకులు నాట్య మయూరి టి. శ్రీవాణి, గుర్రాల గంగాధర్,అందే మారుతి బాపూజీ, మహమ్మద్ ఖుతుబ్ పాషా, నునుగొండ నరేష్ కుమార్, పరంకుశం నరసయ్య, నాట్యాచారులు బొమ్మిడి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ కల్వర్టు మంజూరు చేయండి
### జర్నలిస్ట్ విజయేందర్ రెడ్డి



ఉప్పల్, ఫిబ్రవరి 1 తెలంగాణ కేసరి
రామంతపూర్ బాగాయత్ వెంకట సాయి నగర్ కాలనీ బీరప్ప దేవాలయం వెనకాల మూసినాలపై బాక్స్ కలవర్ట్ మంజూరు చేయాలని జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటేల్ ను జర్నలిస్టు విజయేందర్ రెడ్డి కాలనీవాసులతో కలిసి వినతి పత్రం అందజేశారు.వెంకట సాయి నగర్ కాలనీ ప్రజలు వారి గమన స్థానాలకు చేరాలంటే ఒకటి కెసిఆర్ నగర్ కాలనీ నుంచి అయినా వెళ్లాలి లేదా సాయి కృష్ణ నగర్ కాలనీ నుంచి అయినా వెళ్లాలి, అలాగే వివిధ కాలనీ నుంచి బీరప్ప దేవాలయానికి వచ్చే భక్తులకు కూడా తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వర్షాకాలంలో హబ్సిగూడ నుంచి వరద నీరు అంతా కూడా మూసిలోకి వచ్చే అవకాశం ఉందని, వరద తీవ్రతను తట్టుకునే విధంగా బాక్స్ కల్వర్టు మంజూరు చేస్తే ఆ నీరు అంతా కూడా మూసిలో కి వెళ్లే అవకాశం ఉందని లేకపోతే ఆ త్రీవత పెరిగితే లోతట్టు ప్రాంతం అయినటువంటి మా కాలనీలకు నీరు చేరే అవకాశం ఉందని జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు వివరించారు. జోనల్ కమిషనర్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా తగు చర్యలు చేపడతామని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఆర్. గోవింద్, సి. హెచ్. శ్రీనివాస్ గౌడ్, జి.అశోక్, నవీన్, ఐలేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు ప్రక్రియను పరిశీలించిన కార్పొరేటర్
### శంషిగుడా వార్డు కార్యాలయాన్ని సందర్శించిన కార్పొరేటర్.



తెలంగాణ కేసరి కూకట్ పల్లి ఫిబ్రవరి 01
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు ప్రక్రియకు సంబంధించి శనివారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా వార్డు కార్యాలయంలో నూతన దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు మరియు ఇంతకు ముందు దరఖాస్తు చేసుకొని ఆన్లైన్ లో పేరు రానివారు వెంటనే సంబంధిత వార్డు కార్యాలయాల్లో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకొని అధికారి మీ ఇంటి వద్దకు వచ్చి సర్వే చేసి ఫోటో తీసుకొని వెళ్తే ఆ సర్వే ప్రక్రియ పూర్తయినట్లు అని అలాంటి వారు ఎవరూ కూడా కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన పనిలేదని అన్నారు. ఇది నిరంతర జరిగే ప్రక్రియ అని ప్రజలందరూ సమన్వయం పాటించి అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీస్ అడ్మిన్ శ్రీనివాస్, సి.ఓ ముస్తఫా, ఆపరేటర్ ప్రభావతి, బిల్ కలెక్టర్ కుమార్, నాయకులు గుడ్ల శ్రీనివాస్, రాజుగౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ క్లైములు పరిష్కరించండి
### - భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌరిగే సోములు



తెలంగాణ కేసరి,రామన్నపేట,ఫిబ్రవరి 01
రామన్నపేట ఏ.ఎల్.ఓ కార్యాలయ పరిధిలో ఉన్న పెండింగ్ క్లైములు పరిష్కరించి,కార్మికులకు న్యాయం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌరిగే సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అందించే పథకాల్లో భాగమైన క్లైములు ఏండ్ల తరబడి రామన్నపేటలో పెండింగ్లో ఉన్నవని,నిత్యం లేబర్ కార్యాలయం చుట్టూ కార్మికులు తిరుగుతున్నారని అన్నారు.స్థానిక ఏఎల్ఓ నిర్లక్ష్యంగా వ్యవహారించడం మూలంగానే ఇదంతా జరుగుతుందని,వెంటనే పెండింగ్లో ఉన్న క్లైములన్నీ పూర్తి చేసి భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు.లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులతో రామన్నపేట ఏఎల్ఓ కార్యాలయం ముందు పెద్ద ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కొల్లూరు నాగరాజు,సీనియర్ నాయకులు దుర్క నర్సింహా,గౌరిగే మల్లేష్,వెంకట్రావు,నాగేశ్వర్ రావు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేసిన
## తోగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగాల.సాయి.ముదిరాజ్



తెలంగాణ కేసరి తొగుట ఫిబ్రవరి 01
తోగుట..ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు డ్రైనేజీలో పడి చికిత్స పొందుతూ మృతి చెందిన తుక్కాపూర్ గ్రామానికి చెందిన లింగాల స్వామి కుటుంబ సభ్యులను తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగాల సాయికుమార్ ముదిరాజ్.శనివారం రోజున పరామర్శించి50 కిలోల బియ్యాన్ని అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతు స్వామి మృతి చాలా బాధాకరమని. ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల కృష్ణ. కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షడు బ్రె%శీ%కల స్వామి.ఇందిరమ్మ కమిటీ మెంబర్ చిక్కుడు గోపాల్. చిక్కుడు స్వామి.కర్ణకర్. కనకయ్య.బోయిని స్వామి.లింగాల స్వామి.బ్రె%శీ%కల మల్లయ్య. బాలరాజు. చిక్కుడు ప్రశాంత్ మాష్టి యాదయ్య గజ్జెల అంజిరెడ్డి. చెరుకు బాల్ రెడ్డి. కంచం స్వామి.లింగాల స్వామి.కిషన్.ఎల్లం బ్రెంకల కిషన్.గౌడుగు వెంకటేష్. బ్రింకెల రవి. అశోక్. పోచయ్య. తదితరు పాల్గొన్నారు

## జారే ఆదినారాయణకు న్యాయవాదులు చిరు సన్మానం



తెలంగాణ కేసరి దమ్మపేట ఫిబ్రవరి 1
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియో జకవర్గం దమ్మ పేట మండలం లో గండగులపల్లి గ్రామం లో దమ్మపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ ని మర్యాదపూర్వకంగా గండుగులపల్లి క్యాంప్ కార్యాలయంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్ ఆధ్వర్యంలో కలవడం జరిగింది మరియు చిరు సన్మానం కార్యక్రమం మరియు న్యాయవాదుల యొక్క సమస్యలపై చర్చించడం జరిగింది న్యాయవాదులకు ప్రభుత్వం ద్వారా కావలసినటువంటి సహాయం చేయడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చినారు ఈ కార్యక్రమంలో దమ్మపేట బారాసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు. సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## మోడీ వచ్చాక అవినీతి పెరిగింది
### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరేపల్లి సాయిలు..



తెలంగాణ కేసరి, ఆర్మూర్, ఫిబ్రవరి 1:
కేంద్రంలో ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడ్డాక అవినీతి పెరిగిపోయిందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరేపల్లి సాయిలు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా రోడ్డు షో లో సినీ హీరో అల్లు అర్జున్ పాల్గొన్న ఘటనలో మహిళా మృతిచెందగా శవాన్ని అడ్డం పెట్టుకొని నానా హంగామా చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఈ సంఘటనను తమకు అనుకూలంగా తీసుకున్నారన్నారు. మహా కుంభమేళలో 30 మంది మృతి చెంది, 60 మందికి గాయాలైన ఏఒక్క బీజేపీ నాయకుడు మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. 30 మంది మృతి చెందడం బాధాకరమన్నారు. ఇలాంటి సంఘటన మరో రాష్ట్రంలో జరిగితే బిజెపి నాయకులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేసే వారన్నారు. ప్రధానమంత్రి మోడీ ఆపరేషన్ కాగార్ పేరిట ఆటవి సంపాదను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అటవీ ప్రాంతంలో ఉంటున్న మావోయిస్టులను చంపడం సరికాదన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు రాజేందర్, నరేష్, ఆనంద్, మంగమ్మ, మోహిన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు, రైతులకు, షెడ్యూల్ కులాల మహిళలకు ప్రధాని నరేంద్ర మోదీ బహుమతి
### బిజెపి సీనియర్ నాయకులు వార్ల ఆంజనేయులు



తెలంగాణ కేసరి వికారాబాద్ జిల్లా ప్రతినిధి
12 లక్షల ఆదాయం పై పన్ను రద్దు చేసిన మోదీ సర్కార్.
రైతులకు కిసాన్ క్రెడిడ్ కార్డుల పరిమితి 3 లక్షల నుండి 5 లక్షల వరకు పెంచిన కేంద్ర ప్రభుత్వము షెడ్యూల్ మహిళలకు తక్కువ వడ్డీకే 2 కోట్ల వరకు రుణాలను ప్రకటించిన బడ్జెట్ శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025 - 26 లో 12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు పన్ను రద్దు చేస్తున్నట్టు బడ్జెట్ సెషన్ లో ప్రకటించడం హర్షణీయం అని అన్నారు.

## పిఓపి వర్కర్స్ యూనియన్ ఆర్థిక సహాయం



తెలంగాణ కేసరి మెట్ పల్లి ఫిబ్రవరి01:
మెట్ పల్లి డివిజన్ పెయింటర్స్ అండ్ పిఓపి వర్కర్స్ యూనియన్ సభ్యుడు శ్రీరామ్ సాగర్ అనారోగ్యంతో చనిపోవడంతో సంఘం సభ్యుడైనందు వలన సంఘం తరపున ఆయన భార్యకు పదిహేను వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఏశమేని గణేష్ , ఉపాధ్యక్షులు జనగాం రమేష్ , బిజనపెల్లి మనోహర్, ప్రధాన కార్యదర్శి చౌదరి శివ, కోశాధికారి మాతంగి శ్రావణ్, సహాయ కార్యదర్శి కాత వినయ్ , డప్పు శ్రీను, రైటర్ అంకమల్ల మహేష్, మొండెద్దుల అనిల్, మారంపల్లి రాజశేఖర్, ఎరుబోతుల రాజు, కాతా వినయ్, భజరంగ్ తాడస్, నక్క అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంకెల గారడీతో మాయ చేసి చూపించారు

## సామాన్యులకు అందని ద్రాక్షగా కేంద్ర బడ్జెట్
## టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**తెలంగాణ కేసరి కొత్తగూడెం ఫిబ్రవరి 01**
ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ప్రజలను అంకెల గారడీతో మాయ చేసి చూపించారని, ఆశల పల్లకిలో ఊరేగించి ఉసురుమనిపించారని టీపీసీసీ సభ్యులు నాగా సీతా రాములు విమర్శించారు. బడ్జెట్ పెంచి చూపించినప్పటికీ లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు చూపడం దిగజారిన దేశ ఆర్థిక పరిస్థితికి నిదర్శనంగా కనిపిస్తుందన్నారు. పేదరికం నుండి 25 కోట్ల మందిని బయట తీసుకొస్తే ఆకలి సూచికలో ప్రపంచంలో 102వ స్థానం నుండి 107వ స్థానానికి ఎలా దిగజారిందో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పాలన్న ఆయన తగ్గుతున్న తలసరి ఆదాయం దేనికి సంకేతమో అర్థం చేసుకోవచ్చన్నారు. దేశంలో 30 కోట్ల మంది యువత నిరాశ నిస్పృహల్లో ఉన్నారని వారి ఉపాధి కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పలేదని, దేశవ్యాప్తంగా దారిద్ర రేఖకు దిగువనున్న కోట్లాదిమంది ప్రజలకు నేటికీ కనీస సౌకర్యాలు కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. పేద ప్రజల కష్టార్జితం ద్వారా సంపాదించిన దేశ సంపదను మోడీ ప్రభుత్వం సంపన్నులకు, కార్పొరేట్లకు కట్టబెట్టింది. 11సంవత్సరాల పాలనలో పేదల సంక్షేమంపై శీతకన్ను, విద్య, వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. వేతన జీవులకు సంఘటిత అసంఘటిత కార్మిక వర్గానికి తీవ్ర నిరాశ మిగిలిందన్నారు. అవినీతిని నిరోధించామని చెబుతున్నప్పటికీ దేశంలో ప్రభుత్వ గణాంకాలే అవినీతి పెరిగిందని సూచిస్తున్నాయని, బిజెపి పాలన దేశాన్ని దివాలా తీయించిన యుగమని అభివర్ణించారు. ఈబడ్జెట్ దేశ ప్రజలను నిరాశ పర్చిందని, బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంతో పాటు దేశం దివాలా తీస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

# కేంద్ర బడ్జెట్. కేవలం అంకెల గారడీకే పరిమితం

## ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఢిల్లీలో ప్రెస్ మీట్



**తెలంగాణ కేసరి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 01**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025–26 బడ్జెట్ పూర్తిగా అంకెల గారడీగా ఉంది తప్ప, ఆచరణలో ప్రజలకు ఒరిగేదేమీ లేదని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం ఈ మేరకు ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత ప్రధాన పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు ఆవశ్యకతను కేంద్రం విస్మరించిందని అన్నారు. ఇటీవలే.. కేంద్ర ప్రత్యేక బృందం ఇక్కడ సర్వే నిర్వహించినప్పటికీ కనీసం ఆ ప్రస్తావనే తెలేదని అన్నారు. దక్షిణ అయోధ్య అయిన భద్రాచలానికి కేంద్ర ప్రభుత్వం కనీస నిధులు కేటాయించకపోవడం విస్మయానికి గురి చేసిందన్నారు. జాతీయ స్థాయిలో.. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ ).. పరిశ్రమలు విస్తృతంగా ఉన్న.. హైదరాబాదుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ (ఏఐ) సెంటర్ ప్రకటించలేదని.. 2023 తర్వాత ప్రతిపాదన చేసినప్పటికీ.. దానిపై కూడా స్పష్టత ఇవ్వలేదన్నారు. ఇక క్వాంటమ్ సెంటర్, బ్రాడ్బ్యాండ్ కెనెక్టివిటీ గురించి కేంద్ర ఆర్థిక మంత్రి ప్రస్తావన తెచ్చినప్పటికీ.. మళ్లీ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోనే నడుస్తుందనడంలో.. ఇటుకేమిటో అర్థం కావడం లేదు. కేంద్ర ఆర్థిక మంత్రి మాట్లాడిన ప్రసంగంలో.. కేటాయించిన నిధుల్లో దీనిపైనా స్పష్టత ఇవ్వలేదు. ఏడు కోట్ల మందికి క్రెడిట్ కార్డులు ఇస్తామని ప్రకటించారు. కానీ.. ఈ విశాల దేశంలో అర్హులు అంత తక్కువ మందే ఉన్నారా అని నేను ప్రశ్నిస్తున్న. కేవలం బీహార్, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని.. అక్కడ మెప్పు పొందేందుకు.. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మాత్రమే ఈ బడ్జెట్ ను రూపొందించినట్లు అనిపిస్తోందన్నారు. ఉద్యోగులకు రూ. 12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వడం బాగున్నప్పటికీ.. పూర్తిస్థాయిలో విశ్రాంత ఉద్యోగుల గురించి పట్టింపు కనిపించలేదు.మొత్తమ్మీద.. ఈ బడ్జెట్ పైపై బడ్జెట్ మాత్రమే అంకెల గారడీ మాత్రమే, అని అన్నారు.

# బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

## జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి జి.భానుమతి






**తెలంగాణ కేసరి భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 01**
శనివారం పోస్టమెట్రిక్ బాలికల ఎస్సి హాస్టల్లో నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి జి.భానుమతి ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. బాలికల ప్రాథమిక హక్కులైన పౌష్టికాహారం, విద్య లాంటివి సరిగా అందేలా చూడాలని తెలిపారు. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా బాలికలు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణిస్తారని అన్నారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల, సమయస్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మానసిక బలంను సాధించడం వల్ల ప్రతికూల పరిస్థితులను సైతం అధిగమించే ఆత్మస్థైర్యము మనలో ఉంటుందన్నారు. దైనందిన జీవితంలో విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట సేపు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని తద్వారా శారీరకంగా మరియు మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. జీవితానికి తొలిమెట్టు మానసిక ఆరోగ్యమని ఇది బాగుంటేనే మనలో ఆత్మవిశ్వాసం మెండుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మెండు రాజమల్లు, వెల్ఫేర్ ఆఫీసర్ తార తదితరులు పాల్గొన్నారు.

# నిర్మలమ్మ పద్దు అదుర్స్

## బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు.



**తెలంగాణ కేసరి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 01**
ఉపాధి కల్పన, మధ్యతరగతి ప్రజలే దేశ అభివృద్ధికి కీలకమన్న కేంద్ర ప్రభుత్వంఈ బడ్జెట్ మధ్య తరగతికి వరాల జల్లు అని తాండ్ర వినోద్ రావు అన్నారు. శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా ఆశా జనకంగా ఉందని ఒకసారి బడ్జెట్ ని పరిశీలిస్తే మునుపెన్నడు లేని విధంగా దేశ అభివృద్ధే లక్ష్యంగా మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధికి బాటలు వేసినట్లు కనిపిస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు అన్నారు. మధ్యతరగతి ప్రజల కోసం 40వేల గృహాలు బడ్జెట్లో ప్రవేశ పెట్టడం, 12 లక్షల వరకు ఇన్కమ్ టాక్స్ లేకపోవడం, నగరాల అభివృద్ధి కొరకు అర్బన్ చాలెంజ్ ఫండ్ క్రింద లక్ష కోట్లు మంజూరు చేయడం, విద్యుత్ రంగంలో సంస్కరణలు, యువత లో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం, రైతులకు ఇచ్చే వడ్డీ రాయితీ రుణాలను పెంచడం, కొత్తగా 117 ప్రాంతాలకు విమాన సర్వీసులు ఏర్పాటు చేయడం దానివల్ల దాదాపు 4కోట్ల మందికి విమాన సర్వీస్ వెసులు బాటు కానుందని,క్యాన్సర్ ల్లాంటి డ్రగ్ తయారీకి పన్ను మినహాయింపు దానివల్ల తగ్గనున్న క్యాన్సర్ మరియు అరుదైన వ్యాధుల ఔషధాల ధరలు, 200 డే కేర్ క్యాన్సర్ కేంద్రాల ఏర్పాటు, పురాతన వ్రాత ప్రతుల సర్వే, డాక్యుమెంటేషన్ కొరకు జ్ఞాన భారతం, 2033 నాటికి ఐదు స్వదేశీ రియాక్టర్ల నిర్మాణం, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య భీమా ఇలా అనేక అంశాలు ఉన్నాయని లోక్ సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని వారు ఈ సందర్భంగా తెలియచేస్తూ సంతోషాన్ని వెలిబుచ్చారు.

# ఆపరేషన్ స్మైల్ -1lవ విడుతలో 40 మంది బాలకార్మికులకు విముక్తి .

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**తెలంగాణ కేసరి భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 01**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ -1l విడుతలో జిల్లా వ్యాప్తంగా 40 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు.ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ -%౯% కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 40 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 33 మంది మగ పిల్లలు,7మగురు బాలికలు ఉన్నారని తెలిపారు.ఈ 40 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 27 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ -XI లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.




# సుందరమయంగా కలెక్టరేట్ ఆవరణ

## గ్రీనరీ పెంపు, గార్డెనింగ్ తో సరికొత్త రూపును సంతరించుకున్న కలెక్టరేట్
## జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో కలెక్టరేట్ లో పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం







**తెలంగాణ కేసరి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 01**
ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పచ్చదనం పెంపుకు చర్యలు తీసుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా గార్డెనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక శ్రద్ధతో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటులో భాగంగా పూలు, అలంకరణ, వివిధ రకాల మొక్కలను నాటడం జరిగింది. కలెక్టరేట్ లోని ఫౌంటెన్ చుట్టు, ఆవరణ చుట్టూరా అలంకరణ మొక్కలను నాటడంతో పాటు పూల మొక్కలను కుండీలలో కార్యాలయం ముందు భాగంలో ఉంచడం జరిగింది. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద ఏర్పాటు చేసిన గార్డెనింగ్ లో, పూల కుండీలలో కలెక్టరేట్ కు వచ్చే సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచేలా పోయిన్సెట్టియా రెడ్, మినీ ఇగ్జోరా, టోపియరీ – ఫికస్ బ్లాక్, అరెకా పామ్, సైకస్, పెన్సిల్ పెయిన్, హెలికోనియా ఆరంజ్, కోలియస్ రెడ్, బ్లాకు ఏరాంతమం, దేవేలియా వేరిగేటెడ్, ట్యూబ్ రోజ్ –డబుల్ ఫ్లవర్, ట్యూబ్ రోజ్ సింగిల్ ఫ్లవర్, లెమన్ గ్రాస్, క్రీపర్, ఆగ్లోనియ, చైనా బాక్స్, క్రైసాంతిమం, హైబ్రిడ్ రోజ్, రాయల్ పామ్, గోల్డెన్ దురంత, రాదర్ మాచెర వంటి రకాల దాదాపు 12 వేలకు పైగా మొక్కలను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్ భవనం మధ్యలో అందమైన ఆకృతిలో పచ్చిక పూల మొక్కలను ఫౌంటెన్ చుట్టూ అద్భుతంగా నాటడం జరిగింది. ఈ గార్డెన్ తో జిల్లా కలెక్టరేట్ సరికొత్త రూపును సంతరించుకుంది. సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద గార్డెనింగ్ తో పాటు కలెక్టర్ ఛాంబర్ ప్రక్కన, ప్రవేశం దగ్గర, కార్యాలయాల వద్ద కుండీలలో మొక్కలను అధికారులు ఏర్పాటు చేశారు.

# సాంప్రదాయ గద వ్యాయామం ఆరోగ్యంతో పాటు ఉపాధి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**తెలంగాణ కేసరి భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 01**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రోత్సాహంతో, సంప్రదాయ గద (మోసే దండు) వ్యాయామాన్ని ప్రాచుర్యం చేస్తూ, యువత శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు, ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు శనివారం ఓ వినూత్న కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శారీరక దారుఢ్యం: గద వ్యాయామం ద్వారా శరీర దృఢత, సమతౌల్యం, మరియు శక్తి పెరుగుతుంది అని అన్నారు.పర్యావరణహితం: వెదురు (బ్యాంబు) లేదా స్థానికంగా లభించే జామయిల్ కర్ర, మట్టి కుండలతో తక్కువ ఖర్చుతో గదలను తయారు చేయవచ్చు అని అన్నారు. ఉపాధి అవకాశాలు: ఈ గద తయారీ ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతాయి అని తెలిపినారు. కలెక్టర్ ప్రోత్సాహం తో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని, యువతకు మార్గదర్శకత్వం అందిస్తున్నారు.ఈ విధంగా, సంప్రదాయ వ్యాయామ పద్ధతులు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, ఉపాధికి మార్గాన్ని చూపిస్తున్నాయి అని అన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సేల్ చైర్మన్ గా సీనియర్ న్యాయవాది వెల్లంకి వెంకటేశ్వర రావు నియామకం




**తెలంగాణ కేసరి భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 01**
టిపిసిసి లీగల్ సెల్ స్టేట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సెల్ చైర్మన్ గా శనివారం సీనియర్ న్యాయవాది వెల్లంకి వెంకటేశ్వర రావుని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ని బలోపేతం చేయాలని పిపీలు, జిపీలు, ఏజీపీలు, కాంగ్రెస్ పార్టీ కొరకు కష్టపడి పని చేసిన వారికి పారదర్శకతతో వచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు, అలాగే అన్ని బార్లలో నెలకొన్న న్యాయవాదుల సమస్యలను తీర్చడానికి లీగల్ సెల్ కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ సందర్భంగా పొన్నం అశోక్ గౌడ్ ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ మరియు కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వారు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కొత్తగూడెం నియోజకవర్గం టిపిసిసి సభ్యులు జేబీ శౌరి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, లీగల్ సెల్ రాష్ట్ర బాధ్యులు ఆకుల సత్యనారాయణమూర్తి, మూమిన్, సీనియర్ న్యాయవాదులు వివి సుధాకర్ రావు, విజయ్ కుమార్, పోసాని రాధాకృష్ణ, మారపాక రమేష్ కుమార్,గడిపల్లి మహేష్,అరకల కరుణాకర్,సాకా రామకృష్ణ,వేల్పుల సుధాకర్,యాస యుగంధర్, నరసింహ చారి, నాగేశ్వరరావు, వడ్డకొండ హరిప్రసాద్, అంకుష్ పాషా, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు...

# విద్యా నిధి ఖాతాలో మూడు లక్షల 37000

## మహబూబ్ నగర్
## ఐడిఓసి, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యా నిధి చెక్కులు
## విద్యా నిధికి మంచి స్పందన : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్నగర్ జిల్లా తెలంగాణ కేసరి ఫిబ్రవరి 01**
మహబూబ్ నగర్ విద్యా నిధి కి మంచి స్పందన వస్తోందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ విద్యా నిధి చెక్కులను దాతలతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి కి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి నెలలో మొత్తం సుమారు 8 లక్షల 50 వేల రూపాయలు వచ్చాయని ఈరోజు 3 లక్షల 37 రూపాయలు విద్యా నిధి కి సంబంధించిన చెక్కులను కలెక్టర్ గారికి అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఫిబ్రవరి నెలలో సుమారు 40 లక్షల రూపాయల దాకా విద్యా నిధి కి విరాళాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యా నిధి కోసం జిల్లా కలెక్టర్ గారు కూడా ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా నిధులు సమకూర్చేందుకు సుముఖత వ్యక్తం చేశారని ఆయన చెప్పారు. ఈ విద్యా నిధిని పేద విద్యార్థుల చదువుకు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడైతే అత్యవసరమైన అవసరాలు ఉన్నాయో వాటి ఏర్పాటుకు వినియోగిస్తామని ఆయన చెప్పారు. విద్యా నిధి ఉపయోగించి కొన పాలమూర్ హైస్కూల్ లో సిసి టీవీ లను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే ఈ నెల 6– 9 వ తేది వరకు విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ ఓపెన్ కరాటే పోటీలకు జిల్లా విద్యార్థులు పోతున్నారని వారి ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయల ను అందిస్తున్నామని ఆయన చెప్పారు. విద్యా నిధి కి అందరూ నిలిచి పేద విద్యార్థుల విద్యకు అండగా నిలిచేందుకు విద్యా నిధి కి విరాళాలు తమవంతు సహకారం అందించాలని మరోసారి మహబూబ్ నగర్ నియోజకవర్గ ప్రజలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్, విద్యా నిధి దాతలు పోతన్ పల్లి మోహన్ రెడ్డి, రాషెడ్ ఖాన్, అంజనేయులు, మద్దూరు, రాఘవేందర్, మున్సిపల్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ సభ్యులు, ఆర్పీలు , అర్బిక్యూ రమాకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు .



## బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ

**ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్**



**తెలంగాణ కేసరి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 01**
తెలంగాణ భవన్ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో భారత రాష్ట్ర సమితి క్యాలెండర్ ను ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య శని వారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, ఉన్నం బ్రహ్మయ్య, కనగాల వెంకటరావు, నాయకులు ముత్యాల వేంకటప్పరావు, బొమ్మెర రామ్మూర్తి, బలుసు మురళీకృష్ణ, పగడాల నరేందర్, నెమలికొండ వంశీ, అంబేద్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## హలో మాదిగ చలో హైదరాబాద్



**తెలంగాణ కేసరి భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 01**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ఎస్సీ వర్గీకరణ సాధనకై మాన్యశ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న పిలుపుమేరకు ఫిబ్రవరి 7న జరగబోయే వేల గొంతులు లక్ష డబ్బులు కార్యక్రమానికి..... మద్దతుగా పాల్వంచలో దండోరా శ్రీను మిత్ర బృందం ఆధ్వర్యంలో శనివారం హలో మాదిగ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఫిబ్రవరి 7న హైదరాబాద్ కు ప్రతి మాదిగ బిడ్డ డప్పుతో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి శ్రీను, అలువాల ఫణి, గొడ్డు గొర్ల నాగరాజు, అశోక్ అడ్వకేట్, దాసరి యాకయ్య, ఎర్ర మల్లయ్య, సందీప్ అలువాల, డప్పు కళ బృందం కాటూరి రాము, వంశీ , కొత్తపల్లి పండు, మాతంగి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో విమానాశ్రయం, మైనింగ్ యూనివర్సిటికి నిధులేవీ.

**వ్యవసాయ, ఉపాధి రంగాలకు కోత విధించి బడ్జెట్లో తీరని అన్యాయం.**
**సంపన్నుల బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్.**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**తెలంగాణ కేసరి భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 01**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రతిపాదనలో ఉన్న విమానాశ్రయం నిర్మాణంకోసం అదేవిధంగా మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటుకు కోసం కేంద్ర బడ్జెట్లో కేటాయింపులు జరపకపోవడం జిల్లా ప్రజలను నిరాశకు గురిచేసిందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా శనివారం అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్ సాబీర్ పాషా స్పందిస్తూ వ్యవసాయ, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాలను పూర్తిగా బడ్జెట్లో పూర్తిగా విస్మరించి రైతులను, నిరుద్యోగులను నిరాశకు గురిచేశారన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి



**తెలంగాణ కేసరి,రామన్నపేట,ఫిబ్రవరి 01**
మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయంలో శనివారం రోజున మార్కండేయ స్వామి జయంతిని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.నగర సంకీర్తన మరియు శివాభిషేకం ఎంతో వైభవంగా జరిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ రాపోలు విశ్వనాథం,నిర్మాణ కమిటీ చైర్మన్ గుండు రాములు,మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు,మాజీ ఎంపిటిసి లు బడుగు రమేష్,పున్న వెంకటేశం,పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్ల శ్రీనివాసులు,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

## మర్యాద పూర్వకంగా కమిషనర్ ను కలిసిన మాజీ చైర్ పర్సన్

**హుజురాబాద్, తెలంగాణ కేసరి: ఫిబ్రవరి 01**
ఇటీవల బదిలీ పై వచ్చిన హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ను శనివారం మున్సిపల్ తాజా, మాజీ చైర్ పర్సన్ గందె రాధిక మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గందె రాధిక - శ్రీనివాస్ లు పట్టణ అభివృద్ధిలో సంక్షేమ పథకాలలో పారదర్శకంగా ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గందె శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కుమారస్వామి, గుంటి రాజయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## బూడిదను స్థానిక బ్రిక్స్ కంపెనీ లకు ఉచితంగా ఇవ్వాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కిన జెన్కో యాజమాన్యం!

### బిజెపి గణపురం మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు

**తెలంగాణ కేసరి జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 1.**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని గణపురం మండలం చెల్పూర్ గ్రామ పరిధిలో గల కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ జెన్కోలా 1100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగే క్రమం లొ బూడిద రెండు రకాలుగా వస్తుందని గణపురం మండల పార్టీ అధ్యక్షులు ఊర నవీన్ రావు అన్నారు.
ఫ్లై అష్ దీనిని సిమెంట్ బ్రిక్స్ , రెడీ మిక్సీ , సిమెంట్ తయారీకి వాడుతారు అని అన్నారు. పాండ్ యాష్ దీనిని మట్టి ఇటుక తయారీ లొ వాడుతారు జెన్కో ప్రారంబ దశలో స్థానిక నిరుద్యోగులను చెల్పూర్ ఉన్నత పాఠశాలలో లొ యాజమాన్యం సమావేశ పరిచి మీరు బ్రిక్స్ ప్లాంట్ లు, టిప్పర్, టాంకర్ లు కొనుక్కొని ఉపాధి పొందండి బూడిదను మీకు ఉచితంగా ఇస్తాం అని చెప్పడం జరిగింది అన్నారు. నమ్మ బలికి బూడిదను స్థానిక బ్రిక్స్ కంపెనీ లకు ఉచితంగా ఇవ్వాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధనను తుంగలో తొక్కి 2018 నుండి బూడిద టెండర్ లు పిలుస్తూ బూడిదనూ అమ్మి కాసులు సంపాదిస్తూ లోకల్ బ్రిక్స్, టిప్పర్, టాంకర్ యజమానుల పొట్టను కొడుతూ సామాన్య ప్రజల మీద ఒక్కో ఇటుకకి 5 రూపాయల భారం మోపుతుంది అని అన్నారు.ఇది ఇలా ఉండగా సంవత్సరం క్రితం అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత విధానం వలన కన్స్ట్రాక్షన్ మొత్తం పడి పోయి బూడిదను కొనే నాధుడు లేక గత 3 నెలల కాలం నుండీ ఫ్లై యాష్ ని పాండ్ లోకి తర్లించగా పాండ్ మొత్తం నిండు కుండలాగా మారి ఇప్పుడు వచ్చే వేసవి కాలం లొ పొల్యూషన్ గా తయారు కావడానికి సిద్ధముగా ఉంది అన్నారు. మరో పక్కన ఎన్ టి పి సి చుట్టూ పక్కల ఇటుక తయారీ యజమానులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ ను కలిసి వారి బాధను వెళ్లి బుచ్చుకోగా ఆయన ఆ శాఖ మంత్రి వర్యులతో మాట్లాడి స్థానిక ఇటుక బట్టి యజమానులందరికి ఉచితంగా బూడిదను ఇప్పియ్యడం జరిగింది అన్నారు.3 నెలల నుండీ బూడిద చెరువు పాలు అవుతున్న జెన్కోయాజమాన్యం కీ మాత్రం బూడిద నూ స్థానికులుకు ఉచితంగా బూడిదను ఇవ్వడానికి మనసు రావడం లేదు అని ఒక్క మెట్రిక్ టన్నుకు 309 రూపాయాలు ముక్కు పిండి వసూలు చేస్తుందిఇప్పటికైనా యాజమన్యం బూడిదను ఉచితంగా ఇచ్చి వాతావరణ కాలుష్యంని కాపాడుతూ స్థానికుల మీద భారం పడకుండా చూడాలి అని బీజేపీ పార్టీ పక్షాన ప్రభుత్వం ని మరియు జెన్కో యాజమాన్యం ని ఆయన కోరారు.



## అన్ని వర్గాలకు మేలు చేసే బడ్జెట్

**12 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు గొప్ప శుభవార్త**
**బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**




**కరీంనగర్ తెలంగాణ కేసరి ఫిబ్రవరి 01**
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ శనివారం రోజున ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని, వికసి త్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. రూ.12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు గొప్ప శుభవార్త లాంటిదని, ముఖ్యంగా వేతన జీవులకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఉపశమనం కలిగించే శుభవార్త చెప్పారన్నారు. కొత్తపన్నువిధానంలోవర్తింపచేయనున్నట్లు తెలిపారు. అలాగే క్యాన్సర్ వంటి ఇతర తీవ్రమైన వ్యాధులకు సంబంధించిన 36 రకాల మందులను ప్రాథమిక కష్టం డ్యూటీనుంచిమినహాయించడంతోపాటు ఆరు లైఫ్ సేవింగ్ మెడిసిన్స్ పై కష్టం డ్యూటీ ని ఐదు శాతానికి తగ్గించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం అందుకు అవసరమైన మందులు చౌకగా ఉంటాయని మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటన చేయడం సంతోషకరమైన విషయమన్నారు. మొత్తం మీద మందుల జాబితాలో 36 రకాల ప్రాణాలు రక్షించే మందులు ఉండడం హెల్త్ సెక్టార్ ప్రజలకు ఊరటనిచ్చే విషయమన్నారు. బడ్జెట్లో రైతుల శ్రేయస్సు అభివృద్ధి కోసం ప్రయోజనం కలిగే కేటాయింపులు జరిగాయన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పు ధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం, పండ్లు కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం , పీఎం దన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటు లభించేలా ఉన్నాయన్నారు. మొత్తం మీద బడ్జెట్ కేటాయింపులు అన్ని వర్గాలను సంతృప్తిపరిచే విధంగా ఉన్నాయని, అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ , ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేసుకున్నట్టు చెప్పారు.

## 2025 బడ్జెట్ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు గుడ్ న్యూస్ లాంటిది..

**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

**కరీంనగర్ తెలంగాణ కేసరి ఫిబ్రవరి 01**
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి.. ఆర్థికాభివృద్ధిని పెంచేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని , ఈ మేరకు 2025 బడ్జెట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ భారీగా నిధులను కేటాయించారని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ శ్రేయస్సు, వలసలను పరిష్కరించడానికి, అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ లో భారీగా నిధులను కేటాయించడం హర్షణీయమన్నారు. వ్యవసాయం, ఎం ఎస్ ఎం ఈ , ఎగుమతులు, పెట్టుబడులతోపాటు, ఆరు రంగాల్లో సమూల మార్పుల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం మంచి పరిణామన్నారు. వలసలు అరికట్టడంపై అలాగే ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాలకు రుణ సదుపాయాలను కల్పించడం సంతోషకరమన్నారు . ఘనంగా బడ్జెట్లో పేదలు, యువత, రైతులు, మహిళలకు పెద్దపీట వేశారన్నారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారుల కు కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు పన్ను సున్నా , వృద్ధులకు వడ్డీపై టీసీఎస్ ఊరట, 36 ఔషధాలకు బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగింపు, కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు లాంటి అనేక అంశాలు ప్రజలందరికీ ఊరట నిచ్చే విషయమన్నారు.



## రాష్ట్రపతి ముర్ము పై సోనియా , రాహుల్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎస్టి మోర్చా నిరసన

**కరీంనగర్ తెలంగాణ కేసరి ఫిబ్రవరి 01**



రాష్ట్రపతి ముర్ము పై కాంగ్రెస్ అధినేత, ప్రతిపక్ష నేత రాహుల్ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలపై కరీంనగర్ జిల్లా బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు కట్ట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోజున తెలంగాణ చౌక్ లో నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగాబిజెపి ఎస్టి మోర్చా నేతలు, ఇతర నాయకులు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి రాహుల్ గాంధీ , సోనియా గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్, ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, జిల్లా అధ్యక్షులు కట్టా రాజ్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్, సోనియా గాంధీ స్పందించిన తీరు సరికాదన్నారు. రాష్ట్రపతి ప్రసంగం 'వెరీ బోరింగ్. నో కామెంట్' అని రాహుల్ అంటే సోనియా గాంధీ 'పూర్ లేడీ. చదివీ చదివీ చివరకు అలసిపోయారని, అంత చదవాల్సింది కాదని విడ్డూరంగా , హేళనగా వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశంలోనే అత్యున్నతమైన రాజ్యాంగ పదవి రాష్ట్రపతి హోదాలో ముర్ము ఉన్నప్పటికీ అగౌరపరిచేలా , కించపరిచేలా రాహుల్ గాంధీ సోనియాగాంధీ వ్యాఖ్యలు చేయడంసిగ్గుచేటన్నారు.ఆదివాసీలను అవమానించడం కాంగ్రెస్‌కు అలవాటేనన్నారు. ఇప్పటికైనా రాహుల్ , సోనియా లు బుద్ధి మార్చుకొని తక్షణం రాష్ట్రపతికి క్షమాపణ చెప్పాలని, లేకపోతే ఈ విషయాన్ని ఇంతటితో విడిచిపెట్టమని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.. ఇట్టి నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు నాంపల్లి శ్రీనివాస్, కొడిత్యాల సురేష్, మామిడి చైతన్య, రమేష్, సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రీ దేవి, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు సుబ్బులు బిజిలి సారయ్య, అనిల్ , జిల్లా కార్యదర్శి మొగిలి శ్రీనివాస్ , నాయకులు రవి నాయక్ , లొకిని శ్రీనివాస్ కట్ట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 01 నుండి మార్చి 01 వరకు 1861 అమలులో ఉంటుంది

**మహబూబ్ నగర్ జిల్లా తెలంగాణ కేసరి ఫిబ్రవరి 01**

మహబూబ్ నగర్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 01 ఫిబ్రవరి 2025 నుండి 01 మార్చ్ 2025 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్., ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అగుదురని ఎస్పి గారు పేర్కొన్నారు.




## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ రమేష్ జన్మదిన వేడుకలు



**తెలంగాణ కేసరి, రామన్నపేట,ఫిబ్రవరి 01**
సీనియర్ జర్నలిస్ట్ శివరాత్రి రమేష్ జన్మదిన వేడుకలు రామన్నపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు.శనివారం స్థానిక సుభాష్ సెంటర్లో జర్నలిస్టులు,వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు రమేష్ కు శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మాజీ ఎంపిటిసి సాల్వేరు అశోక్,బందెల రాములు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమిరోద్దీన్,కోట సుధాకర్,ఇరిగేషన్ శాఖ రిటైర్డ్ ఈఈ బొడ్డు సురేందర్ రావు,జాడ సంతోష్, బూరుగు వెంకటేశం,అప్పం చెన్నకేశ్వర్, జినుకల శ్రీనివాస్,గోదాసు శివ నారాయణ,అజార్,గంగాపురం శంకర్,భాషమల్ల రాజు,శ్రీనివాస్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు స్కూటీ ఢీ

**తెలంగాణ కేసరి,రామన్నపేట,ఫిబ్రవరి 01**
అతివేగంగా ఆర్టీసీ బస్సు నడపడంతో ఎదురుగా వస్తున్న స్కూటీని ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన సంఘటన శనివారం మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాల సమీపంలో చోటు చేసుకుంది. బాధితుని అన్న పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం మన్యం శంకర్ రెడ్డి రోజు లాగానే ఐడియల్ ఫ్యాక్టరీలో డ్యూటీ చేయడానికి స్కూటీపై పొగ మంచు ఉండడంతో నెమ్మదిగా వెళ్తుండగా, ఎదురుగా అతివేగంగా ఆర్టీసీ బస్సు స్కూటీని ఢీ కొట్టింది. దీంతో మన్యం శంకర్ రెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్ లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. ఈ మేరకు అన్న సత్తిరెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.మల్లయ్య తెలిపారు.

## ప్రతి విద్యార్థి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి



**హుజురాబాద్, తెలంగాణ కేసరి: ఫిబ్రవరి 01**
ప్రతి విద్యార్థి తన భవిష్యత్తు కోసం లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని టాస్క్ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ డాక్టర్ కౌసల్య సింగ్ అన్నారు. శనివారం హుజురాబాద్ మండలంలోని సింగాపూర్ లో విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో సాఫ్ట్ స్కిల్స్ పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.వి.ఎన్ హనుమ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శనిగరపు రజిత, ప్లేస్ మెంట్ ఆఫీసర్ తాళ్ళపెల్లి అజయ్ కుమార్, టాస్క్ కో - ఆర్డినేటర్ బి. మహేష్, సీనియర్ అసిస్టెంట్ పోతిరెడ్డి హరీష్, బి. భాస్కర్, కోమల, తిరుపతి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గందె రాధిక - శ్రీనివాస్ దంపతులకు సన్మానం



**హుజురాబాద్, తెలంగాణ కేసరి: ఫిబ్రవరి 01**
ఇటీవల పదవి విరమణ పొందిన హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులకు శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. ఆర్యవైశ్య సంఘ భవనానికి తన వంతు కృషి చేశానని, తన ఎదుగుదలకు కారణమైన ఆర్యవైశ్యులకు అండగా ఉంటారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు సుద్దాల హరిశంకర్, కార్యదర్శి నూక శ్రీనివాస్, సురేష్, నాగరాజ్, శ్రావణ్ కుమార్, నార్ల అర్చన, ఈశ్వరయ్య, నార్ల రాజేందర్, క్యాస చక్రధర్, ప్రసాద్, క్యాస ఉపేందర్, పుల్లూరి శ్రీకాంత్, రఘువీర్, కుమారస్వామి, బల్లు పున్నం, తాటిపెల్లి రాజన్న, కేదారేశ్వర రాజన్న, హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## ముగిసిన మెకానికల్ వర్క్ షాప్

**హుజురాబాద్, తెలంగాణ కేసరి: ఫిబ్రవరి 03**
హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గత ఆరు రోజులుగా జరుగుతున్న మెకానికల్ ఇంజనీరింగ్ వర్క్ షాప్ శనివారంతో ముగిసింది. వర్క్ షాప్ ల వల్ల విద్యార్థులకు తమ విభాగంలోని కొత్త కొత్త విషయాలపై అవగాహన కలుగుతాయని, విద్యార్థులకు ఇలాంటి వర్క్ షాపులు ఎంతో ప్రయోజనం కలిగిస్తాయని కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ అన్నారు. ఈ వర్క్ షాపులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ్య, హైదరాబాద్ డిఆర్డిఎల్ శాస్త్రవేత్త డాక్టర్ పి. మస్తానయ్య, రిజిస్టర్ డాక్టర్ వి. రాజేశ్వర రావు, ప్రొఫెసర్ డీన్ డాక్టర్ ఎంవి సతీష్ కుమార్, ప్రొఫెసర్ డాక్టర్ జి. మల్లయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.



# మేము అనుభవించిన భూమిని ప్రభుత్వం స్వాదీనం చేసుకోండి

**తెలంగాణ కేసరి నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1**




నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రంలో గల సర్వే నంబర్ 23 లో మొత్తం భూమిలో సగం మన్నె దేవమ్మ తో పాటు ఆమె వారసులు కాస్తుదారులుగా 1967 కు పూర్వం నుండి వ్యవసాయం చేస్తూ అట్టి భూమిలో వ్యవసాయ బావిని త్రవ్వి అనుభవించారు. దీనికి సాక్ష్యం 1967 -68 కోడేరు గ్రామ పహణి లో రెవెన్యూ అదికారులు నమోదు చేసిన రికార్డు అద్దంలా ఉంది . కానీ ఆ భూమి నిరుపేద కుటుంబానికి చెందిన తాయమ్మ భర్త నారాయణ సాతాపురం నిరువంశానికి చెందిన దంపతుల పట్టా భూమి ఈ దంపతులకు సంతానం లేనందున వారి భూమికి ఎవ్వరు వారసులు లేనందున అలాగే మిగిలిపోయింది. ప్రస్తుతం ఆమె పేరున ఎంత భూమి ఉన్నా కూడా వారు మరణించినందున అట్టి భూమి ప్రభుత్వానికి చెందాలి అధికారులు ప్రభుత్వ స్వాదీనం చేసుకోవాలి. మన్నె దేవమ్మ వారసులమైన మేము నిజాయితీగా ప్రభుత్వానికి విన్నపం చేసేది ఒకటే తాయమ్మ భూమి ప్రక్కన మా స్వంత పట్టా భూములు కలవు. ఆ సందర్భంలో ఆమె భూమిని మేము మా పక్క పొలం వాళ్ళు చెరి సగం కాస్తు చేసుకున్నాం. కాల క్రమేణా తాయమ్మ భర్త నారాయణ చనిపోవడంతో ఆ భూములలో అలాగే కాస్తుదారులుగా ఉన్న మేము ఇప్పటికీ 70 సంవత్సరాలనుండి కాస్తుదారులుగానే మిగిలిపోయాం. మాతో పాటు సగం భూమిని కాస్తు చేసుకున్న మా పక్క పొలం వాళ్ళు మాత్రం వారి కుటుంబ సభ్యులు ఆ భూమిని ఇదే అదునుగా భావించి మొత్తం అక్రమంగా పట్టా చేసుకున్నారు. తాయమ్మ విక్రయించినట్లు ఎలాంటి ఆదారాలు దాఖలాలు లేవు. పట్టాదారు విక్రయించాలనుకుంటే ఇద్దరు కాస్తుదారులకు సమాచారం ఇచ్చి విక్రయిస్తారు. కాని ఒక్కరికే గోప్యంగా విక్రయిస్తే 70 సంవత్సరాలనుండి మన్నె దేవమ్మ వారసులు ఆ భూమిలో వ్యవసాయం చేస్తుంటే ఎవ్వరు ఒక్క రోజు కూడా అభ్యంతరం తెలపలేదు. అంటే వారు కొన్నది వాస్తవం కాదు అని దీన్ని బట్టి అర్థం చేసుకోవాలి. కొంతమంది రెవెన్యూ అధికారులు డబ్బులకు కక్కుర్తి పడి రికార్డును తారుమారు చేసి అధికారుల ఫోర్జరీ సంతకాలు చేసి ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయంలోని రికార్డుల్లో సర్వే నంబర్ 23 లో గల మొత్తం భూమిని నమోదు చేయించుకున్నారు. అక్రమంగా పట్టా అమలు చేసుకున్నారు కాబట్టి ఎక్కడ నిజాలు బయట పడతాయో అని కొన్ని సంవత్సరాల పహాణి లను మాయం చేశారు. తాయమ్మ పేరు మీద ఉన్న భూమిని మొత్తం మా ప్రక్క పొలం వారు వారి కుటుంబ సభ్యుల పేర్ల మీద దొంగ పట్టా అమలు చేశారు. ఈ విధంగా అక్రమంగా అక్రమ మార్గంలో ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఆ భూమిని ప్రభుత్వం స్వాదీనం చేసుకొని ప్రజా ప్రయోజనాలకు అట్టి భూమిని వినియోగించాలని మేము ప్రజలు కోరుకుంటున్నాం. మండల కేంద్రమైన కోడేరు లో ఆ భూమిని స్వాదీనం చేసుకొని తాయమ్మ పేరు మీద ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని మేము మాతో పాటు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నాం. ఇది అక్రమం కనుక మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా కలెక్టర్ స్పందించి ప్రత్యేక చొరవ చూపి సమగ్ర విచారణ జరిపి అట్టి భూమిని స్వాధీనం చేసుకొని ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టాలని ప్రజలు మేము కోరుకుంటున్నాం.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి**

**తెలంగాణ కేసరి మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి :01**






శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ. ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు.

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.

శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్నీ, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు.

ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ , జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 16 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 1658 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టం గా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, ఆర్.డి.ఓ కృష్ణవేణి, డి.పి.ఓ హరిప్రసాద్, సి.పి.ఓ సుబ్బారావు, హెచ్.సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలి.

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలు దగ్ధం..**

**తెలంగాణ కేసరి : వైరా నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 1**



కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన 2025-26 బడ్జెట్లో వ్యవసాయ రంగం లో ఎరువులు సబ్సిడీ 4 వేల కోట్ల రూపాయలు,ఫసల్ భీమా కు3 వేల కోట్ల రూపాయల కోత పడింది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శనివారం వైరా బస్టాండ్ సెంటర్లో తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయి అంటూ ప్రసంగం చేశారు కానీ దేశం లో మూడు, నాలుగు రాష్ట్రాల కు నిధులు కేటాయింపులు చేసి ఎక్కువ రాష్ట్రాలకు మొండి చేయి చూపిస్తూ అన్యాయం చేశారు అని అన్నారు, విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రం కు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు, వ్యవసాయ రంగం కు, ఉపాధి హామీ పథకం కు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు బొంతు సమత, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గుమ్మా నరసింహారావు, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివరావు, పారుపల్లి శ్రీనాధ్, సంక్రాంతి పురుషోత్తం, ఎస్ డి పాషా,వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, కామినేని రవి, అమరనేని కృష్ణ, సంక్రాంతి వినయ్ తదితరులు పాల్గొన్నారు

# మద్యతరగతి ప్రజలకు ఉద్యోగులకు బ్రహ్మాండమైన లాభం చేకూర్చిన కేంద్ర బడ్జెట్

**– బుసిరెడ్డిసుధాకర్ రెడ్డి**

**తెలంగాణ కేసరి నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 1**



వరుసగా ఎనిమిదవసారి ప్రవేశపెట్టిన 50.65 లక్షల రూపాయల కేంద్రబడ్జెట్ లో వ్యక్తిగత ఆదాయపుపన్ను మినహాయింపును ఎవ్వరూ ఊహించనంతగ 12 లక్షలకు పెంచడంతో నాగర్ కర్నూల్ జిల్లాకేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో స్వీట్స్ పంచుకొని సంబరం చేసుకున్నారు. ఈ సందర్భంగ విశ్రాంత ఉద్యోగుల నాగర్ కర్నూల్ హెడ్ క్వార్టర్ అధ్యక్షుడు బుసిరెడ్డిసుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 2024-25 ఆర్థికసంవత్సరానికి వ్యక్తిగత ఆదాయపుపన్ను మినహాయింపు పరిధి 7.50 లక్షలరూపాయలు ఉండగా ఈ 2025-25 ఆర్థిక సంవత్సరానికి 8 లేదా 8 లక్షలవరకు పెంచవచ్చని బావించాం. రానున్న బడ్జట్ సామాన్యులకు లాభదాయకంగ ఉండగలదనే సంకేతం ప్రధాని మోదీ వెలిబుచ్చడంతో ఈ పరిమితిని 10 లక్షలవరకు పెంచగలరమోనని ఆశపడ్డాం. కానీ అందరియొక్క అంచనాలకు అందనంత ఎత్తుకు ఆదాయపుపన్ను మినహాయింపు పరిమితిని 12 లక్షలరూపాయలకు పెంచడం వల్ల మద్యతరగతి ప్రజలకు, సాధారణ ఉద్యోగులకు బ్రహ్మాండమైన లబ్ధిచేకూరింది. ఇంతేగాక సీనియర్ సిటిజన్స్ పొదుపు బాండ్స్ పై వచ్చేవడ్డీ లక్ష రూపాయలవరకు జీరోటాక్స్, 6 లక్షల రూపాయల వరకు అద్దె మినహాయింపు సౌకర్యం కల్పించడం చాలచాల హర్షించదగ్గ పరిణామం. గతంలో ప్రతి బడ్జెట్ లో చివరకు ఎన్నికలవేళ కూడా టాక్స్ చెల్లింపుదారులను వేరువేరు దారులలో వెన్నువిరిచడంలో నేర్పరితనం చూపారు ఆర్థికమంత్రులు, ఈ విధంగ టాక్స్ చెల్లింపుదారులను పరిపరివిధాల సతాయించే వరవడిని ప్రస్తుత భారత ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ విడనాడినారు పన్ను చెల్లింపుదారులను గౌరవించడం మాత్రమేగాక ఆనందదాయకమైన వరాలతో బడ్జెట్ లో అభివృద్ధి ఫలాలను టాక్స్ చెల్లింపుదారులకు కూడా పంపిణీ చేసినతీరు అభినందించదగ్గ పరిణామమన్నారు. ఇదే ఒరవడి ఇట్లే కొనసాగితే మనతోపాటు అనేకవిధాల అవకాశాలు పొందుతున్న రైతులు, విద్యార్థులు,చిన్న, సూక్ష్మ , కుటీర పరిశ్రమలవారు చిన్న వీధివ్యాపారులు, మహిళలు,యువకులు, పారిశ్రామిక వేత్తలు, వైద్యం,రవాణా,ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్, అంతరిక్షం,రక్షణ,శాస్త్రసాంకేతిక రంగాల వారి సమ్మిళిత కృషివల్ల సాలీనా 6.3 నుండి 6.8 వృద్ధిరేటుతో 2047 నాటికి వికసిత సమృద్ధ సధృఢ సర్వతోముఖాభివృద్ధితో కూడిన భారతదేశం ఆవిష్కృతమౌతుందని విశ్వాసం వ్యక్తంచేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే దళితులకు న్యాయం

**దళిత బంధు నిధులు రాకుండా ఆపింది కౌశిక్ రెడ్డి**

**నిధుల విడుదలకు కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొన్నం కు ప్రత్యేక కృతజ్ఞతలు**

**త్వరలోనే జర్నలిస్టుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా వొడితల ప్రణవ్**

**హుజురాబాద్, తెలంగాణ కేసరి: ఫిబ్రవరి 01**




కాంగ్రెస్ ప్రభుత్వంలోనే బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, దళిత బంధు నిధుల విడుదల ద్వారా మరోసారి అది రుజువైందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... రెండేళ్లు ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి దళిత బంధు నిధులు విడుదల చేయడానికి ఎందుకు ప్రయత్నించలేదని ప్రశ్నించారు. దళితుల భావోద్వేగాలను రెచ్చగొట్టి దళితులతో దళిత బంధు రాజకీయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినట్టు దళిత బంధు నిధుల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా లబ్ధిదారులకే నిధులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ కు దగ్గర అని చెప్పుకొని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో లేదని, ప్రభుత్వ పథకాలపై కౌశిక్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మార్చి 31 వరకు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల కౌశిక్ రెడ్డి ఓర్వలేకపోతున్నాడని, తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్ లు పెట్టడం కాదని, ప్రజల వద్దకు వెళ్తే వారే కౌశిక్ రెడ్డి కి తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి....

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి పలువురు జర్నలిస్టులు ప్రణవ్ నివాసంలో కలవగా వారు తెలిపిన ప్రతి సమస్యను తెలుసుకున్న ప్రణవ్ వారి సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

# పాఠశాల తరగతి గదిలో చరవాణిలను వినియోగిస్తే చర్యలు తప్పవు

**– డీఈఓ రమేష్ కుమార్**

**తెలంగాణ కేసరి నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 1**



నాగర్ కర్నూల్ మండలంలోని గగ్గలపల్లి ప్రాథమిక పాఠశాల తరగతి గదిలో సెల్ఫోన్ మాట్లాడుతున్న ఇద్దరు ఉపాధ్యాయులపై డీఈఓ రమేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇద్దరు ఉపాధ్యాయుల సెల్ ఫోన్లను సీజ్ చేశారు. శనివారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి ప్రాథమిక పాఠశాలలో తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయకుండా సెల్ ఫోన్లను వినియోగిస్తున్న అంశాన్ని డీఈవో గుర్తించి, ఇద్దరు ఉపాధ్యాయులపై డిఈవో ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వారి చరవాణి లను సీజ్ చేశారు.

ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూతరగతి గదిలో సెల్ఫోన్లు వినియోగిస్తే విద్యాబోధనపై ప్రభావం చూపుతోందన్న అంశంపై రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు గతంలోని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని ఉపాధ్యాయులకు డిఇఓ ఈ సందర్భంగా గుర్తు చేశారు. తరగతి గదిలో సెల్ఫోన్లను వినియోగిస్తే విద్యాబోధనకు అంతరాయంతో పాటు విద్యార్థుల ఏకాగ్రత, బోధనాలపై ప్రభావం చూపుతోందన్న ఉపాధ్యాయులకు కనీస స్పృహ లేకపోవడమేంటని డిఈవో ప్రశ్నించి ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఇకనుంచి ఏ పాఠశాలలోనైనా తరగతి గదుల్లో ఉపాధ్యాయులు సెల్ఫోన్ మాట్లాడడం నిషేధం అని, సీసీఏ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీఈవో హెచ్చరించారు. ఉపాధ్యాయుల సెల్ఫోన్లను ప్రధానోపాధ్యాయుని కార్యాలయంలో ఉంచాలని, వివిధ అంశాలపై హాజరు తదితర అంశాలకు ఉపాధ్యాయులు తాము వినియోగించే సెల్ఫోన్లను కేవలం ప్రధానోపాధ్యాయుని కార్యాలయంలోనే వినియోగించుకోవాలని సూచించారు.

ఉపాధ్యాయులందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని డిఈఓ రమేష్ కుమార్ కోరారు.

అనంతరం పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలను ఉపాధ్యాయుల హాజరుపట్టికను డీఈవో పరిశీలించారు. అనంతరం తాడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల విద్యా బోధనను సమర్థవంతంగా అమలు చేస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు.

డీఈఓ వెంట మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, డిఇఓ కార్యాలయ సూపరింటెండెంట్ నాగేందర్ ఉన్నారు.

# జర్నలిస్టుల పోరాటానికి ఏఐఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు

**హుజురాబాద్, తెలంగాణ కేసరి: ఫిబ్రవరి 01**




ప్రజలకు, ప్రభుత్వానికి వారధి లాంటి జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారావు వెంకటేష్ అన్నారు. శనివారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ మా ఇల్లు మాకు కావాలని జర్నలిస్టులు చేస్తున్న నిరసన పోరాటాలకు ఏఐఎస్ఎఫ్ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అనుమతిని ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. గత ప్రభుత్వం 70 ఇండ్లకు పైగా నివేష స్థలాలు ఇవ్వగా జర్నలిస్టులు లక్షల రూపాయలు వెచ్చించి అప్పులు చేసి ఇల్లులు కట్టుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక స్థలాలు జర్నలిస్టులకు ఇస్తుందని, సమస్యలు పరిస్కరిస్తుందని ఆశతో ఎదురు చూస్తున్న వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం గమనార్హం అని అన్నారు. గతంలో ఇళ్ల స్థలాలు విషయంలో మనోవేదన చెంది ఇద్దరు జర్నలిస్టులు గుండెపోటుతో మరణించారని అన్నారు. నాలుగు రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికి ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇళ్ల సమస్యను పరిష్కరించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులను కలుపుకొని మరిన్ని పోరాటాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కేషబోయిన రాము, జిల్లా ఉపాధ్యక్షులు కనకం సాగర్, కోశాధికారి లద్దునూరి విష్ణు, జిల్లా నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.



## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

హుజురాబాద్, తెలంగాణ కేసరి: ఫిబ్రవరి 01

హుజురాబాద్ చేనేత సహకార సంఘంలో శనివారం శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సాంప్రదాయబద్ధంగా మార్కండేయ స్వామికి పూజలు చేసి తమను చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో

చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఎలిగేటి ఉపేందర్, పూజారి కుసుమ నాగరాజు, ఉపాధ్యక్షులు వేముల యాదగిరి, మేనేజర్ నక్క వైకుంఠం, రాజగోపాల్, గుండేటి దేవయ్య, సబ్బని రాజేందర్, సంగెం సత్యనారాయణ, కూరపాటి రామచంద్రం, నేత కార్మికులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

ధర్పల్లి : ఫిబ్రవరి 1 ( తెలంగాణ కేసరి )

మండలం లోని దుబ్బాక గ్రామానికి చెందిన బొల్లారం సాయిలు అనే 52 సంవత్సరాల వయసు గల వ్యక్తి ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో అక్కడికక్కడే మృతి చెందాడు. పంట పొలానికి కావలసిన యూరియా కొనుగోలు నిమిత్తం దుబ్బాక గ్రామం నుండి ధర్పల్లి గ్రామానికి బయలుదేరిన సాయిలు మార్గమధ్యంలో పసుపు కేంద్రం సమీపంలోని పంట పొలాల వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కొడుకు బొల్లారం సుధీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని,మృతదేహాన్ని పంచనామా నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగిందని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జే.రామకృష్ణ తెలిపారు.



## శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి!

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**తెలంగాణ కేసరి జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 1.**

శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.
శనివారం హైదరాబాద్ నుండి గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం ఎన్నికపై జిల్లా ఎన్నికల అధికారులు అండ్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. శాసనమండలి ఎన్నికలు సజావుగా, సక్రమంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఎన్నిక నిర్వహణకు ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. 24, 48, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక అందచేయాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్స్, గోడలపై రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని సూచించారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న పరిశీలన, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహారణకు గడువు ఉందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు వెల్లడి ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ ఉపాధ్యాయ ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలు, సిటీ ఛానళ్లలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మౌలిక వసతులు పరిశీలించాలని తెలిపారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగనున్న పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనల మేరకు జారీ చేయాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి మాస్టర్



ట్రైనర్లను నియమించాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్లు, రిసెప్షన్ కేంద్రాలకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని తెలిపారు. పోలింగ్ కు అవసరమైన జంబో బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రిసైడింగ్ అధికారితో పాటు ముగ్గురు పోలింగ్ అధికారులు ఉండేలా సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఓటు హక్కు వినియోగానికి.పోస్టల్ బ్యాలెట్ ద్వారా అవకాశం కల్పించాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్, ఎంసిసి, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీఎస్టి, వివిటి, ఎంసిఎంసి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓటర్లు వేయి కంటే తక్కువ ఉన్న చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్స్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని.ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి.ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్ లో స్వీకరించడం జరుగుతుందని, అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 7 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేశామని, 333 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పటిష్ట పర్యవేక్షణకు 20 మంది నోడల్అధికారులను నియమించినట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, ఇమాం పాల్గొన్నారు.

## ఇంటర్ వార్షిక పరీక్షల కోసం రంగారెడ్డి జిల్లా యంత్రాంగం అలర్ట్!

**తెలంగాణ కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1**
రంగారెడ్డి జిల్లా మార్చి 5వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.
శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో ఇంటర్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5వ తేదీ నుండి ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, డివిజన్ స్థాయిలో సంబంధిత అధికారులతో వాట్సప్ గ్రూప్ చేయాలన్నారు. ఆర్డీఓ కార్యాలయాలలో ఎగ్జామ్ సెల్ ను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా నిర్వహించాలన్నారు. జిల్లాలో 185 పరీక్షా కేంద్రాల ద్వారా 77,863 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 69,348 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 31 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు. పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద



ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి సిబ్బంది కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన మంచినీరు, ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, చేవెళ్ళ ఆర్డీఓ చంద్రకళ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, రాచకొండ, సైబరాబాద్ పోలీస్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, మెడికల్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ డి సి సి బ్యాంక్ ను రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలపాలి

**బ్యాంక్ అధ్యక్షులు కుంట రమేష్ రెడ్డి**

**తెలంగాణ కేసరి నిజామాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 01:**
ఎన్డీసీసీ బ్యాంకును రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని,ఎన్ డి సి సి బ్యాంకు వ్యాపార కార్యకలాపాలు 2024-25 ఆర్థిక సంవత్సరంలో 200 కోట్ల మార్కు చేరుకున్న శుభ సందర్భంగా బ్యాంకు అధ్యక్షులు కుంట రమేష్ రెడ్డి కేకు కోసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఈ లక్ష్యం చేరుకున్నందుకు గాను ప్రతీ ఉద్యోగికి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే మున్ముందు కాలము లో కూడా లక్ష్యము ను సిద్ధించుకుని చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేసి, మునుపటి లాగా రాష్ట్రములో ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని సూచించారు. బ్యాంకు బాగుంటే మనం బాగుంటామని, భవిష్యత్ బాగుంటుందని పునరుద్ఘటించారు.ఈ ఆర్థిక సంవత్సరం లో ఇప్పటివరకు 14 శాతము గా ఉన్న ఎన్ పి ఏ 10 శాతము నకు తగ్గించారని, ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు ఎన్ పి ఏ ఇంక గణనీయంగా తగ్గించాలని సూచించారు.తద్వారా మన బ్యాంకు యూపీఐ , మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ అర్హత



సాధిస్తామని తెలిపారు. శాఖాధికారులు ఒక్కొక్కరి తో ముఖాముఖి నిర్వహించి వారి శాఖ వివరములు తెలుసుకున్నారు.ఈ సమీక్షా సమావేశంలో ముఖ్య కార్యనిర్వహణాధికారి నాగభూషణం వందే, ఉన్నతాధికారులు, 63 శాఖల శాఖాధికారులు పాల్గొన్నారు.

## వాణిజ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**తెలంగాణ కేసరి మంచిర్యాల ఫిబ్రవరి 1**
జిల్లాలో రైతులు వ్యవసాయ సాగులో లబ్ధి పొందే విధంగా ప్రత్యామ్నాయ, వాణిజ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించి, ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన, ఉద్యానవన శాఖ అధికారి అనిత, జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్ లతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణా అధికారులు, పశువైద్య శాఖ అధికారులు, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని, ఈ నేపథ్యంలో జిల్లాలో చేపట్టవలసిన వ్యవసాయ పనులపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. సాధారణ పంటలు మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంటలు, మాల కూరగాయల సాగుపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. పాడి రైతులు పౌల్ట్రీ, గొర్రెల పెంపకం, చేపల పెంపకం పై దృష్టి సారించాలని తెలిపారు. అధిక ఆదాయాన్ని అందించే ఆయిల్ పామ్, పండ్ల పెంపకంపై ప్రభుత్వం ప్రత్యేక అవకాశాలు కల్పిస్తుందని, వ్యవసాయ అధికారులు ప్రభుత్వ పథకాలను రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో 3 వేల ఎకరాల ఆయిల్ పామ్ తోటల సాగు లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలలో రైతులు లబ్ధి కొరకు రాయితీ, కూలి ధరలు, ఆయిల్ ఫామ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ అంశాలపై వివరించారు. 5 ఎకరాల కంటే తక్కువ భూమి విస్తీర్ణం గల రైతులకు ప్రభుత్వ పథకాల ద్వారా లాభ పదేలా వివరించాలని, ప్రతి రోజు 5 నుండి 10 మంది రైతులకు లాభదాయక మార్గాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. పోడు భూములు, అటవీ భూములు, గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాల క్రింద వెదురు మొక్కలు నాటడం జరుగుతుందని, సెరికల్చర్, అడవి ప్రాంతాలలో వెదురు చెట్ల పెంపకంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాలానుగుణంగా పంటల సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆధార్ సీడింగ్, ఈ- కె.వై.సి. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతు సమస్యలను తెలుసుకోవాలని, పంటల సాగులో మెళకువలు, పంటలపై అడవి పందుల దాడి నియంత్రణ అంశాలపై రైతులతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వల్లపురంలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు నిధులు.



**తెలంగాణ కేసరి : వైరా నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 1**
వల్లా పురం గ్రామంలో నల్లమోతు నరసింహారావు ఇంటి నుండి తమ్మారపు రాధాకృష్ణ ఇంటి వరకు సిమెంటు రోడ్డు నిర్మాణానికి 3 లక్షల రూపాయల నిధులను లివైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వేపూరి వెంకట సాయి కి కేటాయించగా ఈరోజు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వెంకట సాయి మాట్లాడుతూ ఎమ్మెల్యే కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వేమూరి పుల్లారావు మన్నెం హనుమంత రావు వేల్పుల రామారావు తుమ్మల సత్యం తుమ్మల రాణా ప్రతాప్, వేపూరి రామారావు,వడ్డెపూడి రామస్వామి, గొర్రె ముచ్చు యాకోబు,బుర్రి ఇశ్రాయేలు చింతమాల సుమన్,కొమ్మినేని రమేష్, కొమ్మినేని నాగరాజు తమ్మారపు లక్ష్మణ్ పాటి పుల్లారావు, గుమ్మ నాగయ్య, గుమ్మ కృష్ణ తమ్మారపు ముత్తయ్య,ఎర్రగాని వీరయ్య, నల్లమోతు నరసింహారావు, చట్టు హనుమంతరావు,వడ్డేపూడి వజ్రాజు, ఎర్రగాని అర్జున్, మలమంటి లక్ష్మణ్, వేల్పుల నారాయణ,కొమ్మినేని తులి సమ్మ,వేపూరి పద్మావతి, చట్టు నరసమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## పాత అలైన్మెంట్ ప్రకారమే జాతీయ రహదారి నిర్మాణం చేపట్టాలి

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాసులు డిమాండ్**

**తెలంగాణ కేసరి నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1**
పాత అలైన్మెంట్ ప్రకారమే జాతీయ రహదారి నిర్మాణాన్ని చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నుండి నంద్యాల వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా తాడూరు మండల కేంద్రంలో ఏదైతే పాత అలైన్మెంట్ ఉందో దాని గుండా కాకుండా పెద్ద రైతులు భూస్వాముల పొలాల గుండా వెళ్లకుండా సర్వే నెంబర్ 165 /కె దళితుల భూముల్లో నుండి రహదారి వెళ్లేందుకు సర్వే చేస్తున్న సందర్భంగా తాడూరు గ్రామానికి చెందిన మంచాల శేఖర్ పురుగుమందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకున్నారని చింత కురుమూర్తి ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం ప్రయత్నం చేయటం అధికారులు పెత్తందారులు ఎంత ఒత్తిడి చేస్తున్నారో అర్థమవుతుందని తమ భూముల్లో నుండి జాతీయ రహదారి నిర్మాణం చేపడితే ప్రాణాలు సైతం వదులుకుంటాము కానీ భూములు వదలమని చెప్పడం సరికాదని పేదల దళితుల భూముల్లో చిన్న సన్నగా రైతుల భూముల్లో జాతీయ రహదారి నిర్మాణం చేయడం దుర్మార్గమని పాత అలైన్మెంట్ ఏదైతే ఉందో దాని ప్రకారం రహదారి నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని ఎడల రైతాంగాన్ని సమీకరించి తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు



## దేశ గతి మార్చే విప్లవాత్మక బడ్జెట్

### మధ్య తరగతి, రైతులకు బీజేపీ వరం

**తెలంగాణ కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1**
ఆదిభట్ల: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ, పేదలు, మధ్య తరగతి, రైతులు, యువత, చిన్న వ్యాపారులకు అభివృద్ధి మార్గాన్ని అందించనుంది. బడ్జెట్లో ప్రకటించిన రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు నిర్ణయం మధ్య తరగతి ఉద్యోగులు, వ్యాపారులకు అద్భుతమైన ఉపశమనం కలిగించనుంది.
మధ్య తరగతి, ఉద్యోగులకు వరం బడ్జెట్ ప్రకారం, రూ.12 లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపు ఇవ్వడం దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఉద్యోగులకు ఉపశమనం కలిగించనుంది. తెలంగాణలోనే 50 లక్షల మంది వరకు ఈ ప్రయోజనాన్ని పొందే అవకాశం ఉంది. దీని వల్ల ప్రతి ఉద్యోగికి సగటున రూ.80 వేల వరకు ఆదా అవుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రైతులకు భారీ మద్దతు కేంద్ర ప్రభుత్వం 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలోని 50 లక్షల మంది రైతులు రూ.5 లక్షల వరకు బ్యాంకు రుణం పొందే వీలుంది. ప్రైవేట్ దళారులపై ఆధారపడకుండా రైతులకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీ రుణాలు అందించేందుకు ఈ కిసాన్ క్రెడిట్ కార్డులు మేలుచేస్తాయని అధికారులు చెబుతున్నారు. పత్తి, పప్పు రైతులకు గట్టి పట్టం తెలంగాణలో పత్తి, పప్పు దినుసుల ఉత్పత్తి పెంచేలా ధన ధాన్య క్రుషి యోజన పథకాన్ని కేంద్రం ప్రవేశపెట్టింది. పప్పు దినుసుల కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయడంతో పాటు, జాతీయ పత్తి కమిషన్ స్థాపన నిర్ణయం తెలంగాణ రైతులకు గట్టి మద్దతుగా నిలుస్తుంది. ఎం.ఎస్.ఎం.ఈ, స్టార్టప్‌లకు కొత్త దారి ఉపాధి అవకాశాలను పెంచేందుకు ఎం ఎస్ ఎం ఈ రుణ పరిమితి రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచినట్లు కేంద్రం ప్రకటించింది. స్టార్టప్‌లకు మరింత మద్దతుగా రూ.20 కోట్ల వరకు రుణాలు మంజూరు చేయనున్నట్లు బడ్జెట్ స్పష్టం చేసింది. వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఇది గొప్ప అవకాశం.విద్యుత్, ఆరోగ్య రంగాల్లో మెరుగుదల కేంద్ర బడ్జెట్‌లో చౌక ధరలకు విద్యుత్ అందించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించినట్లు పేర్కొంది. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు కేన్సర్, ఇతర ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీ తగ్గించడం ద్వారా చికిత్స ఖర్చు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. భవిష్యత్తు భారత్ - ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిగా ఎదుగుదల 2027 నాటికి భారతదేశాన్ని అమెరికా, చైనా తరువాత మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో బడ్జెట్ రూపొందించామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సమగ్ర అభివృద్ధిని నిర్ధారించేందుకు ప్రతిఒక్కరూ కేంద్ర ప్రభుత్వ ప్రయోజనాలను వినియోగించుకోవాలి అని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఈ బడ్జెట్ దేశంలోని 90 శాతం మంది పేద, మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా రూపొందించబడింది. ఇది దేశ ఆర్థిక భవిష్యత్తును మార్చబోయే చారిత్రక బడ్జెట్ అని బీజేపీ మాజీ అధ్యక్షులు శిగ వీరస్వామి గౌడ్ పేర్కొన్నారు.



## కేంద్ర బడ్జెట్ అంకెల గారడి లాగా ఉంది.

**తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలను ఇస్తే రాష్ట్రానికి మొండి చేయి చూపిన కేంద్ర బడ్జెట్**
**దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్**

**తెలంగాణ కేసరి అక్బర్ పేట భూంపల్లిఫిబ్రవరి 1,**
కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ లాగా ఉందని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. శనివారం నాడు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలను గెలిపిస్తే రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో మొండి చేయి చూపడం దారుణమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్న, తెలంగాణ ప్రజలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి మొదటి నుండి వివక్ష చూపుతుంది అనడానికి ఈ బడ్జెట్ నిదర్శనమని తెలిపారు. తెలంగాణకు అన్ని రంగాలలో కేంద్ర బడ్జెట్ అన్యాయం చేసిందన్నారు. బడ్జెట్ రైలుకు అనేక ఇంజన్లు ఉన్నాయని దీంతో అది కాస్త పట్టాలు తప్పిందని అన్నారు. దేశంలో ద్రవ్యోల్బణం పేదరికం నిరుద్యోగం వంటి తీవ్రమైన సమస్యలు ఉండటంతో పాటు రోడ్లు నీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. నిరుద్యోగులు మహిళలు ఇలా అన్ని రంగాల వారికి మరోసారి కేంద్ర బిజెపి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. కేవలం బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రానికి బడ్జెట్లో పెద్దపీట వేయడం కచ్చితంగా రాజకీయ ప్రయోజనాల కోసమేనని అన్నారు. సిద్దిపేట జిల్లాలో రైలు రోడ్లు నిర్మాణానికి ఉపాధి రంగాల ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ప్రజలను మోసం చేసిందని అన్నారు. దేశంలో అధిక జనాభా కలిగి ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడితే తమ జీవితాల్లో వెలుగులు నింపుతాయి అను కుంటే బిజెపి ప్రభుత్వం ప్రజలను మళ్లీ చీకటి లోకి నెట్టేలా బడ్జెట్ ఉందని అన్నారు. ఎన్నడూ లేనిది వ్యవసాయ రంగాలపై రైతులపై కేంద్ర ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తున్న దని అన్నారు. ఈ బడ్జెట్ సంపన్నులకు కొమ్ము కాసే లా ఉందని అన్నారు.



## ఉప్పల్ భారత యువజన సంఘంలో ఎలాంటి అవినీతి జరగలేదు

### అపోహలు ఉంటే ఉప్పల్ గ్రామ పెద్దల సమక్షంలో ప్రతి పైసాకు లెక్కలు చూపిస్తాం

**ఉప్పల్, ఫిబ్రవరి 1 తెలంగాణ కేసరి**
ఉప్పల్ భారత యువజన సంఘంలో ఎలాంటి అవినీతి జరగలేదని, కొందరు అపోహలు సృష్టిస్తున్నారని,అపోహలు ఉంటే ఉప్పల్ గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించే జనరల్ బాడీ సమావేశంలో ప్రతి పైసాకు లెక్కలు చూపిస్తామని గ్రామ పెద్దలు మేకల శివారెడ్డి, దుబ్బ నరసింహారెడ్డి, భారత యువజన సంఘం ఇన్చార్జీ అధ్యక్షులు బజార్ అర్జున్ గౌడ్ తెలిపారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉప్పల్ భారత యూత్ క్లబ్ ఏ ఒక్కరికో సంబంధించింది కాదని, ఉప్పల్ గ్రామ ప్రజలందరిదని తెలిపారు. భారత్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. భారత యూత్ క్లబ్లో డబ్బులు లేనప్పుడు ఎవరు క్లబ్బును పట్టించుకోలేదని, రోడ్డు వైండింగ్లో క్లబ్బుకు డబ్బులు రాగానే, క్లబ్బులో అవినీతి జరుగుతుందని అపోహల సృష్టిస్తున్నారని అన్నారు. త్వరలో జరిగే గ్రామ పెద్దల జనరల్ బాడీ సమావేశంలో ప్రతి పైసాకు లెక్క చూపిస్తామని, అవినీతి జరిగిందని నిరూపిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత యువజన సంఘం ప్రధాన కార్యదర్శి లింగాల ఐలేష్, కోశాధికారి శ్రావణ్ ముదిరాజ్, సంఘం పెద్దలు బజార్ మురళీకృష్ణ గౌడ్, బింగి భరత్, రంగ భాస్కర్, సంతోష్, సాగర్, మనోజ్, శివ, రాకేష్, భాను, నవీన్, మనీష్, హరికృష్ణ, నవీన్, సాయి దీపక్ తదితరులు పాల్గొన్నారు.



## వైరాలో స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి........



తెలంగాణ కేసరి : వైరా నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 1

వైరా పోలీస్ స్టేషన్ వద్ద ప్రధాన రహదారి పక్కన ప్రైవేట్ స్కూలు బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు మృతుడు వైరా మండలం దాసాపురం గ్రామానికి చెందిన మోదుగు రవి (40)గా పోలీసులు గుర్తించారు పోలీస్ స్టేషన్ వద్ద ప్రధాన రహదారి పక్కన ఖాళీ స్థలంలో ప్రైవేటు స్కూల్ బస్సు నిలిపి ఉంచారు వైరా మండలం దాసాపురం గ్రామానికి చెందిన మోదుగు రవి అనే వ్యక్తి స్కూలు బస్సు పక్కన నిద్రిస్తుండగా బస్సు డ్రైవరు నిద్రిస్తున్న వ్యక్తిని గుర్తించకుండా బస్సును నడపటంతో వెనక టైర్లు క్రింద పడిపోయి మృతి చెందాడు ప్రమాద సంఘటన గురించి తెలుసుకున్న పోలీసులు ప్రమాద సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు మృతదేహానికి పంచినామా చేసి పోస్టుమార్టం కి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## ఢిల్లీ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

### ఢిల్లీ సీమ పురి ఎలక్షన్ ఆబ్జర్వర్ : తిప్పర్తి శ్రీధర్

తెలంగాణ కేసరి మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి :01



ఢిల్లీ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సీమాపూరి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి రాజేష్ తిలోతీయ విజయాన్ని కాంక్షిస్తూ తెలంగాణ ఎస్సీ విభాగం ఆద్వర్యంలో కాంగ్రెస్ ప్రచారాన్ని ప్రారంభించారు. నియోజకవర్గం పరిధిలో వ్యాపార వాణిజ్య సముదాయాలతో పాటు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి రాజేష్ తిలోతీయ చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,సీమపూరి ఎన్నికల అబ్జర్వర్ తిప్పర్తి శ్రీధర్ మాట్లాడుతూ. ఢిల్లీలో సిమపురి ప్రాంతంలో ఈ సారి మార్పు రాబోతుందని వ్యాఖ్యానించారు. అలాగే పదేళ్ల ఆమ్ ఆద్మి పార్టీ పాలనతో ,పార్టీ నాయకుల అవినీతితో ప్రజలు విసిగి వేసారి పోయారని అన్నారు. ప్రజలు మార్పు కోసం ఎదురుచూస్తున్నారని, అది కాంగ్రెస్ తోనే సాధ్యమని రాహుల్ గాంధీ పాదయాత్ర ఢిల్లీ ఎన్నికల్లో ప్రభావం చూపబోతుందని అన్నారు దేశంలో మార్పు చోటు చేసుకుంటుందన్నారు ఇందులో భాగంగానే ఇటీవల కర్ణాటక, తెలంగాణలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమన్నారు. సీమపూరి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి రాజేష్ తిలోతీయ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ విభాగం నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వృద్ధుని శవం లభ్యం

తెలంగాణ కేసరి నిజామాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 01:



గుర్తు తెలియని వృద్ధుడు, వయసు అందజా 65-70 సం లు గలవాడు గుర్తు తెలియని కారణాల వల్ల జీవితంపై విరక్తి చెంది, తేది 31 రోజున రాత్రి 09.30 గంటల ప్రాంతంలో, కే ఏం నంబర్ : 475/3-4, డిచ్ పల్లి - ఇందల్వాయి రైల్వే స్టేషన్ మధ్య, రైలు నెం: 77650 యుపి డెమో నకు అడ్డుగా వెళ్ళగా, రైలు డీ కొట్టగా అక్కడికక్కడే మరణించినాడని,మృతుడిని గుర్తించుటకు మృతుని వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదని, కావున మృతుడిని గుర్తించినచో 8712658591 లో సమాచారం ఇవ్వగలరని ఎస్సై సాయరెడ్డి తెలిపారు.

# శాసనమండలి ఎన్నికలు

## సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

తెలంగాణ కేసరి జిల్లా ప్రతినిధి సిద్దిపేట ఫిబ్రవరి 1

శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.

కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హెూల్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు.

ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్




సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డిఓలు సధానందం, చంద్రకళ, రామ్మూర్తి పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం

### అందించిన కెహెచ్ఆర్ ఫౌండేషన్



తెలంగాణ కేసరి ఆత్మకూరు యం ఫిబ్రవరి 1 యాదాద్రి

కూరెళ్ళ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన భాష బోయిన నరసమ్మ మరణించడం జరిగింది వారి కుటుంబానికి కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో కూరెళ్ల తాజా మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్ జిల్లా నాయకులు ఉప్పల నరసింహ కూరెల్ల రమేష్ మండల విభజన విభాగం కార్యదర్శి నిమ్మనగోటి గణేష్ గ్రామ ప్రధాన కార్యదర్శి గడ్డం సురేష్ విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరేళ్ల మణికుమార్ సాంస్కృతి కార్యక్రమం మండల కార్యదర్శి ఎల్లంకి స్వామి మాజీ ఉపసర్పంచ్ కొమ్ము నరేష్ మండల నాయకులు భాష బోయిన యాద మల్లయ్య ఐలయ్య గ్రామ నాయకులు భాష బోయిన శంకరయ్య కన్నెబోయిన శంకరయ్య హనుమంతుల కుమార్ రమేష్ నిమ్మల రవి ఉప్పల మహేష్ బెజ్జంకి బ్రహ్మాచారి భాష బోయిన చంద్రయ్య జన్నయ్య యాదగిరి ఐలయ్య మత్స్యగిరి బోయిని మచ్చ గిరి భాష పోయినా ఎల్లయ్య ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



తెలంగాణ కేసరి జిల్లా ప్రతినిధి సిద్దిపేట ఫిబ్రవరి 1

శనివారం సమీకృత జిల్లా కార్యలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హల్ లో కరీంనగర్-అదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ, ఉపాధ్యాయ నియోజకవర్గ వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎలక్షన్ సంబంధిత ప్రక్రియలో భాగంగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమిద్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కరీంనగర్-అదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ, ఉపాధ్యాయ నియోజకవర్గ వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎలక్షన్ నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసింది కావునా ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున వివిద రాజకీయ పార్టీలు ఈసిఐ సూచించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎలక్షన్ లాగానే ఈ ఎమ్మెల్సీ ఎలక్షన్లు ఉంటాయనే అభిప్రాయాన్ని తుడిచిపెట్టి ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రక్రియ భిన్నమైన పద్దతీలో ఉంటుంది కావున మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చెయ్యడం, వివిధ ఫంక్షన్ల పేరుతో పార్టీల మీటింగ్ పెట్టడం, ఓటర్లను దూరాభారం కోరకు పోలింగ్ స్టేషన్ వరకు తీసుకురావడం పట్టభద్రుల, ఉపాధ్యాయుల కోసం పాఠశాలల్లో ప్రచారం చేయడం వంటివి జరగకుండా చూసుకోవాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. అలాగే ఓటు అప్లయ్ చేసుకున్న ప్రతి ఓక్కరి వివరాలను ఆయా స్థాయుల్లో వెరిపై చేశాకే పైనల్ లిస్ట్ వస్తుందని తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు అధికారులకు ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రక్రియ విజయవంతం చేసేందుకు మీ వంతు సహకారం అందించాలని తెలిపారు.ఈ సమావేశం లో కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ప్రభాస్, బిజెపి పార్టీ ప్రతినిధి వీభుషన్ రెడ్డి, ఎంఐఎం పార్టీ ప్రతినిధి ఎండి. మునిద్ తదితరులు పాల్గొన్నారు.

## పిఓపి వర్కర్స్ యూనియన్ ఆర్థిక సహాయం



తెలంగాణ కేసరి మెట్ పల్లి ఫిబ్రవరి01:

మెట్ పల్లి డివిజన్ పెయింటర్స్ అండ్ పిఓపి వర్కర్స్ యూనియన్ సభ్యుడు శ్రీరామ్ సాగర్ అనారోగ్యంతో చనిపోవడంతో సంఘం సభ్యుడైనందు వలన సంఘం తరపున ఆయన భార్యకు పదిహేను వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఏశమేని గణేష్ , ఉపాధ్యక్షులు జనగాం రమేష్ , బిజనపెల్లి మనోహర్, ప్రధాన కార్యదర్శి చౌదరి శివ, కోశాధికారి మాతంగి శ్రావణ్, సహాయ కార్యదర్శి కాత వినయ్ , డప్పు శ్రీను, రైటర్ అంకమల్ల మహేష్, మొండెద్దుల అనిల్, మారంపల్లి రాజశేఖర్, ఎరుబోతుల రాజు, కాతా వినయ్, భజరంగ్ తాడస్, నక్క అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా

### : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజయవంతమైన పద్మశాలి కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం

ఉప్పల్, ఫిబ్రవరి 1 తెలంగాణ కేసరి

ఉప్పల్, చిల్కానగర్, బీరప్ప గడ్డ ప్రాంతాల పద్మశాలి కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం ఉప్పల్ లోని కొమ్మిడి కృష్ణారెడ్డి గార్డెన్స్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. సమ్మేళనంలో చేనేత మొగ్గాన్ని ప్రదర్శించడంతో అందరూ ఆసక్తిగా చూశారు. ఉప్పల్ ప్రాంతంలో మొట్ట మొదటిసారిగా 2500 మంది పద్మశాలి కుటుంబ సభ్యులతో నిర్వహించబడినటువంటి ఈ సమ్మేళనం కనీ విని ఎరుగని రీతిలో ఉప్పెనలా, జనసంద్రంలా పద్మశాలి సమాజం హాజరయ్యారు. ఈ మహా సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ఉప్పల్ ప్రాంతంలో 2000 మంది తో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం గొప్ప విషయమని అందుకు నిర్వాహకులను అభినందించారు. రాబోయే ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా పద్మశాలి సమాజ ఉంటుందని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో పద్మశాలి కుటుంబాలకు ప్రత్యేకంగా వైకుంఠధామం కోసం స్థలం కేటాయింపు చేయవలసిందిగా చేసిన అభ్యర్థన మేరకు తాను ముందుండి కృషి చేస్తానని స్థల సేకరణకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ అందచేశారు. ఈ కార్యక్రమానికి హాజర్కైన ఉప్పల్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రబాకర్ మాట్లాడుతూ పద్మశాలీలందరూ అన్ని రంగాలలో ముందుండాలని తెలుపారు, రామంతాపూర్ వంటి ప్రాంతాలలో పద్మశాలీలందరూ ముందుండి ప్రత్యేక స్మశాన వాటిక, సామాజిక భవనాలను నిర్మించుకున్నారు, ఉప్పల్ ప్రాంతంలో కూడా పద్మశాలి సమాజం ముందుండి ప్రత్యేక వైకుంఠ ధామం, సామాజిక భవనాలను నిర్మించుకోవాలని తెలిపారు. అందుకు స్థల సేకరణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన జాతీయ అవార్డు గ్రహీత, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ తాను నిరుపేద నేత కార్మికుల కుటుంబం నుంచి వచ్చినట్లు తెలియజేశారు. ద్రౌపదికి వస్త్రాలు అందించింది శ్రీకృష్ణుడు భగవానుడైతే, సమాజం మొత్తానికి వస్త్రాన్ని అందించిన నేతన్నలు కూడా భగవంతుని స్వరూపులని తెలియజేశారు. చట్టసభల్లో కూడా చేనేత సమాజం ప్రజా ప్రతినిధులుగా రాణించాలని తెలియజేశారు. పోరాటాల్లో కూడా పద్మశాలి సమాజం ముందుండాలని తెలియజేశారు. ఉప్పల్ ప్రాంతంలో ఇంత మంది పద్మశాలి కుల బంధువులను చూడడం మొట్టమొదటిసారి అని ఈ సందర్భంగా నిర్వాహకులను మనస్ఫూర్తిగా అభినందించారు. రాబోయే ఎన్నికల్లో మన ఐక్యతను ప్రదర్శించి ఎన్నికల్లో మన అభ్యర్థులను గెలిపించుకోవాలని తద్వారా మాత్రమే రాజ్యాధికారం సిద్ధిస్తుందని తెలియజేశారు. ఇంత పెద్ద కార్యక్రమానికి రూపకల్పన చేసి విజయవంతం చేసిన నిర్వాహకులు బీరప్ప గడ్డ పద్మశాలి సంఘం, చిల్కానగర్ పద్మశాలి సంఘ నాయకులకు అభినందనలు తెలిపారు. గతనెల రోజులుగా ఈ కార్యక్రమ విజయవంతం కోసం కృషిచేసిన సమన్వయకర్తలు సామల నాగరాజు, పెండెం నాగార్జున, సామల కృష్ణ, సకినాల ప్రసాద్, ఎన్నం రాజేందర్, బెజగం శ్రీనివాస్ ,దేవసాని బాలచందర్, రాచకొండ శివ కుమార్ తదితరులను అభినందించారు. ఈ సందర్భంగా హాజరైన అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి మాట్లాడుతూ పద్మశాలి సమాజం ఐక్యంగా ముందుకెళ్లాలని రాబోయే ఎన్నికల్లో మన పద్మశాలి కార్యకర్తల ను గెలిపించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా హాజరైన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర



అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పద్మశాలి కులస్తులను కనీసం 500 మందికి తగ్గకుండా ఎన్నికల్లో నిలబెట్టి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు, ఈ ఐక్యత రేపు మన అభివృద్ధికి నాంది అని తెలియజేశారు. ఈ సమావేశానికి చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజు, నాచారం కార్పొరేటర్ సాయి జన్ శేఖర్ హాజరై సందేశమిచ్చారు. చిలుకానగర్, బీరప్ప గడ్డ పద్మశాలీ సంఘాల అధ్యక్షులు సకినాల ప్రసాద్, సామల కృష్ణ ల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాన్ని సామల నాగరాజు, పెండెం నాగార్జున, రాచకొండ శివ కుమార్, పాము రాజేష్ లు సమన్వయ కర్తలుగా నిర్వహించారు. రాబోయే కాలంలో ఇదే ఐక్యతను ప్రదర్శించి అనుకున్నటువంటి లక్ష్యాలు చేరుకోవాలని కోరారు. మొదట సమావేశ ప్రారంభంలో ఈ సమావేశ రూపకల్పనకు, పద్మశాలి ఐక్యత ప్రదర్శించుటకు, ఉప్పల్ ప్రాంతంలో పద్మశాలీల ప్రత్యేక వైకుంఠధామం, మరియు సామాజిక భవనాల నిర్మాణం వంటి తక్షణ అవసరాలు సాధించుట వంటి అంశాలపై సమన్వయకర్తలు సామల నాగరాజు, పెండెం నాగార్జున లు మాట్లాడారు.

తెలంగాణ కేసరి
తెలుగు దిన పత్రిక
ఆదివారం 02 ఫిబ్రవరి 2025

## వరి పంటపై గడ్డి మందు చల్లి నాశనం చేశారు

### – పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు..



తెలంగాణ కేసరి, ఆర్మూర్, ఫిబ్రవరి 1:
ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మిర్ధాపల్లి గ్రామంలో ఒక ఎకరం వ్యవసాయ భూమిలో పండిస్తున్న వరి పంటపై గడ్డి మందు చల్లి నాశనం చేసినట్టు బాధితురాలు నామాల ప్రమీల చెప్పారు. ఆర్మూర్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన నామాల ప్రమీలకు పక్క గ్రామమైన మిర్ధాపల్లిలో సర్వేనెంబర్ 123/24/1లో ఒక ఎకరం వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిలో పంట సాగు చేసుకుంటూ జీవిస్తున్నట్లు తెలిపారు. యాసంగిలో వరి పంట పండిస్తుండగా మిర్ధాపల్లికి చెందిన సౌడ పెద్ద గంగారాం, ఆయన కుమారుడు సౌడ రాజేశ్వర్ పంటపై గడ్డి మందు చల్లారని చెప్పారు. శనివారం ఉదయం పంటకు నీరు పెట్టడానికి వెళ్లి చూడగా గడ్డి మందు చల్లడం వలన వరి పంట మాడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీరిద్దరూ గత ఐదేళ్ల నుంచి తాము పండిస్తున్న పంటను ధ్వంసం చేయడం లేదా గడ్డి మందు చల్లి నాశనం చేస్తున్నారని వివరించారు. తమకు నష్టం కలిగిస్తున్న ఇద్దరిపై చర్యలు తీసుకోవాలని వారు సిఐ సత్యనారాయణ గౌడ్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా నరసింహుని ఆలయ వార్షికోత్సవం



ధర్పల్లి : ఫిబ్రవరి 1 ( తెలంగాణ కేసరి )
మండలకేంద్రంలోని మున్నూరు కాపు గురిజల సట్టం వారి ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహుని ఆలయ మూడవ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.మూడవ వార్షికోత్స వం



సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది,పచ్చని పందిరి వేసి,మేళా తాళాలు మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారికి ప్రత్యేక పూజలు,యజ్ఞం,కళ్యాణ వేడుకలను పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం స్వామి వారి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మూడు సంవత్సరాల క్రితం వేద పండితులు జగన్ ఆధ్వర్యంలో పాత విగ్రహాల స్థానంలో నూతనంగా స్వామి వారి విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగిందని, ప్రతీ సంవత్సరం వార్షికోత్సవ వేడుకలను గురిజల సట్టం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో గురిజల సట్టం సభ్యులు కర్క గంగారెడ్డి,అశోక్,లింబాద్రి,రవి,సంతోష్,ఎర్రన్న,కే.గంగాధర్,గంగాధర్,పెద్ద గంగాధర్,బెల్దారి గంగారాం,గురిజల సట్టం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ సిద్ధం: బండి రమేష్



తెలంగాణ కేసరి కూకట్ పల్లి ఫిబ్రవరి 01
తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుండో సానుకూలంగా ఉందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ అన్నారు. శనివారం మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్డులో మాదిగ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈనెల 7వ తేదీన జరగనున్న మండే మాదిగల గుండెచప్పుడు, లక్ష డబ్బులు కోటి గొంతుకలు కార్యక్రమానికి నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం వర్గీకరణను నిర్వహించేందుకు కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు. ఈ వచ్చే శుక్రవారం నిర్వహించనున్న ఈ సమావేశాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి ,తూము వేణు, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, రఘు, తూము సంతోష్ , చున్నుపాష, శివ చౌదరి, అశోక్ ,నయీమ్, మోసిన్, సచిన్ ,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని బీ పి ఎడ్ పరీక్షల ఫీజు నోటిఫికేషన్ విడుదల

తెలంగాణ కేసరి నిజామాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 01:
తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని 2024–25 విద్యా సంవత్సరం బి.పి.ఎడ్ ఒకటవ,మూడవ సెమిస్టర్ రెగ్యులర్ విద్యార్థులుకు పరీక్ష ఫీ 06 వరకు చెల్లించ వచ్చునని, 100 రూపాయల అపరాధ రుసుముతో 07 వరకు చెల్లించ వచ్చునని పరీక్షల నియంత్రణ అధికారిని ఆచార్య ఎం అరుణ ఒక ప్రకటనలో తెలిపారు.పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని కంట్రోలర్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల హామీలను అమలు చేయాలి

### సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ డిమాండ్

### ఫిబ్రవరి 20 న ఛలో హైదరాబాద్ ధర్నా ను జయప్రదం చేయండి –ఆలేరు లో కరపత్రాల ఆవిష్కరణ



తెలంగాణ కేసరి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి ఫిబ్రవరి 01
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినప్పటికి ఎన్నికలలో చేసిన అనేక హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం చెందుతున్నదని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ స్పష్టం చేశారు.ప్రభుత్వం పై వత్తిడి తేవడంలో భాగంగా ఫిబ్రవరి 20 నాడు సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో భారీ ఎత్తున ధర్నా కు పిలుపు నిచ్చిందని,ధర్నాకు సంబంధించిన కరపత్రాలను శనివారం సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం ఆలేరు లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,ఒక్క ఉచిత బస్సు ప్రయాణం తప్ప అదికూడా సరిపోను బస్సులు లేక ప్రయాణికులు నానా అవస్థలు పడుతుంటే సంవత్సరం కాలంగా కనీసం పట్టించుకోకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్లప్పగించి చూడడమే కాకుండా,ఉన్న బస్సులను తగ్గించడం,రూటు మార్చడం చేస్తుందని క్రమేణా ఆర్టీసీ పై భారాన్ని తగ్గించుకోవడానికి పూనుకుంటుందని ఆరోపించారు.పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని గ్రామాలను ఎంపిక చేసి మండలానికొక గ్రామంలో అరకొర పథకాలను ప్రకటించడమే తప్ప ఎన్నికలలో ఇచ్చిన మెజారిటీ హామీలను అమలు చేయలేక రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బలహీనపడుతుందని అన్నారు.

గత పది సంవత్సరాల బీ ఆర్ ఎస్ కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన డబల్ బెడ్ రూమ్,దళితులకు మూడెకరాలభూమి,ఉద్యోగాలు,కే జీ,టూ పీ జీ ఉచిత విద్య, రేషన్ కార్డులు లక్ష లోపు రుణమాఫీ తదితర హామీలను అమలు చేయకపోగా పూర్తిగా ప్రజా,రైతు,కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేయడంతో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ను అధికారంలోకి తెచ్చారని,కానీ కాంగ్రెస్ కూడా అదే తరహాలో తన పరిపాలనను తూచా తప్పకుండా అమలు చేస్తుందని, ఆవిదంగా ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడుతుందని,ఇప్పటికైన ఎన్నికలలో ఇచ్చిన హామిలన్నింటిని జరూరు గా అమలు చేయాలని, లేనట్లయితే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని జనార్ధన్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మామిడాల భిక్షపతి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు కర్రె పాండరి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడవయ్య,టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు,ఏ ఐ కే ఎం ఎస్,జిల్లా ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య,మామిడాల బాలమల్లేష్,బర్మ బాబు,పీ వై ఎల్ జిల్లా అధ్యక్షుడు మారుజోడు సిద్దేశ్వర్, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకుడు తమ్మడి అంజయ్య,నాయకులు తలారి వెంకటేష్,బుడిగే లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యా శాఖ స్థలాన్ని జిల్లా కోర్టుకు కేటాయించాలి

### సమస్యలను పరిష్కరించాలని హైకోర్టు న్యాయమూర్థులకు బార్ అసోసియేషన్ విన్నపాలు




తెలంగాణ కేసరి నిజామాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 01:
పూర్వ విద్యా శాఖ స్థలాన్ని జిల్లా కోర్టుకు కేటాయించి సమస్యలను పరిష్కరించాలని హైకోర్టు న్యాయమూర్థులకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ గౌడ్ విన్నవించారు.శనివారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టుల నూతన భవనాల శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్థులు అలిశెట్టి లక్మి నారాయణ, జె శ్రీనివాసరావు లను మర్యాద పూర్వకంగా కలిసి విడివిడిగా రెండు వినతిపత్రాలు అందజేశారు. నిజామాబాద్ జిల్లాకోర్టు ఆవరణానికి అనుకుని ఉన్న పాత విద్యాశాఖ కార్యాలయ స్థలాన్ని న్యాయస్థానం అవసరాల కోసం కేటాయించే విధంగా కృషి చేయాలని కోరారు. పెరిగిన కోర్టుల సంఖ్య,దానికి అనుగుణంగా న్యాయవాదుల,కోర్టుసిబ్బంది కక్షిదారుల వాహనాలు పెరిగి పోవడం వలన జిల్లాకోర్టు ఆవరణ ఇరుకిరుగా మారిపోయి ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతున్నదని తెలిపారు.మహిళలపై అత్యాచారాల,హింసను విచారించే ప్రత్యేక న్యాయస్థానం, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు,నిజామాబాద్ ఐదవ అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు,నిజామాబాద్ ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జిల పోస్ట్ లు ఖాళీగా ఉన్న నేపథ్యంలో వాటిని భర్తీ చేయాలని విన్నవించారు. వినతిపత్రాలు స్వీకరించిన హైకోర్టు న్యాయమూర్థులు సానుకూలంగా స్పందించి నట్లు జగన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ రెడ్డి, బార్ కోశాధికారి ఏ దీపక్, న్యాయవాది ఆరేటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మినీ హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్



ఉప్పల్ ఫిబ్రవరి 1 తెలంగాణ కేసరి
చిల్కానగర్ డివిజన్లో కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ వివిధ కాలనీలలో బస్తీలలో 13 ప్రాంతాలలో మినీ హైమాస్క్ లైట్లు ప్రారంభించడం జరిగింది, అనంతరం ఆ కాలనీలలో కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి మినీ హైమాస్ట్ లైట్లు ప్రారంభించడం జరిగింది. కార్పొరేటర్ గీతా గీత ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లో ముఖ్యమైన చౌరస్తాలలో చీకటిగా ఉన్న ప్రాంతాలలో ఈ మినీ హై మాస్ట్ లైట్లు ఏర్పాటు చేశామని బస్తీలలో కాలనీలలో ముఖ్యంగా మహిళలకు ఆడపిల్లలకు రాత్రిపూట ఆకతాయిలతో ఇబ్బంది పడకుండా ఉండాలన్న ఉద్దేశంతో లైట్లను ఏర్పాటు చేశామని తెలిపారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు వి. బి. నరసింహ, ఎద్దుల కొండలరెడ్డి, బాణాల నారాయణరెడ్డి, కొండ జగన్ , బింగి శ్రీనివాస్, మహమూద్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, మగ్గం , బాబా, రఫీ,బొల్లం లక్ష్మణ్, దేవేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వికాస్, కౌశిక్, అశోక్ చారి, మల్లారెడ్డి , కమలాకర్, నరసింహ చారి, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, వారి కాలనీ అసోసియేషన్ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆంధ్ర,బీహార్ రాష్ట్రాలకేనా కేంద్ర బడ్జెట్

### సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ విమర్శ



తెలంగాణ కేసరి నిజామాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 01:
పార్లమెంట్ లో శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం ఆంధ్రప్రదేశ్,బీహార్ రాష్ట్రాలకే కేటాయించబడ్డదని, తెలంగాణకు బిజెపి మొండిచేయి చుయించిందని గతంలో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర విభజన హామీల అమలుకై నిధులు కేటాయిస్తామని నేడు తెలంగాణకు ఎలాంటి నిధులు కేటాయించకపోవడం ఊహించిందేనని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిజెపి మంత్రులు, పార్లమెంటు సభ్యులు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి గతంలో పెండింగ్ లో ఉన్నటువంటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయించాలని అన్నారు. ఈ బడ్జెట్ అంకెల గారడి మాదిరిగానే ఉన్నదని పేద ప్రజలకు ఈ బడ్జెట్ తో ఒరిగింది ఏమీ లేదని అన్నారు.

## విద్యుత్ సబ్స్టేషన్ కు శంకుస్థాపన చేసిన : స్పీకర్



తెలంగాణ కేసరి వికారాబాద్ జిల్లా ప్రతినిధి
వికారాబాద్ మండలం నారాయన్ పూర్ లో రూ. 2.43 కోట్లతో నూతన 33/11%ఎజ% సబ్ స్టేషన్, వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో రూ. 3.13 కోట్ల అంచనా విలువతో నూతన 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి అనంతరం రూ. 3.52 కోట్లతో వికారాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించినసంస్థ కార్యాలయాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, వాసు చంద్ర, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది.

## ఘనంగా పెద్ద అంబర్పేట మున్సిపాలిటీలో మహానాయకుల విగ్రహావిష్కరణ



పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ, 1వ వార్డ్, భూదాన్ కాలనీలో మహాత్మ జ్యోతిరావు పూలే మరియు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఈనెల 9వ తేదీన ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమాన్ని జై భీమ్ ఆర్ట్ సంఘం, కృష్ణవారి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ బొర్ర అనురాధ సురేష్ మాట్లాడుతూ, "సమాజ హితం కోసం జీవించిన మహానాయకుల సేవలను గుర్తుచేసేలా ఈ విగ్రహాలు యువతకు స్ఫూర్తినిస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు హాజరై, ఘన విజయవంతం చేయాలని కోరారు. పూలే, అంబేద్కర్ సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, విగ్రహావిష్కరణ కార్యక్రమం ప్రజలకు సామాజిక చైతన్యం కలిగించే గొప్ప కార్యమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా అందరికీ ఆహ్వానం ఈ పూజ్య మహానాయకుల విగ్రహావిష్కరణలో పాల్గొని, వారి ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు రావాల్సిందిగా నిర్వాహకులు కోరుతున్నారు.

## భౌతిక దేహానికి నివాళులు అర్పించిన : కె ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ రాజేశ్వరమ్మా



తెలంగాణ కేసరి
వికారాబాద్ జిల్లా ప్రతినిధి
పరిగి నియోజక వర్గం,దోమ మండలం,మోత్కూర్ గ్రామంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు కొత్తపేట రామస్వామ కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మరణించారు.ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు శ రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో రామకృష్ణ ధనేశ్వర్,లింగయ్య,ఆనంద్, సారంగి,మోగులయ్య,వెంకటయ్య,కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైరా మండలంలో మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలి

**ధాన్యం బోనస్ విడుదల చేయాలి**
**రైతు సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ శ్రీజ కి రైతులు వినతి**
**చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలి**
**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



తెలంగాణ కేసరి : వైరా నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 1

ఖమ్మం జిల్లా లో చివరి దశలో ఉన్న ధాన్యం కొనుగోలు లో చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శనివారం వైరా మండలం విప్పల మడక, సిరి పురం గ్రామం లో ధాన్యం రాశులు రైతు సంఘం పరిశీలి ంచింది. అనంతరం రైతులు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో అదనపు కలెక్టర్ శ్రీజ కి కలిసి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం రాసులు జనవరి 31 చివరి తేదీ చివరి రోజు అని ప్రభుత్వం ప్రకటించింది అని కొనుగోలు కేంద్రాల బాధ్యత చూసే అధికారులు మూడు రోజులు ముందు నుంచే ఘనీ సంచులు రైతులకు ఇవ్వకుండా ఉండటం మూలంగా సిరిపురం, విప్పలమడక తోపాటు అక్కడ, అక్కడ రైతులు ధాన్యం కొనుగోలు జరుగలేదు అని మరో వారం రోజులు ధాన్యం కొనుగోలు గడువు ఇచ్చినట్లయితే కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు పూర్తి అవుతుంది అని అదనపు కలెక్టర్ శ్రీజ దృష్టి కి తీసుకువచ్చారు. వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో ఖరీఫ్ సాగునీరు విడుదల అలస్యం కావడం తో వరి పంట సాగు అలస్యం కావడం వల్ల నేడు కొనుగోలు కేంద్రాలు గడువు పెంచాల్సిన అవసరం ఏర్పడింది దీనితోపాటు గత ఏబై రోజు లు నుంచి ధాన్యం విక్రయం చేసిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సన్న రకాల ధాన్యం కు ఇచ్చే బోనస్ విడుదల కావడం లేదు అని, కొందరు రైతులకు అసలు ధాన్యం డబ్బులు కూడా జమ కాలేదని వెంటనే ధాన్యం రైతులు సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు

**మిగిలిన ధాన్యం రైతులు నుంచి కొన్ని కొనుగోలు చేస్తాం -అదనపు కలెక్టర్ హామీ**

వైరా మండలం తోపాటు ఇతర చోట్ల రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఉంచిన ధాన్యం కొనుగోలు చేస్తామని అందుకు రాష్ట్ర కమీషనర్ తో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని అదనపు కలెక్టర్ శ్రీజ రైతులకు హామీ ఇచ్చారు. రైతులు తోపాటు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు పారుపల్లి కృష్ణారావు, మేడా శరబంధి, దెవభక్తిని అర్జున రావు, భద్రయ్య, గరిడేపల్లి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ దెబ్బ ఇంకా కేసీఆర్ రుచి చూడలేదు

## భా.రా.స కనుమరుగు ఖాయం- ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రగల్బాలు
## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి





ధర్పల్లి : ఫిబ్రవరి 1 ( తెలంగాణ కేసరి )

మండలకేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మార్కండేయ జయంతి వేడుకల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొని, మార్కండేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించి,పద్మశాలి కులస్తులతో పాటు ప్రజలందరూ బాగుండాలని కోరుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు పుప్పాల సుభాష్ ఇంట్లో తేనీటి విందు స్వీకరించి,పార్టీ నాయకులతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ నేను కొడితే మామూలుగా ఉండదు అంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కేసీఆర్ ను ప్రజలు బండకేసి కొడితే వెళ్ళి ఫార్మ్ హౌస్ లో పడుకున్నాడని,కాంగ్రెస్ పార్టీ దెబ్బ ఇంకా కేసీఆర్ చూడలేదని,రాష్ట్రంలో భా.రా.స కనుమరుగు ఖాయం అని అన్నారు.కేసీఆర్ దీ,ఆయన కుటుంబసభ్యుల చరిత్ర అంతా అవినీతిమయం అని,2014 కు ముందు కేసీఆర్ కుటుంబసభ్యుల ఆస్తులు ఇప్పుడు కేసీఆర్ కుటుంబసభ్యుల ఆస్తుల ఎంతని అన్నారు.కొడుకు ఒక స్కాంలో,బిడ్డే ఇంకో స్కాంలో ఉన్నారని,కేసీఆర్ కుటుంబాన్ని జనం మర్చిపో యారని అందుకే తమ ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రగాల్బాలు పలుకుతున్నారని అన్నారు.కాళేశ్వరం పేరుతో లక్షల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని,ప్రాజెక్ట్ కట్టిన మూడు సంవత్సరాలకు కూలిపోయిందని,కాళేశ్వరం నీళ్ళు రాకపోయినా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నాణ్యమైన విద్యుత్,ఎరువులు,విత్తనాల సరఫరాతో రైతులు రికార్డు స్థాయిలో 1.55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించడం జరిగిందని అన్నారు.ధరణి తో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని అందుకే భూభరతి తీసుకురావడం జరిగిందని అన్నారు.కేసీఆర్ చేసిన అప్పుల వల్లే కాంగ్రెస్ పార్టీ పథకాల అమలుకు కొంత సమయం పడుతుందని అన్నారు. పదేళ్ళు అధికారంలో ఉండి నియోజక వర్గంలో గుంట భూమికి కూడా నీళ్ళు ఇవ్వని వాళ్ళు ఇప్పుడు వచ్చి మాట్లాడుతున్నారని అన్నారు.పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రస్తుతం అమలవుతున్న పథకాల్లో అనర్హులు ఉంటే వారి స్థానంలో అర్హులకు అవకాశం ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్,మునిపల్లి సాయారెడ్డి,చెలిమెల శ్రీనివాస్,మిట్టపల్లి గంగారెడ్డి,పుప్పాల సుభాష్,చెలిమెల నర్సయ్య,వీడీసీ చైర్మన్ గుండన్న,లొక్కిడి రాములు,శేఖర్,యెబ్నేజర్,సాయి,దినకర్,పద్మశాలి సంఘం కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 7న చలో హైదరాబాద్ పోస్టర్ల ఆవిష్కరణ

## - ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..
## - ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్ష డప్పులు వేల గొంతుకలు..



తెలంగాణ కేసరి, ఆర్మూర్, ఫిబ్రవరి 1:

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న హైదరాబాద్ లో జరిగే లక్షల డప్పులు వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన పోస్టర్లను ఎమ్మార్పీఎస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి మైలారం బాలు, మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న ఆవిష్కరించారు. ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7న ఉదయం 11 గంటలకు హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన ఉంటుందన్నారు. మూడు దశాబ్దాలుగా తమ ఆంక్షలను అనేక పోరాటాల ద్వారా ప్రభుత్వాలకు, సమాజానికి తెలియజేసినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన కొందరు ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటున్నారని విమర్శించారు. కాబట్టి వేలాది గొంతుకలు పాటల ద్వారా లక్షల డప్పుల ద్వారా మాదిగల గుండె చప్పుడును ప్రపంచానికి వినబడేలా చేయడానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. నూతన చరిత్రను తిరగ రాయడానికి డప్పులు కొట్టే కళా నేతల నుంచి ప్రతి ఒక్కరు డప్పును సంకనేసుకుని తరలిరావాలని పిలుపునిచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నరసయ్య, మాదిగ మహాసేన జిల్లా అధ్యక్షుడు స్వామి, ఎమ్మార్పీఎస్ ఆర్మూర్ మండల ఇన్చార్జి చేపూరు శ్యామ్, మండల అధ్యక్షుడు రాము, ఉపాధ్యక్షుడు నల్లూరి చింటూ, నాయ కులు గణేష్, సంతోష్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాజ గంగారాం, ఉల్లెంగ సురేష్, రవి, చిట్టిబాబుపాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కెహెచ్ఆర్ ఫౌండేషన్



తెలంగాణ కేసరి ఆత్మకూరు యం ఫిబ్రవరి 1 యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (యం) మండలం కొరటికల్ గ్రామంలో పెద్దిటి పిచ్చయ్య అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆరెఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్ రెడ్డి సహకారంతో ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడు బిందెల సైదులు, మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సోలిపురం లక్ష్మారెడ్డి, మండల కార్యదర్శి సోలిపురం రాం రెడ్డి, కొరటికల్ పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ చుంచు మల్లయ్య,మండల సెక్రటరీ మామిడి శ్రీనివాస్ రెడ్డి,బీఆరెస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, తాజా మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య,పన్నాల ఎల్లారెడ్డి,బద్దం శ్రీనివాస్ రెడ్డి,ఎలిమినేటి గోపాల్,కుమ్మరికుంట్ల యాదగిరి,పెద్దిటి మాదవ రెడ్డి,బస్వ రాములు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయానికి లక్ష రూపాయల విరాళం అందించిన హరీష్ రావు



తెలంగాణ కేసరి జిల్లా ప్రతినిధి సిద్దిపేట ఫిబ్రవరి 1

వెంకటాపూర్ గ్రామ హనుమాన్ దేవాలయానికి రూ.1 లక్ష రూపాయలు విరాళంగ అందించిన మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే టి హరీష్ రావు సిద్దిపేట నియోజకవర్గం లోని నంగునూర్ మండలం వెంకటాపూర్ గ్రామం లో నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయం కు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే టి హరీష్ రావు రూ.1 లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు. గ్రామం లో నూతనంగా హనుమాన్ దేవాలయం నిర్మించామని వచ్చే నెలలో ప్రతిష్టా కార్యక్రమం ఉంది మీ వంతు సహాయం కావాలని ఇటీవల గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు కలిసారని ఈ సందర్బంగా గ్రామస్తులు, ఆలయ కమిటీ నిర్వహకులని పిలిచి లక్ష రూపాయలను అందజేశారు. ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా చేయాలని సూచించారు. ఈ సందర్బంగా గ్రామస్తులు, ఆలయ నిర్వహకులు హరీష్ రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ నాయకుడు షాకీర్ సిద్ధికి కి సన్మానం..



తెలంగాణ కేసరి మెట్ పల్లి ఫిబ్రవరి 01:

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షాకీర్ సిద్ధికి 12వ వార్డు అయ్యప్ప టెంపుల్, రబ్బానీ పుర కాలని వాసులు ఘనంగా సన్మానించారు. కెనాల్ కట్టపై సీసీ రోడ్డు లేకపోవడంతో కాలని వాసులకు, వ్యవసాయ పనులకు వెళ్లే వ్యవసాయదారులకు వర్షాకాలంలో నీరు నిలిచి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎస్సారెస్పీ కెనాల్ కట్టపై అయ్యప్ప దేవాలయం నుండి రబ్బానీ పుర వరకు ఒక కోటి పదకొండు లక్షల రూపాయల తో సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించి రోడ్డు వేయించిన సందర్భంగా షాకీర్ సిద్ధికిని సన్మానించినట్లు కాలని వాసుల తెలిపారు.తమ కాలనీ సిసి రోడ్డు కోసం నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయి,ఉపేందర్,ఉప్పుల గంగాధర్,మక్కల పెద్ద రాజయ్య, చందు,రాము,లక్ష్మి, జయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో దద్దరిల్లిన సన్నాహాక సదస్సు



తెలంగాణ కేసరి ఆత్మకూరు యం ఫిబ్రవరి 1 యాదాద్రి

ఫిభ్రవరి 7 న చలో హైదరా బాద్ లక్షల డప్పులు వేల గొం తుల మహా ప్రదర్శన జయప్ర పదం చేయాలనే పిలుపుతో జిల్లా కేంద్రం లో తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతుల జిల్లా ప్రదర్శన -సన్నాహాక సదస్సు దద్దరిల్లింది. ఎంఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులుమంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరైన లక్ష డప్పులు వేల గొంతుల సన్నహాక ప్రదర్శన సదస్సుకు భారీగా తరలి వచ్చిన మాదిగలు, సబ్బండవర్గాల పెద్దలకు శ్రేయోభిలాషులకు మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశాసిన ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ

# రెండేళ్ల పాపపై 40 కోతుల దాడి

## - కోమన్ పల్లి లో ఘటన..
## -:ఇంటి బయటకు రాగానే వెంబడించి కరిచిన కోతులు..
## - చెవి వెనుక భాగంలో తీవ్ర గాయాలు..
## - చిన్నారిని నిజామాబాద్ ఆసుపత్రికి తరలింపు..

తెలంగాణ కేసరి, ఆర్మూర్, ఫిబ్రవరి 1:



ఆర్మూర్ మండలం కొమన్ పల్లి గ్రామంలో శనివారం రెండేళ్ల చిన్నారి పాప హిరణ్య పై 40 కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. కోమన్ పల్లి గ్రామానికి చెందిన రోహన్ గౌడ్, జీవన దంపతులకు రెండేళ్ల చిన్నారి కూతురు హిరణ్య ఉంది. ఇంట్లో ఉన్న చిన్నారి హిరణ్య మధ్యాహ్నం సమయంలో ఇంటి తలుపులు తీసుకొని బయటకు వచ్చింది. పాప బయటకు రావడంతో ఒకేసారి సుమారు 40 కోతులు చిన్నారి హిరణ్యపై దాడి చేసి గాయపరిచాయి. ఈ కోతుల దాడులలో చిన్నారి హిరణ్య చెవి వెనుక తలకు బలమైన గాయమైంది. అనేకచోట్ల కోతులు కరవడంతో కాళ్లు, చేతులకు సైతం గాయాలయ్యాయి. చిన్నారి పాప పరిగెత్తిన కోతులు వెంబడించి కర్చినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. కోతులు దాడి చేయడంతో చిన్నారి పాప వేసిన కేకలు, అరుపులకు స్థానికులు వచ్చి కర్రలు తెచ్చి కొట్టడంతో కోతులు వెళ్లిపోయాయి. కోతుల దాడిలో తీవ్రంగా గాయపడ్డ చిన్నారి హిరణ్యను చికిత్స నిమిత్తం నిజామాబాద్ లోని సాయి హర్ష హాస్పిటల్ కు తరలించారు. ఆస్పత్రిలో చిన్నారి తల వద్ద బలమైన గాయం కావడంతో చికిత్స చేశారు. కోమన్ పల్లి గ్రామంలో కోతుల బెడదతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకరిద్దరు నడుస్తూ వెళ్తే కోతులు మందగా వచ్చి దాడి చేస్తున్నాయని పేర్కొన్నారు. చిన్నారి హిరణ్యపై 40 కోతులు దాడి చేయడం చుట్టుపక్కల వారు చూసి ఉండకపోతే మరింత ప్రమాదకరంగా ఉండేదని గ్రామస్తులు చెప్పారు. ఈ చిన్నారి సంఘటనను ఆషామాషిగా చూడకుండా అధికారులు కోతుల బెడదను నివారించాలని కోరుతున్నారు.

తెలంగాణ కేసరి
ఆదివారం 02 ఫిబ్రవరి 2025

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రుల బృందాన్ని కలిసిన

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్







ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, మంత్రుల బృందాన్ని మర్యాదపూర్వకంగా కలిసిన మెదక్ -నిజామాబాద్-కరీంనగర్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి.

తెలంగాణ కేసరి ప్రతినిధి - కరీంనగర్



తెలంగాణ కేసరి ప్రతినిధి - కరీంనగర్

మెదక్-నిజామాబాద్-కరీంనగర్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, టీసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను, మంత్రుల బృందాన్ని హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు, అందుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, సహకరించిన మంత్రులకు నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అందరూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తే తప్పక విజయం సాధించి తీరుతానని ఆయన వారికి హామీ ఇచ్చారు. నరేందర్ రెడ్డి కలిసిన వారిలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పాటు జిల్లాకు చెందిన మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుదిల్ల శ్రీధర్ బాబు, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంక టరెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, పాల్గొన్నారు.

# తెలంగాణకు ఒక పైసా కూడా

## కేటాయించక పోవడం అన్యాయం

న్యూఢిల్లీ - తెలంగాణ కేసరి ప్రతినిధి

పార్లమెంట్ లో వరుసగా 8వ సారి జాతీయ బడ్జెట్ (కేంద్ర బడ్జెట్)ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ కు హృదయపూర్వక అభినందనలు.ఈ ఆర్థిక (2025-26) సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం 50 లక్షల 65వేల కోట్ల రూపాయల భారీ బడ్జెట్ ను ప్రవేశపెట్టినా ఇందులో తెలంగాణకు ఒక పైసా కూడా ప్రత్యేకంగా కేటాయించక పోవడం తీవ్ర అన్యాయం.ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల్ని మరోసారి తీవ్ర నిరాశపర్చింది.అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీహార్, ఢిల్లీ రాష్ట్రాలకు వరాల జల్లు కురిపించారు.బీహార్ రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటును ప్రకటించి, తెలంగాణలోని మామూనూర్ పునరుద్ధరణ, కొత్తగూడెం, ఆదిలాబాద్ లలో విమానాశ్రయాలను గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడం తీవ్ర అభ్యంతరకరం.వీటి విషయమై పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడును స్వయంగా కలిసి వినతిపత్రమిచ్చి కోరడం జరిగింది.అయినా కూడా ఈ విమానాశ్రయాల ఏర్పాటు గురించి బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం అన్యాయం.పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్ట్ కు జాతీయ హెూదానిచ్చి నిధులు కేటాయించాలనే తెలంగాణ ప్రజల న్యాయమైన డిమాండ్ ను పెడచెవిన పెట్టడం శోచనీయం.బీఆర్ఎస్ కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్న బయ్యారం ఉక్కు కర్మాగారం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ మరికొన్ని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లు,సైనిక్ స్కూల్స్, కొత్తగా ఏర్పడిన జిల్లాలలో నవోదయ పాఠశాలల ఏర్పాటు ప్రస్తావనే లేకపోవడం శోచనీయం.ఈ బడ్జెట్ లో రూ.12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపునిచ్చి మధ్య తరగతి ప్రజలకు ఊరట కల్పించడం సంతోషకరం. నిర్మల మ్మకు తెలంగాణతో సత్సం బంధాలు ఉండి కూడా బడ్జెట్ లో ఈ విధంగా వివక్ష చూపడం తీవ్ర విచారకరం.

**-వద్దిరాజు రవిచంద్ర (రాజ్యసభ),బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్.**




## రాష్ట్రపతి ముర్ముపై సోనియా, రాహుల్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎస్టి మోర్చా నిరసన....



తెలంగాణ కేసరి ప్రతినిధి - కరీంనగర్

రాష్ట్రపతి ముర్ము పై కాంగ్రెస్ అధినేత, ప్రతిపక్ష నేత రాహుల్ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలపై కరీంనగర్ జిల్లా బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు కట్ట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోజున తెలంగాణ చౌక్ లో నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగాబిజెపి ఎస్టి మోర్చా నేతలు, ఇతర నాయకులు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి రాహుల్ గాంధీ , సోనియా గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్, ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, జిల్లా అధ్యక్షులు కట్టా రాజ్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్, సోనియా గాంధీ స్పందించిన తీరు సరికాదన్నారు. రాష్ట్రపతి ప్రసంగం 'వెరీ బోరింగ్. నో కామెంట్' అని రాహుల్ అంటే సోనియా గాంధీ 'పూర్ లేడీ. చదివీ చదివీ చివరకు అలసిపోయారని, అంత చదవాల్సింది కాదని విడ్డూరంగా , హేళనగా వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశంలోనే అత్యున్నతమైన రాజ్యాంగ పదవి రాష్ట్రపతి హెూదాలో ముర్ము ఉన్నప్పటికీ అగౌరపరిచేలా , కించపరిచేలా రాహుల్ గాంధీ సోనియాగాంధీ వ్యాఖ్యలు చేయడంసిగ్గుచేటన్నారు.ఆదివాసీలను అవమానించడం కాంగ్రెస్‌కు అలవాటేనన్నారు. ఇప్పటికైనా రాహుల్ , సోనియా లు బుద్ధి మార్చుకొని తక్షణం రాష్ట్రపతికి క్షమాపణ చెప్పాలని, లేకపోతే ఈ విషయాన్ని ఇంతటితో విడిచిపెట్టమని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.. ఇట్టి నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు నాంపల్లి శ్రీనివాస్, కొడిత్యాల సురేష్, మామిడి చైతన్య, రమేష్, సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రీ దేవి, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు సుబ్బులు బిజిలి సారయ్య, అనిల్ , జిల్లా కార్యదర్శి మొగిలి శ్రీనివాస్ , నాయకులు రవి నాయక్ , లొకిని శ్రీనివాస్ కట్ట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా మెడికల్ క్యాంపు...



తెలంగాణ కేసరి ప్రతినిధి హనుమకొండ జిల్లా.

కాజీపేట పట్టణం 62వ డివిజన్ సోమిడి కమ్యూనిటీ హాల్ లో మిడి కవర్ హాస్పిటల్ సహకారంతో మెగా ఉచిత హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత నాయిని రాజేందర్ రెడ్డి,మరియు జక్కుల రవీందర్ యాదవ్ 62వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ పాల్గొన్నారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మరియు కార్పొరేటర్ జక్కుల మాట్లాడుతూ... ప్రజలందరూ ఉద్యోగాల రీత్యా డ్యూటీ పనులలో లీనమై వారి ఆరోగ్యాన్ని సరిగా పట్టించుకోకపోవడంమే షుగర్, బీపీ, వంటి అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని, కావున అందరూ సమయానికి తగిన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేసి బీపీ, షుగర్, గుండె పరీక్షలు ఉచితంగా ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేశారని కావున ప్రజలందరూ ఈ క్యాంపును వినియోగించుకోవాలని, అలాగే ప్రజల ఆరోగ్యాల ఆరోగ్యాల కోసం ప్రజలకు సహకరిస్తూ ఈ మంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన మెడికవర్ హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీరజాలి, కాజీపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళలు, సోమిడి ప్రజలు. మెడికవర్ వైద్య డిపార్ట్మెంట్ సభ్యులు, నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# హన్మకొండ ఇండోర్ స్టేడియంలో

## రాష్ట్ర పతకాలు సాదించిన షటిల్ క్రీడాకారులకు ఘన సన్మాణం



తెలంగాణ కేసరి ప్రతినిధి హనుమకొండ జిల్లా.

రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడల్లో జరిగిన షటిల్ క్రీడల్లో మన జే,యన్,ఐ,యస్ హన్మకొండ టిబిఏ సభ్యులు కట్ల శ్రీనివాస్ మరియు వేణు బ్రాంజ్ మెడల్ సాధించిన వారికి ఘనంగా ఆత్మీయ సన్మాణం జరిగింది.రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడల్లో కరీంనగర్ లో జరిగిన షటిల్ క్రీడల్లో జరిగిన 45 ం డబుల్సు విభాగం లో కట్ల శ్రీనివాస్, వేణు విజయం సాదించడం జరిగింది.రాష్ట్ర పురుషుల షటిల్ బ్యాడ్మెంటన్ లో వివిద ఈవెంట్సులో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన హన్మకొండ జేయన్‌యస్ టిబిఏ క్రీడాకారులు లను ఈరోజు హన్మకొండ జేయన్‌యస్ లో బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టిబిఏ అధ్యక్షుల ఆధ్వర్యంలో శాలువాలతో పూల బొకేలతో ఘనంగా సన్మానించడము జరిగింది. టిబిఏ జేయన్‌యస్ పక్షాణ బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి , సెక్రటరీ కామద్రి పవన్,కోశాధి కారి గడ్డం కేశవమూర్తి,

ఆర్గనైజింగ్ సెక్రటరీ తమ్మడపల్లి ఉపాధ్యక్షులు పోరిక విజయ్‌కుమార్ కిరన్,రాజు,వేణు,రఘోత్తమ్‌రెడ్డి,కే శ్రీనివాస్,పూజారి విజయ్,బాలక్రుష్ణ , కె సుధాకర్, మహేందర్‌రెడ్డి ,క్రిష్ణ,ప్రభాకర్‌రావు,డాక్టర్ రవికుమార్, సంపత్,రాజు జూనియర్ కోచ్, డాక్టర్ శ్రీధర్ శశి, అరుణ్,కె మధుకర్,చల్లా రాజుయాదవ్,బుర్ర సుధాకర్, పి రాజారెడ్డికె రమణారెడ్డి,సతీష్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి ,బుచ్చిరెడ్డి, నవీన్‌రెడ్డి , మహేందర్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి,జి ప్రేమ్, హరిక్రిష్ణ ,మోహన్‌రావు,బిక్షపతి, సతీష్, షటిల్ కోచ్ కూరపాటి రమేశ్ తదిరులు పాల్గొన్నారు.ఈ సందర్భముగ బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. మన హన్మకొండ జేయన్‌యస్ ఇండోర్‌లో కూరపాటి రమేశ్ ద్వారా షటిల్ కోచింగ్ తీసుకొని రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు మన టిబిఏ జేయన్‌యస్ సభ్యులు పొందడము మనకు మరియు మన హన్మకొండ జేయన్స్ కు గర్వకారణ అని రాష్ట్ర స్థాయి విధ్యుత్ శాఖ క్రీడల్లో,రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడల్లో,రాష్ట్ర స్థాయి డాక్టర్సు క్రీడల్లో మరియు రాష్ట్ర స్థాయి బ్యాంకర్సు క్రీడల్లో కూడ మన హన్మకొండ జేయన్‌యస్ టిబిఏ క్రీడాకారులు పాల్గొని ప్రథమ ద్వితీయ బహుమతులు సాధించాము ఈ ఘన విజయాలను మన హన్మకొండ జే యన్ యస్ కు టిబిఏ కు గర్వకారణం మన క్రీడా కారులు ఏ ప్రాంతంలో జరిగిన ఆ క్రీడల్లో పాల్గొని రానించి మంచి విజయాలు సాదించుటలో మనకు మనమే సాటి . మన క్రీడాకారుల ప్రతిభ ను తట్టుకొనగల శక్తి సామర్థ్యము మరెవరికి అనితర సాధ్యం కాదు.షటిల్ క్రీడల్లో జాతీయ స్థాయిలో పాల్గొన్న వారికి , మరియు కోచ్‌లకు వివిధ పోటీల్లో పాల్గొనే అవకాశం లేదని పేర్కొంటారు. అదే మాదిరి కొందరు క్రీడా నిర్వాహకులు కూడా మన జే,యన్,యస్ నుండి క్రీడాకారులకు పాల్గొనే అవకాశం లేదనడం కూడ అర్థం చేసుకోవాలి.అంటే అది మన క్రీడాకారుల ప్రతిభను చూసి మనల్ని కూడా జాతీయ మెడల్ క్రీడాకారులు,సర్టిఫైడ్ కోచ్‌ల క్యాటగిరీల్లో చేర్చి చూడము అంటే మన హన్మకొండ జే,యన్,యస్ టిబిఏ క్రీడాకారులకు గర్వకారణం. ఇక ముందరకూడా రెట్టింపు ఉత్సాహంతో జాతీయ, రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో పాల్గొనాలి మంచి విజయాలు సాధించాలని కోరారు.ఎంతోమంది కోచ్‌లు అకాడమిల, క్లబ్‌ల ద్వారా కోచింగ్ పొంది తద్వారా తర్ఫీదు తీసుకున్న క్రీడాకారులను ఓడించడము మామూలు విషయము కాదని అభినందించి రాబోయే రోజులలో రాష్ట్ర , జాతీయ స్థాయి లో షటిల్ క్రీడలో పాల్గొని విజయాలు సాదించాలని హన్మకొండ, వరంగల్ కు పేరు ప్రతిష్టలు సంపాదించగలరని జేయన్‌యస్ క్రీడాకారులను బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కొనియాడుతూ అభినందనలు తెలిపారు.అనంతరము మంచి మెలికలు నేర్పు కోచింగ్ ఇచ్చిన కోచ్ కూరపాటి రమేశ్‌ను కూడ ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో టిబిఏ జేయన్‌యస్ షటిల్ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

TELANGANA KESARI: Printer, Publisher and Owned by KESARI VENKATESHWAR RAO, Published from: H.No. 1-1-562/1, Gandhi Nagar, Hyderabad-20,Telanagana State.
Printed at SRI VARUN PRINTERS & PUBLICATIONS, H.No. 1-1-562/1, Gandhi Nagar ,Hyderabad-20,T.S, Editor: KESARI VENKATESHWAR RAO,RNI NO: APTEL/2009/29307 Call: 7989127901. telangankesari1997@gmail.com

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి...

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**
**ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలి**
**ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ**
**ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ**

కరీంనగర్ తెలంగాణ కేసరి ఫిబ్రవరి 01

త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని , ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, జాయింట్ సీఈఓ లోకేష్ కుమార్, డిప్యూటీ సీఈవో సత్యవాణితో కలిసి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ లక్ష్మి కిరణ్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు.

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యలపై రిపోర్ట్ అందించాలన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులుగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు.

శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు.

ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు.




ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించవచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు.

ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.
రాజకీయ పార్టీలు ప్రచారానికి సంబంధించిన వివిధ అనుమతులు ఎంసిఎంసి కమిటీ ద్వారా తీసుకోవాలని సూచించారు.
కరీంనగర్ జిల్లాలో పక్కాగా ఏర్పాట్లు..

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లాలో ఎన్నికలకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను వివరించారు. కరీంనగర్ జిల్లాలో 103 పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని, జంబో బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు వాటిని చెక్ చేసి ఉంచామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ దరఖాస్తులను త్వరగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునేలా ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా ఇప్పటికే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కోడ్, ఏర్పాట్లు తదితర అంశాలపై రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కాగా ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, పవన్ కుమార్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు అధికారులు పాల్గొన్నారు.

# శాసన మండలి ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**
**పక్కాగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు**

**తెలంగాణ కేసరి నిజామాబాద్,ప్రతినిధి ఫిబ్రవరి 01:**
శాసన మండలి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. శాసన మండలి పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలతో కూడిన పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నిజామాబాద్ జిల్లాలో చేపట్టిన చర్యల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీఈఓ దృష్టికి తెచ్చారు. జిల్లాలో పట్టభద్రులకు సంబంధించి 33 మండలాలలోని 48 పోలింగ్ కేంద్రాల పరిధిలో 30593 మంది ఓటర్లు, ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 33 పోలింగ్ కేంద్రాల పరిధిలో 3529 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ పక్కాగా అమలయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరుపుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు సంబంధించి పాటించాల్సిన నిబంధనల గురించి ఎన్నికల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆయా రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, వాల్ రైటింగ్, జెండాలు, ప్రకటనలను తొలగించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఎక్కడ కూడా ఏ చిన్న అలసత్వానికి సైతం తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఎం.సీ.ఎం.సీ కమిటీని ఏర్పాటు చేశామని, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలలో వచ్చే ప్రసారాలను నిశితంగా పరిశీలన జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలకు అనుగుణంగా జారీ చేస్తామన్నారు. ఈ.సీ మార్గదర్శకాల మేరకు నిఘా బృందాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.వీ.సీ అనంతరం కలెక్టర్



సంబంధిత అధికారులకు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై కీలక సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను తప్పిదాలకు తావులేకుండా పక్కాగా రూపొందించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 7వ తేదీలోపు పరిష్కరించాలని గడువు విధించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగే పోలింగ్ ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకంగా జరిగేలా ఏర్పాట్లు చేసుకోవాలని హితవు పలికారు. ఎన్నికల సిబ్బందిని నియమిస్తూ, వారికి శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే బ్యాలెట్ బాక్సులను సరిచూసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇది ముమ్మాటికీ ప్రజల బడ్జెట్

**- హై కోర్టు న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి**



**తెలంగాణ కేసరి నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1**
నూతన ఆదాయపు పన్ను విధానం 2025 బడ్జెట్ లో ఒక మైలు రాయి అని హై కోర్టు న్యాయవాది మద్దిరాల విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు.
కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 2025 సంవత్సరానికి గాను ప్రవేశ పెట్టిన బడ్జెట్, అన్ని వర్గాల ఆదాయం పన్ను కట్టే వారికి సంతోషాన్నిచే, ఆదాయం పెంచేది గా ఉందని కొనియాడారు.ఇప్పటివరకు వున్న ఆదాయపు పన్ను విధానం తో పోల్చితే ఎన్నో రెట్లు గొప్పది, ఇది ఎవరు ఊహించనిది అని అన్నారు. నూతన ఆదాయపు పన్ను విధానం ప్రకారం 12 లక్షల ఆదాయం వున్న జీరో ఇన్కమ్ టాక్స్ విధానాన్ని స్వాగతి స్తున్నాం అని
ఏది ఏమైనా ఇది ముమ్మాటికీ ప్రజల బడ్జెట్ అని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు

# రాచకొండను నూతనంగా ఎంపీటీసీ ఏర్పాటు చేయాలి

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి**

**తెలంగాణ కేసరి మునుగోడు నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 1:**
సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని వెంకంబావి తండా, తుంబావి తండా, కడిలబావి తండా, రాచకొండ తాండలను కలుపుకొని నూతనంగా రాచకొండ ఎంపీటీసీ ని ఏర్పాటు చేయాలనీ మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డిని సంబంధిత గ్రామాల గిరిజన నాయకులు కలిసి వినతి పత్రం చేశారు. ప్రస్తుతం గుడిమల్కాపురం ఎంపీటీసీ పరిధిలో గుడిమల్కాపురం, కోతులాపురం, మహమ్మాదాబాద్, వెంకంభావితండా, తుంబావి తండా, కడీలాబావి తండా, రాచకొండ తండా, ఐదొనల్ తండా లు దాదాపు 35 కిలోమీటర్లు విస్తీర్ణం కల్గి ఉండటం చేత ఇబ్బందులు కల్గుతున్నాయని ఆయా గ్రామాల నాయకులు తెలియజశారు. గుడిమల్కాపురం ఎంపీటీసి పరిధిలో మొత్తం 4000 లకు పైగా ఓటర్లు ఉండగా అందులో వెంకంబావి తండా, తుంబావి తండా, కదిలాబావి తండా, రాచకొండ తండా, దొనల్ తండా లలో 2000 ఓట్లు ఉన్నందున రాచకొండ పేరున నూతనంగా ఎంపీటీసీ స్థానాన్ని ఏర్పాటు చేయాలనీ కోరారు. అదేవిదంగా నారాయణపురం మండలకేంద్రంలో కూడా మరో ఎంపీటీసీ స్థానాన్ని ,పుట్టపాక గ్రామంలో కూడా మరో ఎంపీటీసీ స్థానాన్ని పెంచాలని పలువురు నాయకులు సూచించారు. ఈ విషయాన్ని పరిశీలన చేయాలనీ మండలం అభిరుద్ధి అధికారులకు,జిల్లా అధికారులకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారని నాయకులు తెలిపారు. వచ్చే ఎన్నికల నాయకులు కోరుతున్నానట్లుగా ఆయా నూతన ఎంపీటీసీ స్థానాలు పెరిగే అవకాశాలు ఉన్నాయని నాయకులు ఆశభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రములో



జిల్లా,నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బుజ్జి నాయక, డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, డీసీసీ కార్యదర్శులు కరెంటోతూ బిక్షపతి నాయక్, ఏపూరి సతీష్, మండలం అధ్యక్షులు శ్రీను నాయక్, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ పానుగోతు బాలు నాయక్, మల్లేపల్లి ప్రముఖ రెడ్డి, మన్నే నర్సిరెడ్డి, ధనంజయ్ గౌడ్, విరమళ్ళ వెంకటేష్, కురిమిద్దె గోపాల్, కత్తుల లక్ష్మయ్య, సభవత్ గోవర్ధన్ నాయక్, సాగర్ నాయక్ శ్రీను నాయక్, రవి నాయక్, ఎస్టి సెల్ అధ్యక్షులు కారంతోతూ రమేష్ నాయక్, జరుపుల జగన్ నాయక్,పాల్గొన్నారు.

# రైతు కుటుంబాలకు అండగా ఉంటాం

**పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య**

**తెలంగాణ కేసరి పరిగి నియోజకవర్గం ఫిబ్రవరి 01**
పిఎసిఎస్ లో సభ్యత్వం కలిగి ఉన్న రైతు కుటుంబాలకు అండగా ఉంటామని కులకచెర్ల పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. కులకచర్ల మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన జక్క పుణ్యాలు భర్త జంగయ్య జనవరి 26 ఆదివారము రోజున అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృత్యురాలు జక్కపున్యాలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నందువలన శనివారము నాయకులు అందరూ బాధితురాలు ఇంటికి వెళ్లి పిఎసిఎస్ ద్వారా బాధిత కుటుంబానికి రూ =9000/లు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు బొలుసని భీమ్ రెడ్డి, కులకచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పెంట మీది వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, తమ్మలి రామచంద్రయ్య, జిల్లా యువ



నాయకులు కుమ్మరి స్వామి, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేష్, చెర్ల నరసింహులు గౌడ్, కావలి ప్రహ్లాద్ తదితరులు పాల్గొనడం జరిగింది

# కూలి నాలి చేసి కూడబెట్టిన డబ్బులు మింగేశారు!

**-డిడిఎస్ పై మహిళల ఆగ్రహం**
**-ఈనెల 13న పోరాట కార్యచరణ**



**జహీరాబాద్,తెలంగాణ కేసరి,ఫిబ్రవరి 01:**
మహిళా సాధికారత పేరిట స్థాపించబడిన దక్కన్ దెవలప్మెంట్ సొసైటీ (డిడిఎస్) ఇప్పుడు అదే మహిళలను మోసం చేసిందని బాధితులు ఆరోపిస్తున్నారు.కూలి నాలి చేసి కూడబెట్టిన డబ్బులు మాయమయ్యాయని,పొదుపు డిపాజిట్లు తమ ఖాతాల్లోకి మళ్లించారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం, పస్తాపూర్ గ్రామంలో 1995లో డిడిఎస్ స్థాపించబడింది.మహిళా సాధికారత పేరుతో దేశ, విదేశీ విరాళాలు,ప్రభుత్వ గ్రాంట్లు అందుకున్న ఈ సంస్థ నిధుల దుర్వినియోగం,భూముల అక్రమ విక్రయాలు,పొదుపు డబ్బుల మాయ వంటి ఆరోపణలతో కుదేలైపోయింది.శనివారం పస్తాపూర్ గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో మహిళలు సమావేశమై తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఫిక్స్ డిపాజిట్లు డిడిఎస్ ఖాతాల్లోకి మళ్లించారని,ఇప్పుడు అడిగితే రికార్డులు లేవంటూ బుకాయిస్తున్నారని ఆరోపించారు.అంతేకాదు, మహిళా సంఘాల పేరిట ఉన్న 83 ఎకరాల భూమిని డిడిఎస్ అక్రమంగా ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించిందని,అలాగే నిమ్జ్ భూసేకరణలో తమ భూమికి వచ్చిన నష్టపరిహారాన్ని కూడా డిడిఎస్ ఖాతా లో జమ అయింది అని వారు వాపోయారు.ఈ ఆరోపణల నేపథ్యంలో విదేశీ దాతలు డిడిఎస్కు విరాళాలను నిలిపివేశారు. తమ నిధులు తిరిగి కావాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహిళలు ఆందోళనకు దిగారు.
ఈ సమస్యపై 40 గ్రామాల్లోని మహిళా సంఘాలు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాయి.గ్రామాల్లోని మహిళలకు సమస్య వివరించి పోరాటానికి సిద్ధం కావాలని అవగాహన కల్పించారు.శనివారం జరిగిన సమావేశంలో ఈనెల 13న డిడిఎస్ అక్రమాలను ఎదుర్కొనేలా పెద్ద ఎత్తున పోరాట కార్యచరణ చేపట్టాలని నిర్ణయించారు.

# తెలంగాణ ప్రభుత్వ కొత్త డిజిటల్ ఉపాధి వేదిక

**యువతకు నిరంతర ఉద్యోగ అవకాశాలు**

**తెలంగాణ కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర నిరుద్యోగ యువతకు ఉపాది అవకాశాలను పెంపొందించేందుకు “డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డి ఈ ఈ టి) ను ప్రారంభించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 2024 డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈ అంతర్జాల వేదికను ప్రారంభించారు. ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ప్లాట్ఫామ్ ద్వారా నిరుద్యోగ యువత ఉచితంగా నమోదు చేసుకుని తగిన ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు. అలాగే, తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి వివిధ శిక్షణా కోర్సుల వివరాలు, అప్రెంటిషిప్ అవకాశాలు కూడా ఈ వేదికలో అందుబాటులో ఉంటాయి. (డి ఈ ఈ టి) ఎలా పనిచేస్తుంది: ఉద్యోగార్థులు: ప్రాథమిక సమాచారం, విద్యార్హతలు, నైపుణ్యాలతో ప్రొఫైల్ పూర్తి చేసుకోవాలి. ఉద్యోగదాతలు: తాము కోరుకునే నైపుణ్యాలు, అర్హతలు తెలిపి ఉద్యోగాలను ప్రకటించవచ్చు. ఏఐ సాయంతో: ఉద్యోగార్థుల ప్రొఫైల్ ఆధారంగా సరిపోలే ఉద్యోగ అవకాశాలను సిఫారసు చేస్తుంది. ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు: ఐటి, ఫార్మా, అగ్రికల్చర్, మానుఫ్యాక్చరింగ్ రంగాల ఉద్యోగాల కోసం నిరుద్యోగులు మరియు కంపెనీలు ఈ వేదికను వినియోగించుకోవచ్చు.యువతకు గొప్ప అవకాశం తెలంగాణ యువతకు ప్రైవేట్ రంగంలో నిరంతర ఉద్యోగ కల్పన లక్ష్యంగా తీసుకువచ్చిన (డి ఈ ఈ టి) ప్లాట్ఫామ్లో వెంటనే నమోదు చేసుకుని మీ నైపుణ్యాలకు సరిపోలే ఉద్యోగాన్ని పొందండి! మరింత సమాచారం కోసం అధికారిక వెబ్సైట్ సందర్శించండి.

# హరితహారం కాలనీ అభివృద్ధికి మరో మైలురాయి

**తెలంగాణ కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1**
శుక్రవారం రోజు పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ, ఐదవ వార్డు, హరితహారం కాలనీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొర్ర అనురాధ సురేష్ను ఘనంగా సన్మానించారు. ఐదు సంవత్సరాలపాటు ప్రజాసేవలో విశేష కృషి చేసిన ఆమె, కాలనీలో అభివృద్ధికి నడుం కట్టిన కర్తవ్యనిష్ఠ వ్యక్తిగా ప్రశంసలు అందుకున్నారు.
ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి ఆమె చేసిన కృషిని గుర్తించి, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా రహదారుల విస్తరణ, పారిశుద్ధ్య పనులు, మంచినీటి సరఫరా, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి వంటి పలు కీలక అంశాల్లో ఆమె తీసుకున్న ప్రత్యేక చర్యలు ప్రశంసనీయం. సమావేశంలో మాట్లాడిన అనురాధ సురేష్, ప్రజల సహకారం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని, వారి మద్దతు ఎప్పుడూ తనకు శక్తినిచ్చిందని తెలిపారు. అలాగే, రాబోయే రోజుల్లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగ రెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేలా సహాయపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నేతలు, కాలనీ వాసులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని అభినందనలు తెలిపారు. అభివృద్ధికి అంకితమైన నేతల సమర్పణతో హరితహారం కాలనీ మరింత పురోగమిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.



తెలంగాణ కేసరి
తెలుగు దిన పత్రిక
ఆదివారం 2 ఫిబ్రవరి 2025

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



**ఉప్పల్, ఫిబ్రవరి 1 తెలంగాణ కేసరి**

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు అధికారులకు సూచించారు. డివిజన్ అభివృద్ధి పనులలో భాగంగా శ్రీనివాసపురం, వివేక్ నగర్, లో ఓపెన్ డ్రైవ్ నాలాను మున్సిపల్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎక్కడ నాణ్యత లోపం లేకుండా కాంట్రాక్టర్లకు సూచించడం జరిగింది, ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ. నాగమణి, ఏఈ శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ జాతర ఘనంగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**తెలంగాణ కేసరి మంచిర్యాల ఫిబ్రవరి 1**

జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాంతంలో ఈనెల 14వ తేదీ నుండి జరిగే గాంధారి ఖిల్లా మైకమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జాతర కమిటీ ప్రతినిధులతో కలిసి జాతర గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14, 15, 16 తేదీలలో జరిగే మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. జాతరకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, హ్యాపీ భద్రతల పరిరక్షణ దిశగా బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయక్ కోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు పెద్ది భార్గవ్ పటేల్, గంజి రాజన్న ఆదివాసీ నాయకులు, సాంస్కృతిక కళాభివృద్ధి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మేస్నేని రాజన్న, మనుమతుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పైనుండి పడినా గీత కార్మికుడు కి తీవ్ర గాయాలు



**తెలంగాణ కేసరి వలిగొండ ఫిబ్రవరి-1**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామవాసి పులిపలుపుల(బోస్) వెంకటేష్ గౌడ్, తండ్రి-మల్లయ్య, కల్లుగీత కార్మికుడు వృత్తిరీత్య రోజువారిగా శనివారం రోజున సాయంత్రం నాలుగు గంటలకి తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలకు గురయ్యాడు, గొర్ల కాపరి గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా వలిగొండ ప్రైవేట్ ఆసుపత్రి రేణుక దేవి ఆసుపత్రికి తరలించగా తలకు తీవ్రమైన గాయాలు కావడం వలన హైదరాబాద్ కు తరలించారు.

# తోర్నాల పెద్దమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న హరీష్ రావు

**తెలంగాణ కేసరి సిద్దిపేట రూరల్ ప్రతినిధి**

సిద్దిపేట రూరల్ మండలం తొర్నాల గ్రామం లో జరుగుతున్న పెద్దమ్మ అమ్మవారి ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు కాలం తో పని లేదు కాళేశ్వరం నీళ్ల తో రంగనాయక సాగర్ ద్వారా పుష్కళంగా గోదావరి జలాలు వస్తున్నాయని. అమ్మవారి ఆశీస్సుల తో గోదావరి జలాలతో గ్రామ గత మూడు ఏళ్లుగా రెండు పంటలు పండిస్తూ రైతులు సంతోషం గా ఉన్నారన్నారు.. అమ్మావారి దయ దీవెన మన అందరి పై ఎల్లప్పుడూ ఉండాలని అందరికి అన్నింటా మంచి జరగాలని ఆకాంక్షించారు..



# ప్రాచీన శివాలయ బ్రహ్మోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



**తెలంగాణ కేసరి మునుగోడు నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 1:**

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయ ఆవరణలో ఈనెల 24 నుండి 27 తారీకు వరకు బ్రహ్మోత్సవాలు ఉంటాయని దేవాలయం చైర్మన్ పాలకూర్ల సతీష్ గౌడ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ యొక్క బ్రహ్మోత్సవాలకు అందరూ సహకరించి విజయవంతం చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిందిగా కమిటీ సభ్యులను సూచించారు. భక్తులు ఆర్థిక సాయం సహకారాలు అందించి స్వామి వారి ఆశీస్సులు తీసుకోగలరని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గౌరవ అధ్యక్షులు పాలకూర్ల గిరి, పాలకూర్ల యాదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి సురపల్లి జోహార్, సహాయ కార్యదర్శి సోమనబోయిన కృష్ణ కుమార్ యాదవ్, కోశాధికారి దూసరి శ్రీనివాస్ గౌడ్, గూడూరి ఇంద్రసేనారెడ్డి, ఇడుకుల్ల సురక్షితం, దాచేపల్లి ఉమాశంకర్, పట్నం రాములు గౌడ్, గొల్లూరి శ్రీశైలం, సుర చినరాజయ్య, పాశం కృష్ణ యాదవ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలను చట్ట ప్రకారం నిర్వహించాలి

**తెలంగాణ కేసరి భద్రాచలం ఫిబ్రవరి 01**



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.ఎల్.భాస్కర్ నాయక్ ఆదేశాల మేరకు శనివారం వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం.హెచ్.ఎన్ డా.ఆర్.పి.చైతన్య, డిప్యూటీ డెమో ఎం.డి. ఫైజ్ మొహియుద్దీన్ భద్రాచలంలోని అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్స్ ను శనివారం తనిఖీలు నిర్వహించారు. భద్రాచలంలోని పద్మావతి డయాగ్నస్టిక్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలను చట్ట ప్రకారం నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం.హెచ్.ఎన్ డా.ఆర్.పి.చైతన్య, డిప్యూటీ డెమో ఎం.డి. ఫైజ్ మొహియుద్దీన్ లు సూచించారు. ఈ సందర్భంగా అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్స్ ను నిర్వహించే వారు ఎఫ్ ఫార్మ్ లో రికార్డులను నమోదు చేయాలని, నమోదు చేసిన ఎఫ్ ఫార్మ్ ను సకాలంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి పంపాలని, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే పిసి.పిఎన్.డిటి యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కేంద్ర బడ్జెట్ లో పసుపు బోర్డుకు గుండు సున్నా.

## కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డ ఎమ్మెల్సీ కవిత.



**తెలంగాణ కేసరి నిజామాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 01:**

పసుపు బోర్డు ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న బీజేపీ ప్రభుత్వం ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం పట్ల ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు తరహాలోనే పనిచేసే స్పైసెస్ బోర్డు, టీ బోర్డు, కాఫీ బోర్డు, రబ్బర్ బోర్డులకు నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం... పసుపు బోర్డు కు మాత్రం ఒక రూపాయి కూడా కేటాయించలేదని కవిత ఆరోపించారు.పసుపు బోర్డుకు నిధులు కేటాయించకుండా నిజామాబాద్ రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని ధ్వజమెత్తారు. నిధులు లేని పసుపు బోర్డు ఎలా పనిచేస్తుందని, ఏం పరిశోధనలు చేయగలరని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం ఆమె ఆరోపించారు. రాష్ట్రం నుండి బిజెపి, కాంగ్రెస్ లకు 8 మంది ఎంపీలు ఉన్నప్పటికీ బడ్జెట్లో సాధించిన నిధులు సున్నా అని ఆమె విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క అంశానికి కూడా నిధులు ఇవ్వకపోవడం బిజెపి అసమర్థత ప్రభుత్వానికి నిదర్శనం అన్నారు. సమ్మక్క సారక్క జాతర కు కనీసం జాతీయ హోదా కల్పించకపోవడం శోచ నీయమన్నారు.

# నూతన ఎమ్మార్వో ను ఎంపీడీవోను శాలువాతో సన్మానించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య,,,



అక్బర్ పేట భూంపల్లి మండలానికి తాహసిల్దార్ మరియు ఎంపీడీవో లు గా బాధ్యతలు చేపట్టిన. మల్లికార్జున్ రెడ్డి జైపాల్ రెడ్డి లను శనివారం శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్య వీరితోపాటు స్వరూప బుచ్చయ్య. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి. దుబ్బాక పీఏసీఎస్ చైర్మన్ కైలాసం. జన్నారెడ్డి .వడ్ల ప్రభాకర్ .బాల్ చారి. రాజయ్యలు పాల్గొన్నారు

# సీసీ కెమెరాలపై అవగాహన

**తెలంగాణ కేసరి రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 1**

రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ చౌక్ ఏరియాలో వ్యాపార వర్తక సంఘాలతో పట్టణ ఎస్ఐ జి. రాజశేఖర్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాల నియంత్రణ పై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీసు సిబ్బంది వర్తక సంఘాల నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో హర్షం వ్యక్తం చేసిన వీఎన్ఆర్ టీం.

## - బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు




**హుస్నాబాద్ తెలంగాణ కేసరి ఫిబ్రవరి 1**

ఉమ్మడి మెదక్ కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించినందుకు హుస్నాబాద్ విఎన్ఆర్ టీం సభ్యులు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా టీం విఎన్ఆర్ సభ్యులు మాట్లాడుతూ.. కేంద్ర ఏఐసీసీకి, రాష్ట్ర పిసిసికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు . పట్టభద్రులందరము అత్యధిక మెజార్టీతో నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ తరపున గెలిపించుకుంటామని అన్నారు.
ఈ కార్యక్రమంలో జేరిపోతుల కిరణ్ కుమార్, పండుగ వెంకటేశ్వరరావు, వేముల రాజిరెడ్డి, విఎన్ఆర్ అభిమానులు, తదితరులు

# సయ్యద్ యాకూబ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన చలమల్ల కృష్ణారెడ్డి

**తెలంగాణ కేసరి మునుగోడు నియోజకవర్గం ఫిబ్రవరి 1**

సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన ఇటీవల ప్రమాదానికి గురై మంచానికి పరిమితమైన సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చెలమల్ల కృష్ణారెడ్డి పుట్టినరోజు సందర్భంగా అతని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైకని నరేందర్ యాదవ్, అందె నరేష్ యాదవ్, బాకారం శ్రీను సాగర్, చెక్క నరసింహ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# భీంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పురస్తు లింబాద్రి



**తెలంగాణ కేసరి ఆర్మూర్ డివిజన్ ఫిబ్రవరి: 1**

భీంగల్ ప్రెస్ క్లబ్ ప్రింట్, మీడియా నూతన అధ్యక్షుడుగా పురస్తు లింబాద్రిని ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు గతంలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన వారు వ్యక్తి గత కారణాలతో రాజీనామా చేయడంతో అప్పటివరకు ఉప అధ్యక్షుడుగా కొనసాగిన పురస్తు లింబాద్రికి అధ్యక్ష బాధ్యతలు అప్పాజెప్పారు. ఈ సందర్భంగా అద్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి అప్పజెప్పినందుకు అందరితో సమన్యమయంతో ఉంటనని కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జితేందర్, కోశాధికారి చద్రం, బ్రహ్మం,శ్యామ్, సుధాకర్,రాజు, ప్రమోద్,నవీన్, దైడి సురేష్ ,పిట్ల బాపురావ్, ముకిడ్డ్,రవి,దామోదర్,దుర్గ ప్రసాద్,శ్రీనాథ్ జోషి తదితరులు పాల్గొన్నారు.

# బైకని అంజయ్య యాదవ్ కు నివాళులు అర్పించిన నాయకులు



**తెలంగాణ కేసరి మునుగోడు నియోజకవర్గం ఫిబ్రవరి 1**

సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన గౌరెల కాపరుల సహకార సంఘం సభ్యులు బైకని అంజయ్య యాదవ్ దశదిన కర్మ సందర్భంగా శనివారం పలువురు నాయకులు హాజరై ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడు బచ్చనగొని గాలయ్య యాదవ్, డైరెక్టర్లు కడారి మల్లేష్ యాదవ్, జక్కల వెంకటేశం యాదవ్, జక్కల యాదయ్య యాదవ్,
బైకని నరేందర్ యాదవ్, అశోక్ యాదవ్, విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

## 14.5 తులాల బంగారం అపహరణ



**తెలంగాణ కేసరి నిజామాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 01:**

సిరికొండ మండలంలోని తాటిపల్లి గ్రామంలో అంకం సత్తయ్య తన మరదలు యొక్క ఆరోగ్యం బాగాలేదని శుక్రవారం ఉదయం 10 గంటలకు ఇల్లుకు తాళం వేసి వెళ్లాడని, తిరిగి శనివారం ఉదయం 11 గంటలకు వచ్చి చూసేసరికి తన ఇంటి యొక్క తాళం పగలగొట్టి ఉండడంతో అనుమానం వచ్చి ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉందని,అందులో బంగారం సుమారుగా 14.5 తులాలు కనిపించలేదని,రాత్రి సమయంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాన్ని పగలగొట్టి ఇంట్లోకి వచ్చి బంగారాన్ని దొంగలించారని అంకం సత్తయ్య ఫిర్యాదు ఇచ్చారాని, ఏఎస్ఐ బాల్ సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**తెలంగాణ కేసరి వలిగొండ ఫిబ్రవరి-1**

వలిగొండ పట్టణ కేంద్రంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో బండారి శ్రావణి తండ్రి జంపయ్య కి 29,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుంభం వెంకటపాపిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, మండల సీనియర్ పార్టీ నాయకులు బత్తిని లింగయ్య,సత్యనారాయణ,చిలుకూరి సత్తి రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్,మార్కెట్ డైరెక్టర్ తిరుపతయ్య,మచ్చగిరి గుట్ట ధర్మకర్త అమరేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సాయి,రవీందర్ మైసోళ్ళ యాదగిరి,కీర్తి రమేష్, మైసోళ్ళ వినోద్,వెంపటి మచ్చ గిరి, ఎదురుగట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# కమ్మర్పల్లి న్యూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ మహిపాల్ కు సంతాపం.

**తెలంగాణ కేసరి ఆర్మూర్ డివిజన్ ఫిబ్రవరి 1**

నిజామాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ జర్నలిస్టు మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. నగరానికి చెందిన మహిపాల్ ఓ టీవీ ఛానెల్ లో కెమెరామెన్ గా పనిచేస్తున్నాడు. రాత్రి ఎడపల్లి మండలం ఠానాకాలన్కు వెళ్లి తిరిగి వస్తుండగా జానకంపేట అలీసాగర్ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో తీవ్ర పాలైన మహిపాల్ ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కమ్మర్పల్లి న్యూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఒక నిమిషం మౌనం పాటించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గంగాధర్ ప్రధాన కార్యదర్శి నరేంద్ర స్వామి , ఉపాధ్యక్షుడు కొలిప్యాక బోరయ్య కోశాధికారి వేణుగోపాల్, ప్రచార కార్యదర్శి గుగ్రం నరేష్ సలహాదారులు నాగరాజు,రమేష్ అజ్జు ,తదితరులు పాల్గొన్నారు.